తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103 పేజీలు : 10+4 వెల : 8.00










## వారం - వర్జ్యం

**14-5-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
దశమి తె.03-24; శతభిషం ఉ.11-20
వర్జ్యం సా.05-20 ల 06-50
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం. వాహన యోగం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రయాణం లాభిస్తుంది. గృహం/భూమి కొనుగోలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు వున్నా పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** రుణాలు చేతికందివస్తాయి. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**మకరం:** వ్యాపారులకు యథాతథం. చాకచక్యంతో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచన.

**మీనం:** కుటుంబంలో సమస్యలుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*



కర్ణాటక ఎన్నికల్లో విజయానంతరం ఖర్గే, డికె శివకుమార్, సిద్దరామయ్య తదితరులు





శనివారం శ్రీనగర్, అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

≫ ఎన్నో కష్టాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అతిపిన్న వయస్సుగల రాష్ట్రం అయినా కూడా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమిష్టి కృషితో నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలను సాధిస్తూ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం,విద్యుత్,తాగునీరు,సాగునీరు,పల్లెలు పట్టణాల అభివృద్ధి,విద్య,వైద్యం,ఆర్థిక ప్రగతి,తెలంగాణకు వస్తున్న పెట్టుబడులు,పారిశ్రామిక ఐటీ అభివృద్ధి,సింగరేణి,ప్రతి ఒక్క రంగంలో తొమ్మిదేండ్ల కాలంలో జరిగిన ప్రగతి గురించి సిఎం కెసిఆర్ అధికారులకు వివరించారు. సిఎం కెసిఆర్ తెలిపిన విధంగా... తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ రోజువారీ కార్యక్రమాల వివరాలు: మొదటి రోజు కార్యక్రమాలను బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయ ప్రాంగణంలో నిర్వహిస్తారు. ఈసందర్భంగా సచివాలయ ఉద్యోగులు సహాఅన్ని శాఖలహెచ్‌వోడీలు ఉద్యోగు లం దరూ హాజరవుతారు. అమరవీరులను స్మరించుకునేందుకు ఒక రోజును ప్రత్యేకంగా మార్టియర్స్‌డేగా జరుపుకోవాలి. అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని ప్రభుత్వ శాఖలు కూడా అమరుల సంస్మరణ సహా ఉత్సవాల్లో పాల్గొంటాయి. అ రోజు గ్రామ గ్రామాన తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ నివాళులు అర్పించాలి. జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేయాలి. అమరుల త్యాగాలను స్మరిస్తూ తుపాకి పేల్చి పోలీసులు అధికారికంగా గౌరవ వందన చేస్తారు. మరో 20 రోజుల పాటు వరుసగా ఆయా శాఖలు సాధించిన ప్రగతిని డాక్యుమెంట్ రూపంలో ప్రదర్శించాలి. విద్యుత్ శాఖకు కేటాయించిన రోజును పవర్ డేగా పరిగణిస్తూ ఆ రోజు విద్యుత్ శాఖ సాధించిన విజయాల గురించి డాక్యుమెంటరీ ప్రదర్శన, తదితర సమాచారంతో ఆ రోజుంతా విద్యుత్ డేగా జరుపుకోవాలి. తాగునీరు,సాగునీరుకు సంబంధించి వొక రోజును వాటర్‌డేగా నిర్వహించాలి. రాష్ట్రంలో కొనసాగుతున్న అన్ని రకాల అన్ని వర్గాల సంక్షేమాన్ని గురించిన వెల్ఫేర్ డేను, అగ్రికల్చర్ డే, పల్లె,పట్టణాభివృద్ధి దినం,రూరల్ అండ్ అర్బన్ డవలప్‌మెంట్ డే, రెవెన్యూ డే. పరిపాలనా సంస్కరణలు, పోలీసు సంస్కరణలు తెలిపేలా ప్రత్యేక రోజు, ఇలా వొక్కో శాఖకు వొక్కో రోజును కేటాయించి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రత్యేక ప్రస్థానాన్ని గురించి ప్రపంచం అర్థం చేసుకునేలా కార్యక్రమాలు ఉంటాయి. తెలంగాణ కోసం సాగిన తొలిదశ ఉద్యమం నుంచి తెలంగాణను సాధించిన దాకా సాగిన...తెలంగాణ ఉద్యమ చరిత్రను తెలియచేసే డాక్యుమెంటరినీ రూపొందించాలి. రాష్ట్రంగా ఏర్పడి ప్రభుత్వ పాలన ప్రారంభమైన 2014 జూన్ 2వ తేదీ నుంచి 2023 జూన్ 2 వరకు స్వయం పాలనలో సాగిన సుపరిపాలన,సాధించిన ప్రగతిపై మరో డాక్యుమెంటరీ రూపొందించాలని సూచించారు. 21 రోజుల పాటు తెలంగాణ సంబురాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా పిండి వంటలు, ఆటపాటలు,కవి సమ్మేళనాలు,అష్టావధానాలు,జానపద తదితర సంగీత విభావరి, సినిమా జానపద తదితర కళాకారులతో ప్రదర్శనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. గోల్కొండకోట, భువనగిరి కోట వంటి చారిత్రక కట్టడాలను,ప్రముఖ రామప్ప సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలను సుందరీకరణ చేపట్టి విద్యుత్ కాంతులతో అలంకరించాలి. హుస్సేన్ సాగర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున బాణా సంచా పటాకులతో వెలుగులు విరజిమ్మేలా ప్రదర్శన కార్యక్రమాలను చేపట్టాలి. మొత్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ శోభ ప్రస్ఫుటించేలా రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనేలా ఉత్సవాలను నిర్వహించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలోని ఉత్సవాల కమిటీ ఇందుకు సంబంధించి పలుమార్లు సమావేశమౌతూ ఉత్సవాల విధి విధానాలకు తుది రూపం ఇవ్వాలని సిఎం కెసిఆర్ దిశానిర్దేశం చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 348620
2nd Prize Rs.7000/- 53579
3rd Prize Rs.3500/-
00240 06153 07959 16024 17049
25096 57679 82109 85039 90504
4th Prize Rs.200/-
0372 1288 4927 5433 5623 5991 6281
7383 8262 9408
5th Prize Rs.100/-
1032 1651 1825 1946 2485 3974 8527
8923 9544 9892
6th Prize Rs.50/-
0017 2106 3436 5036 6427 7779 9676
0099 2117 3495 5043 6694 7983 9706
0142 2178 4006 5171 6726 8102 9728
0178 2196 4083 5185 6779 8420 9738
0550 2290 4180 5237 7071 8483 9819
0574 2346 4323 5249 7187 8524 9873
0600 2613 4360 5290 7223 8708 9882
0959 2622 4484 5295 7354 8838 9907
1257 2657 4519 5570 7391 8841 9941
1316 2945 4581 5676 7507 8934 9999
1474 3007 4691 5870 7565 9055
1543 3088 4826 6112 7609 9175
1892 3179 4829 6158 7639 9223
1979 3263 4849 6216 7754 9239
2007 3323 5017 6282 7755 9412

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 537661
2nd Prize Rs.7000/- 75156
3rd Prize Rs.3500/-
17160 20743 41875 43586 49360
51651 54127 68712 69090 84525
4th Prize Rs.200/-
0390 0740 0971 0996 3814 5442 5901
6172 7360 9333
5th Prize Rs.100/-
0042 0627 2131 2132 2410 3090 5691
6469 9610 9680
6th Prize Rs.50/-
0053 1928 2947 4514 5695 6614 8726
0094 2041 3016 4585 5763 6977 8807
0189 2140 3025 4968 5781 7065 9150
0451 2172 3042 4994 5808 7432 9299
0460 2278 3200 5016 5815 7469 9324
0582 2280 3279 5130 5820 7479 9591
0883 2281 3285 5215 5962 7594 9632
0924 2291 3462 5296 6254 7677 9735
1041 2540 3515 5303 6394 7687 9918
1169 2562 3548 5372 6463 7781 9960
1332 2615 3641 5391 6472 8512
1407 2670 4026 5429 6486 8574
1638 2794 4246 5478 6492 8644
1656 2862 4334 5493 6527 8664
1879 2866 4417 5538 6591 8669

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:13/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 797872
2nd Prize Rs.7000/- 49245
3rd Prize Rs.3500/-
35353 36156 38301 58714 70151
73538 76495 83453 84722 89590
4th Prize Rs.200/-
0318 0876 3094 3312 4747 7197 7220
7434 7586 9618
5th Prize Rs.100/-
0611 1328 1701 1954 2822 6164 6657
6675 7656 8534
6th Prize Rs.50/-
0185 1705 3035 4180 6361 7767 8764
0200 1719 3073 4181 6527 7852 8784
0204 1740 3174 4349 6564 7985 8984
0212 1755 3272 4412 6647 8039 9213
0363 1766 3309 4694 6689 8050 9289
0411 1864 3450 4738 6702 8117 9433
0470 1914 3564 4782 6729 8146 9471
0566 2049 3629 5045 6737 8150 9564
0698 2092 3685 5252 6846 8354 9677
0734 2262 3789 5438 6854 8355 9991
0788 2342 3867 5559 7169 8389
0842 2473 3970 5877 7660 8491
1195 2700 4051 5915 7677 8572
1208 2701 4110 5947 7747 8734
1679 2905 4156 5975 7756 8752

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 958313
2nd Prize Rs.7000/- 28351
3rd Prize Rs.3500/-
00430 06990 07042 08341 10923
39507 72265 76878 86387 95492
4th Prize Rs.200/-
1473 2491 3991 5324 5347 6622 6960
7238 7523 9557
5th Prize Rs.100/-
0389 2713 3409 6503 6599 6665 7036
8690 9522 9568
6th Prize Rs.50/-
0065 1395 2812 4330 6400 7850 8917
0083 1449 2904 4453 6539 8024 9069
0234 1548 2935 4573 6550 8066 9141
0319 1629 3115 4743 6660 8080 9191
0585 1648 3438 4802 6755 8165 9334
0712 1885 3457 4814 6782 8246 9498
0775 1907 3462 5264 6927 8307 9640
0892 2050 3464 5687 6945 8385 9651
0981 2150 3574 5720 7152 8400 9729
1079 2319 3617 5736 7153 8417 9887
1098 2463 3642 5906 7168 8523
1149 2522 3792 6012 7178 8771
1282 2566 3941 6058 7365 8775
1336 2594 4007 6140 7525 8836
1343 2597 4238 6242 7672 8893

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 646524
2nd Prize Rs.7000/- 67175
3rd Prize Rs.3500/-
01911 02808 07151 16592 18991
48467 55940 68719 91836 95742
4th Prize Rs.200/-
0726 1588 2463 4128 5491 6680 6799
7865 7982 8488
5th Prize Rs.100/-
0966 1552 2010 2086 2766 3051 6146
7323 7367 9316
6th Prize Rs.50/-
0076 0945 2870 4750 6606 8023 9097
0158 1011 2894 4889 6619 8056 9385
0216 1151 3220 4904 6812 8119 9533
0289 1164 3233 4970 6814 8149 9544
0339 1230 3265 5008 6846 8257 9578
0498 1350 3426 5114 6899 8314 9688
0513 1360 3452 5176 6918 8508 9724
0563 1421 3683 5206 7081 8656 9736
0656 1618 3766 5588 7176 8668 9854
0758 1649 3847 5823 7377 8703 9952
0776 1908 3951 5931 7409 8714
0812 2089 4103 6221 7545 8733
0815 2148 4192 6288 7612 8784
0842 2331 4438 6314 7699 8840
0909 2765 4625 6520 7962 9084

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 718195
2nd Prize Rs.7000/- 68291
3rd Prize Rs.3500/-
01506 11708 17144 39827 46753
48750 78402 79627 86969 88127
4th Prize Rs.200/-
1422 3293 3793 4357 4612 5343 5579
6380 6595 7992
5th Prize Rs.100/-
1235 3309 3840 5211 5283 5727 7105
8131 8244 8492
6th Prize Rs.50/-
0028 1469 2943 4252 5854 7572 8932
0114 1860 2963 4271 6336 7577 9032
0202 1941 3058 4305 6484 7656 9153
0290 2006 3067 4315 6561 7809 9185
0291 2396 3076 4471 6677 8033 9544
0507 2406 3216 4474 6778 8181 9574
0529 2455 3450 4490 6843 8258 9869
0725 2490 3833 4494 6899 8272 9879
0803 2507 3878 4535 6994 8475 9895
0875 2566 3914 4958 7032 8687 9934
1049 2648 3934 5305 7041 8692
1067 2711 3937 5326 7098 8705
1127 2812 3952 5336 7322 8752
1220 2866 4075 5541 7323 8771
1418 2898 4136 5846 7450 8803

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 824945
2nd Prize Rs.7000/- 85238
3rd Prize Rs.3500/-
00831 10749 13825 31820 41514
56877 57239 67113 80431 86285
4th Prize Rs.200/-
1706 2933 4164 4346 4933 5458 6181
6261 8465 9363
5th Prize Rs.100/-
0299 1775 2826 3537 6143 7450 7661
8057 8945 9414
6th Prize Rs.50/-
0114 1279 2588 4045 6159 7930 9330
0129 1361 2630 4270 6163 8029 9409
0134 1499 3040 4368 6197 8086 9440
0190 1539 3149 4586 6223 8279 9479
0390 1848 3153 4798 6669 8290 9523
0434 2008 3195 4826 6875 8405 9569
0442 2053 3278 4969 6914 8486 9572
0474 2101 3289 4999 6986 8532 9608
0961 2105 3291 5038 7062 8722 9801
0967 2131 3344 5055 7088 8813 9884
1030 2156 3525 5156 7242 8988
1102 2282 3539 5359 7244 9026
1107 2338 3563 5545 7309 9075
1171 2371 3784 5844 7342 9144
1242 2449 3934 6131 7900 9235

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 334890
2nd Prize Rs.7000/- 00951
3rd Prize Rs.3500/-
01697 02226 08752 14038 18612
30706 31306 48818 63301 80540
4th Prize Rs.200/-
0523 2019 2786 5251 6276 6862 7578
8845 9105 9759
5th Prize Rs.100/-
1814 2421 3240 3903 4715 4797 7164
7430 7928 8269
6th Prize Rs.50/-
0050 1285 3416 4679 6196 7873 8951
0139 1333 3503 4844 6262 8001 9007
0205 1505 3523 4880 6352 8004 9403
0240 1758 3712 5061 6393 8074 9440
0293 1803 3766 5066 6731 8172 9675
0431 2177 3861 5243 6820 8186 9680
0477 2184 3913 5444 6909 8187 9714
0566 2240 3942 5481 7208 8217 9754
0573 2296 4113 5589 7213 8288 9908
0729 2336 4179 5597 7222 8340 9990
0894 2369 4249 5629 7270 8383
0930 2412 4286 5873 7285 8425
0977 2550 4363 6048 7528 8528
1077 2998 4500 6107 7724 8744
1272 3070 4543 6186 7848 8755

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 235223
2nd Prize Rs.7000/- 27549
3rd Prize Rs.3500/-
14135 27351 46984 57944 59290
63446 64704 75621 77313 85981
4th Prize Rs.200/-
0353 1194 1454 4016 6163 7028 7103
8642 9288 9895
5th Prize Rs.100/-
1067 2588 3084 3658 5318 5381 5660
6383 7510 7651
6th Prize Rs.50/-
0036 1620 3324 4733 5724 7284 8899
0037 1859 3704 4760 5845 7612 8976
0169 1901 3989 4794 6010 7752 9222
0352 1914 3991 4811 6165 7785 9299
0455 1927 4045 4829 6276 7806 9516
0488 1982 4052 4888 6296 7857 9544
0672 2031 4332 4903 6299 7862 9613
0759 2062 4334 4929 6451 7967 9725
0778 2143 4379 4943 6477 8056 9736
1156 2156 4394 4969 6520 8139 9767
1185 2649 4447 5311 6800 8254
1379 2827 4547 5500 6805 8362
1383 2904 4575 5579 6902 8584
1447 3209 4690 5580 6955 8736
1606 3234 4693 5671 7116 8867

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 154588
2nd Prize Rs.7000/- 52709
3rd Prize Rs.3500/-
16956 24081 53513 64293 71576
75582 79366 86140 89559 91736
4th Prize Rs.200/-
0817 1773 3579 3748 4492 6924 7776
8319 8927 9894
5th Prize Rs.100/-
5783 7005 7134 7576 8082 8275 8335
8491 9281 9674
6th Prize Rs.50/-
0157 1688 3658 5467 6918 7946 9383
0207 1690 3875 5490 7043 7950 9427
0437 1995 3894 5530 7065 8170 9458
0655 2063 3924 5567 7100 8203 9488
0775 2112 4002 5763 7144 8339 9530
0858 2437 4043 5768 7466 8618 9572
0899 2449 4181 5813 7496 8681 9590
1032 2702 4286 6002 7509 8749 9660
1188 2748 4332 6021 7558 8818 9678
1301 3139 4451 6374 7564 8850 9748
1329 3260 4467 6510 7662 8866
1489 3288 4567 6605 7694 8985
1622 3337 4630 6626 7741 9022
1661 3366 4917 6684 7756 9196
1672 3545 4922 6777 7892 9228

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 685226
2nd Prize Rs.7000/- 63848
3rd Prize Rs.3500/-
17603 28504 39317 41210 52136
63343 74535 85736 96344 96821
4th Prize Rs.200/-
1114 1746 1761 1965 2302 2316 3691
4348 5291 5843
5th Prize Rs.100/-
0882 1771 2880 3042 4121 4691 6818
7064 7706 8040
6th Prize Rs.50/-
0047 1716 2870 3722 5301 7098 8687
0129 1772 2919 3849 5399 7155 8731
0140 1830 3005 3934 5434 7171 8790
0165 1842 3169 3958 5439 7222 8837
0389 1876 3200 4064 5630 7414 9115
0648 1971 3217 4219 5732 7965 9167
0682 2000 3248 4259 5902 7987 9223
0827 2090 3255 4287 5933 8138 9306
0892 2249 3356 4329 5998 8259 9535
0904 2267 3374 4483 6265 8274 9661
0936 2374 3392 4624 6564 8312
1011 2389 3456 4990 6768 8370
1128 2731 3510 4993 6808 8407
1283 2802 3566 5136 6951 8416
1413 2863 3684 5242 6958 8576

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 527931
2nd Prize Rs.7000/- 73933
3rd Prize Rs.3500/-
16726 27302 38727 49355 51269
62192 62960 73434 84461 95439
4th Prize Rs.200/-
0575 1572 2853 3437 4175 5406 7710
8257 8777 9177
5th Prize Rs.100/-
0940 2499 5508 6507 7835 8047 8269
9111 9438 9465
6th Prize Rs.50/-
0048 2189 3649 4475 6534 7922 9250
0088 2217 3663 4558 6557 7955 9259
0270 2280 3669 4705 6770 8131 9384
0284 2289 3670 4815 6801 8448 9462
0503 2448 3715 4917 6805 8488 9547
0519 2458 3777 4918 6905 8506 9628
0599 2558 3864 4922 6935 8513 9717
0879 2884 3940 4947 7009 8528 9847
1102 2954 4021 4969 7022 8555 9875
1111 2961 4188 5723 7250 8665 9987
1169 2998 4220 5757 7463 8709
1300 3287 4310 5779 7507 8780
1302 3321 4332 5846 7593 9115
1455 3323 4421 6108 7826 9147
2090 3441 4470 6163 7888 9188

# ఫార్మసీ పరీక్ష 'కీ' నేడు విడుదల

≫ విద్యార్థులు హాజరైనట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. శనివారం జరిగిన పరీక్షలో ఉదయం సెషన్‌లో తెలంగాణలో 96.01 శాతం ఏపీలో 92.99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు తెలంగాణలో 96.05 శాతం మంది.. ఏపీలో 92.88 శాతం మంది హాజరయ్యారు. మొత్తంగా రెండు సెషన్‌లకు కలిపి 69,025 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 65,718 మంది పరీక్షలకు హాజరయ్యారు.

ఆదివారం జరిగే పరీక్షకు 67,588 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారంతో ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్షలు కూడా ముగియనున్నాయి. పరీక్షలు ముగిసిన అనంతరం రెండు, మూడు రోజుల్లో ఇంజనీరింగ్‌కు సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేయనున్నారు. 3 వారాల్లో ఎంసెట్ ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# మా తప్పులే ముంచాయి

≫ స్థానిక ప్రభుత్వం మీద ఉన్నటువంటి వ్యతిరేకత వల్లే ఓడిపోయామన్నారు. తమ లోపాలను సదిదిద్దుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు బాగా ధైర్యం వస్తుందని ప్రచారం ఒట్టిదే అన్నారు.

# 36 వేలమంది టీచర్ల తొలగింపు

≫ వారికి పారా టీచర్లకు ఇచ్చే జీతాలు మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. పశ్చిమబెంగాల్‌లో ఇంతటి అవినీతిని గతంలో ఎన్నడూ చూడలేదని జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ వ్యాఖ్యానించారు. స్కూల్‌జాబ్ ఫర్ క్యాష్ స్కామ్‌గా పేరున్న ఈ కేసులో ఇప్పటికే మాజీమంత్రి పార్థఛటర్జీ, ప్రైమరీ ఎడ్యుకేషన్ మాజీచైర్మన్ మాణిక్‌భట్టాచార్య అరెస్టయ్యారు. కాగా, హైకోర్టు తీర్పుపై బెంగాల్ ప్రభుత్వం స్పందించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణుల సలహా తీసుకుంటామని తెలిపింది.

# తెలంగాణలోనూ సేమ్‌సీన్ రిపీట్

≫ కెసిఆర్‌ను ఓడించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్టీ గెలవొద్దని ప్రయత్నించిన ప్రధాని మోడి, తెలంగాణ సిఎం కెసిఆర్ ఆలోచనలను కర్నాటకలో మత రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మతం ఒక విశ్వాసమే కానీ, రాజకీయ అంశం కాదన్నారు. మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బిజెపిని ప్రజలు తిప్పి కొట్టి మోడి నాయకత్వాన్ని ఓడించారన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్‌గాంధీ నఫ్రత్ చోడో అంటూ ఇచ్చిన సందేశాన్ని విశ్వసించిన కర్నాటక ప్రజలు మోడిని ఓడించారన్నారు. రాముడిని మోసం చేసిన బిజెపిని భజరంగభలి ఓడించారని రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీరాముడిని అడ్డుపెట్టుకుని పార్టీ విస్తరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. భజరంగ్ బలిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయాలని చూశారన్నారు. శ్రీరాముడిని అవమానించిన వారిని భజరంగజుభళీ అశీర్వడించడన్నారు. ఈ ఓటమని నరేంద్రమోడి ఓటమిగా రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నాటలో కాంగ్రెస్ శ్రేణులంతా ఉత్సహంగా కలిసిమెలిసి పనిచేశారన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ మద్య పెద్ద తేడా లేదన్నారు. పార్లమెంటులో అన్ని సందర్భాలో కెసిఆర్ మోడికి అండగా ఉన్నారన్నారు. కర్నాటకలో ఉన్నట్లే తెలంగాణాలోనూ 40శాతం సర్కారు ఉందన్నారు. మోడికి, కెసిఆర్‌కు పేరులో తేడా తప్ప విధానాల్లో లేదన్నారు. దళితబంధులో 30శాతం తీసుకుంటున్నారని కెసిఆర్ వాళ్ల ఎమ్మెల్యేలపైనే ఆరోపించారన్నారు. లక్ష కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను రూ.7388కోట్లకు అమ్ముకున్నారన్నారు. కర్నాకట ఎన్నికల ప్రభావం ఖచ్చితంగా తెలంగాణ ఎన్నికలపై ఉంటుందన్నారు. హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలో 41సీట్లు ఉన్నాయని, వీటిలో అధిక శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినవే అన్నారు. ఈ నేపథ్యంలో కర్నాటక ఫలితాలు తెలంగాణపై ఉంటాయన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించిన నేపథ్యంలో నిలోఫర్ వద్ద హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు ఠాక్రేతో కలిసి నాంపల్లి దర్గాను సందర్శించి చాదర్ సమర్పించారు.

# బిజెపి ఓటు బ్యాంకు పదిలమే

≫ తెలంగాణలో చెల్లవని,నా తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు కావడం తథ్యమని జోష్యం చెప్పారు. హుజురాబాద్, మునుగోడు, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు గల్లంతయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలయ్యిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2018 ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని, ఎంపీ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచామన్నారు. బీజేపీ పార్టీ హుజురాబాద్, దుబ్బాక ఎన్నికల్లో గెలిచిందని, అదేవిధంగా జీహెచ్‌ఎంసీ, మునుగోడు ఎన్నికల్లో ఓటు బ్యాంకును పెంచుకున్నామని తెలిపారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎం, కమ్యూనిస్టులు కలిసే పనిచేస్తాయన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి షాడో మిత్రుడని, తెలంగాణలో కలిసే పనిచేయబోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వంటి నేతలే ఈ విషయాన్ని చెప్పారని తెలిపారు.

కేసీఆర్ ప్రమేయంతోనే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక క్యాంపు రాజకీయాలు హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ప్రయత్నించిందన్నారు. అన్ని పార్టీలు ఏకమైనా తెలంగాణలో బీజేపీ గెలుపును అడ్డుకోలేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. దమ్ముంటే భజరంగ్ దళ్‌ను నిషేధించమని చెప్పగలరా? పీఎఫ్‌ఐపై నిషేదం ఎత్తివేస్తామని చెప్పే దమ్ముందా కేసీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, రాష్ట్రం అప్పులపాలైందని, ఉద్యోగాలకు జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ జయంతి సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో ఆయన చిత్రంపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# కాంగ్రెస్‌కు అభినందనలు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,మే13:** కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నేపథ్యంలో ఆ పార్టీ నేతలకు ప్రధాని నరేంద్రమోడి శుభాకాంక్షలు తెలిపారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మోడీ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో బిజెపి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అకుంఠిత దీక్షతో పనిచేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తను అభినందిస్తున్నానని, రానున్న కాలంలో శక్తివంచన లేకుండా కర్ణాటకకు సేవ చేద్దామని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మరో ట్వీట్ చేశారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 సమావేశాలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాని రాకతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.ఈసారి కూడా బిజెపి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేసింది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. మరోవైపు కర్ణాటకలో బిజెపి పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బవసరాజ్ బొమ్మై తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా స్పందించారు. బిజెపికి ఇన్నాళ్లు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కర్ణాటక ప్రజలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలోని బిజెపి కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తుందని తెలిపారు.

# బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్

**బెంగళూరు, మే 13:** కర్ణాటక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది బలవంతులపై బలహీనులు సాధించిన విజయమని అన్నారు. పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటక ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ద్వేషంతో నడిచే మార్కెట్ మూతబడింది. ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి అని అన్నారు. పేద ప్రజల శక్తి గెలిచిందనిచెప్పారు. తాము నిజాయతీతో, ప్రేమతో పోరాటం చేశామనని, దాన్ని ప్రజలు స్వీకరించి ఇంత పెద్ద విజయం అందించారని పేర్కొన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడిందని అన్నారు. ప్రేమతో కన్నడ ప్రజల మనసులు గెలుచుకున్నామని అన్నారు. ఈ ఫలితాలే అన్ని రాష్ట్రాల్లో రిపీట్ అవుతాయని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు.

# హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

**బెంగళూరు, మే 13:** కర్ణాటకలోకాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేసిననేపథ్యంలో ఇపుడు రాష్ట్రముఖ్యమంత్రి పదవిపైనే చర్చ సాగుతోంది. సిఎంగా ఎవరికి బాధ్యతలు అప్పగించాలనే విషయాన్ని కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ రాహులన గాంధీలునిర్ణయిస్తారని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత పనితీరు చూపించిందని, రాష్ట్రంలో బిజెపి దుష్టపాలనకు ప్రజలు ముగింపుపలికారన్నారు. కొత్తగా గెలిచిన సభ్యులందరూ సాయంత్రంలోగా బెంగళూరుకు రావాలని ఆదేశించామని, ప్రభుత్వ ఏర్పాటుకు తగిన విధానాలను పార్టీ అనుసరిస్తుందన్నారు. ఈ సాయంత్రం లోగా గెలిచిన తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ రావాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. హైకమాండ్ పరిశీలకులను పంపిస్తుందని, తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకోసం తగిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ విజయం జనతా జనార్ధన విజయమని ప్రత్యర్థి బిజెపికంటే స్పష్టమైన ఆధిక్యం ప్రజల ఘనతవల్లనే వచ్చిందన్నారు. దుర్మార్గపుపాలనకు వ్యతిరేకంగాప్రజల ఆగ్రహం చూపించారని, అందుకే మాకు ఓటువేసారన్నారు. కర్ణాటక ఓటర్లు జాగృతమయ్యారనేందుకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డజన్లకొద్దీమంత్రులు, ముఖ్యమంత్రి ఇతరాష్ట్రాలముఖ్యమంత్రులు ఇక్కడే మకాంవేసి అంగబలం, ధనబలం, కండబలం ఉపయోగించిన ఆప్రజలు కలిసికట్టుగా కాంగ్రెస్‌కే పట్టంకట్టారన్నారు.

## గెలిపించి తీరుతానని సోనియాకు మాటిచ్చా: డికెఎస్

**న్యూఢిల్లీ, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ వెల్లువలా విజయం సాధించడంపై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ఉద్వేగభరితంగా స్పందించారు. సోనియా గాంధీకి తాను కర్ణాటకను గెలిపించి ఇస్తానని మాట ఇచ్చానని, మాటనిలబెట్టుకున్నానన్నారు. సోనియా రాహుల్, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గేలకు తాను స్పష్టమైన హామీ ఇచ్చానని, కర్ణాటకను గెలిపించి తీరుతానని చెప్పానని అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో సోనియాగాంధీ స్వయంగా వచ్చిన తనను పరామర్శించిన సందర్భం జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని 61 ఏళ్ల శివకుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి ప్రధాన అభ్యర్థిగా రేసులో ఉన్న శివకుమార్ తమ భవిష్యత్తు కార్యాచరణ హైకమాండ్‌నిర్ణయిస్తుందని చెప్పారు. మూడేళ్లుగా తన కంటికి నిద్ర కరువయిందని, తనపై ఎంతో నమ్మకం ఉంచిన సోనియాకు తాను కృతజ్ఞతలు చెపుతున్నట్లు తెలిపారు. ఆరోజునుంచి ఇప్పటికీ తాను నిద్రపోలేదన్నారు. మాజీ సిఎం సిద్దరామయ్యతోసహా అందరూ పార్టీ విజయానికి విశేషకృషిచేసారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం డికెఎస్‌తోపాటు సిఎం పదవికి 75 ఏళ్ల సిద్ధరామయ్యకూడా రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కర్ణాటక ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. కౌంటింగ్‌ప్రారంభించిన రెండు గంటల్లోపే కాంగ్రెస్‌పార్టీ సగానికిపైగా సీట్లలో ఆధిక్యం చూపించింది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103 పేజీలు : 10+4 వెల : 8.00

మాజీ సిఎం షెట్టార్‌కు తప్పని ఓటమి 5లో

జూ.పంచాయతీ కార్యదర్శుల సమ్మె విరమణ 7లో

కన్నడనాట..

# కాంగ్రెస్ జయభేరి

## 136 స్థానాలు హస్తగతం





బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్



హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

### 65కే పరిమితమైన బిజెపి

### 19 స్థానాల్లో జెడిఎస్

### డికెఎస్‌కు లక్షకు పైగా మెజార్టీ

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పూర్తి ఆధిక్యత సాధించింది. మీడియా సంస్థల ఎగ్జిట్‌పోల్ సర్వేల అంచనాలనుదాటి కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించింది. శనివారం సాయంత్రానికి మొత్తం 224 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ 136 స్థానాల్లో గెలుపొందగా, బిజెపి 65 స్థానాల్లో, జెడిఎస్ 19 స్థానాల్లో, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించారు. ఈ 4 స్థానాల్లో ఒకటి గాలి ≫7



శనివారం బెంగళూరులో గెలుపు అనంతరం కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



కాంగ్రెస్‌కు అభినందనలు - ప్రధాని మోడీ



ఓటమికి బాధ్యత నాదే -సిఎం బొమ్మై



సోనియాకు మాటిచ్చా: - డికెఎస్

తెలంగాణలోనూ

## సేమ్‌సీన్ రిపీట్

### భారత్ జోడోయాత్రతో కాంగ్రెస్‌లో జోష్

### కన్నడనాట కాంగ్రెస్ గెలుపు కెటిఆర్‌కు ఇష్టం లేదు

### మోడీ ఓడిపోతే టిఆర్‌ఎస్ నేతలకెందుకు బాధ

### మీడియాతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో రేవంత్

**హైదరాబాద్ మే 13 ప్రభాతవార్త:** కర్నాటక ఎన్నికల ఫలితాలే తెలంగాణలో పునరావృతం కాబోతున్నాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం అన్నారు. శనివారం కర్నాటక ఫలితాల నేపథ్యంలో గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు థాకరే,ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీనియర్ నేతలు హనుమంతరావు, పొన్నాలలక్ష్మయ్య, అంజన్‌కుమార్‌యాదవ్, మహేష్ కుమార్‌గౌడ్, నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, జానారెడ్డి, షబ్బీర్ అలీ, బలరాంనాయక్‌లతో కలిసి మీడియాసమావేశంలో మాట్లాడారు. కర్నాటక ఫలితాలు తెలంగాణాతో పాటు దేశ వ్యాప్తంగా ప్రభావం చూపుతున్నాయన్నారు. భారత్‌జోడో యాత్రతో కాంగ్రెస్‌లో జోష్‌వచ్చిందన్నారు. జోడ్ యాత్ర తరువాత కాంగ్రెస్ వరుస విజయాలు సాధిస్తుందన్నారు. హిమాచల్ ప్రదేశ్ తొలి విజయం కాగా, కర్నాటకలో రెండవ విజయం అని, తెలంగాణలో మూడవ విజయం సాధించబోతున్నామని, చివరకు ఫైనల్స్ 2024లో ఎర్రకోట మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామన్న ధీమాను వ్యక్తం చేశారు. బిజెపిని ఓడించడం ద్వారా మోడిని, జెడిఎస్‌ను ఓడించడం ద్వారా ≫2



శనివారం సచివాలయంలో అధికారులు, సలహాదారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్

జూన్2 నుంచి 21 రోజుల పాటు నిర్వహణ

దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విధి విధానాలపై సిఎం కెసిఆర్ సమీక్ష

21 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర

## అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్ల అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా పాలన కొనసాగిస్తూ, పదవ వసంతంలోకి అడుగిడుతున్న చారిత్రక సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను... అత్యంత వైభవోపేతంగా,ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ ఉత్సవాలు... తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఘనకీర్తి దశదిశలా చాటేలా ప్రతి హృదయం ఉప్పొంగేలా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సిఎం స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు,రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుంచి 21 రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని సిఎం తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మొదటి రోజు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదే రోజు రాష్ట్ర మంత్రులు వారి వారి జిల్లా కేంద్రాల్లో ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడతారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విధి విధానాలపై శనివారం సచివాలయంలోని సిఎం సమావేశ మందిరంలో సిఎం కెసిఆర్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని 2023 జూన్ 2వ తేదీ నాటికి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామని పేర్కొన్నారు. పెద్దఎత్తున పోరాటాలు, ≫2



## మా తప్పులే ముంచాయి

### కర్ణాటకలో ఓటమిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ మే13 ప్రభాతవార్త:** కర్ణాటకలో బిజెపి ఓటమిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. కర్నాటకలో తాము చేసిన తప్పులే ముంచాయని అన్నారు. కర్నాటకలో బిజెపి ప్రభుత్వం చేసిన పొరపాట్ల కారనంగా తాము ఓడిపోయామన్నారు. కర్నాటకలో బిజెపి ఒక తప్పు చేస్తే, తెలంగాణలో బిఆర్‌ఎస్ వంద తప్పులు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఓట్లు వేస్తారన్నారు. కర్నాటక ప్రజల తీర్పును శిరసా వహిస్తామన్నారు. తప్పును సరిచేసుకుని లోకసభ ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్నటువంటి ≫2

## కర్ణాటకలో బిజెపి ఓటు బ్యాంకు పదిలమే



### అక్కడి రాజకీయాలు తెలంగాణలో చెల్లవు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**కరీంనగర్ ప్రతినిధి ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు తగ్గలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బండి సంజయ్‌కుమార్ శనివారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహార్‌రెడ్డి, మాజీ ఎంపి చాడా సురేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మాదిరిగానే కర్ణాటకలో 36 శాతం ఓట్లు వచ్చాయని సీట్లు మాత్రమే తగ్గాయని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి గతంలో 38 శాతం ఓట్లు 80 సీట్లు వస్తే, ఈసారి ఎన్నికల్లో 43 శాతం ఓట్లు 134 సీట్లు గెలుచుకుందన్నారు. గతంలో 20 శాతం ఓట్లు తెచ్చుకున్న జేడీఎస్ ఈసారి 13 శాతానికి పరిమితమయ్యాయని జేడీఎస్‌కు చేజారిన ఓట్లన్నీ కాంగ్రెస్‌కే పడ్డాయని తెలిపారు. మత రాజకీయాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఒక వర్గం ఓట్లన్నీ గంప గుత్తగా కాంగ్రెస్‌కే దక్కయన్నారు. జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం స్వయంగా ఒక వర్గం ఓట్లు చీలితే బీజేపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేసి, ఆ ఓట్లన్నీ కాంగ్రెస్‌కే పడేలా చేశారని ఆయన ఆరోపించారు. ఎంఐఎం పార్టీతో పాటు నిషేధిత పీఎఫ్ఐ సంస్థకు చెందిన ఎస్డీపీఐ పార్టీ సైతం కాంగ్రెస్ గెలుపుకు కృషి చేశాయని అన్నారు. బీజేపీని బూచిగా చూపి ఓట్లు దండుకున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. హిందూ సమాజానికి వ్యతిరేకంగా, హేళన చేసే విధంగా కాంగ్రెస్ రాజకీయాలుచేసిందన్నారు.కర్నాటక రాజకీయాలు ≫2

## కాంగ్రెస్‌లో 'కర్ణాటక' జోష్

### ఇక రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి

### నాయకుల మధ్య సయోధ్య కుదరడమే అసలు సమస్య



శనివారం గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆనందోత్సాహాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు సాధించింది. 136 సీట్లు దక్కించుకొని ప్రస్తుతం ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి నయా జోష్ వచ్చింది. పార్టీ శ్రేణుల్లో సైతం ఉత్సాహంరెట్టింపు అయింది. అదేస్ఫూర్తిని మిగతా రాష్ట్రాల్లోనూ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. మరో ఆరు నెలల్లో వచ్చే రాజస్తాన్,చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై కాం గ్రెస్ పార్టీ దృష్టి సారించింది. రాహుల్‌గాంధీని... ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రొజెక్టు చేస్తూ వచ్చింది. అయితే నరేంద్ర మోడీకి ఉన్న జనాధరణతో.. రాహుల్ పోటీ పడలేకపోతున్న పరిస్థితులు ఉండేవి. కర్నాటక ఎన్నికల్లో ఈ ఇరువురు.. భారీగా ప్రచారం చేపట్టారు. అయితే మోడీ చేపట్టిన ప్రచారం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. చివరి ఆరు రోజుల ప్రచారంలో మోడీ భారీ స్థాయిలో రోడ్‌షో నిర్వహించి ఉద్వేగపూరిత ప్రసంగాలు ఇచ్చినప్పటికీ అవేవి బిజెపికి ఓట్లు సాధించి పెట్టలేకపోయాయి. దీంతో మోడీకి తిరుగులేదనే భావనపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో జతకట్టేందుకు బిజెపియేతర పార్టీలు విముఖత వ్యక్తం చేస్తున్నాయి. అందుకు గల కారణం, గతంలో జరిగిన చాలా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడమే. అయితే కర్ణాటక గెలుపుతో... కాంగ్రెస్‌పై మిగతా పార్టీలకున్న ప్రతికూల అభిప్రాయం తొలగిపోవచ్చు. కాంగ్రెస్‌తో జతకట్టేందుకు అవి ముందుకు రావచ్చు.

**ఎంతో ఉపయోగపడిన మల్లిఖార్జున అధినాయకత్వం**

కర్ణాటకలో గెలుపునకు మల్లిఖార్జున అధినాయకత్వం ఎంతో ఉపయోగపడింది. ఆ రాష్ట్రానికే చెందిన ఖర్గే... పార్టీ జాతీయ అధ్యక్ష పదవిలో ఉండటం కాంగ్రెస్‌కు మేలు చేసింది. ఆ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో జరిగిన వ్యూహమంతా చాలా రోజుల పాటు వార్తాల్లో నిలిచింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కలిసి వచ్చింది. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య,కేపీసీసీ డికె శివకుమార్ మధ్య విభేదాలు బయటకు పొక్కకుండా పార్టీ జాగ్రత్త పడింది. వారిద్దరు తమ నాయకుడు ఖర్గే అని చెప్పుకుంటూ ప్రచారం నిర్వహించారు. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్, ≫7

## అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష 'కీ' నేడు విడుదల

### 16 వరకు అభ్యంతరాల స్వీకరణ

### రెండో రోజు ఇంజనీరింగ్ పరీక్షకు 95% హాజరు

### నేటితో ముగియనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలో భాగంగా ఈ నెల 10, 11న నిర్వహించిన అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(ఆదివారం) విడుదల చేయనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఎంసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ రెస్పాన్స్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వారికి ఉన్న అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. తమ అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో 16వ తేది సాయంత్రం 6 గంటల లోపు సమర్పించాలని స్పష్టం చేశారు. శుక్రవారం ప్రారంభమైన ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష శనివారం కూడా కొనసాగింది. శనివారం పరీక్షకు ఉదయం సెషన్‌లో 95.21 శాతం మంది.. మధ్యాహ్నం సెషన్‌కు 95.21 శాతం మంది ≫2



## బెంగాల్‌లో 36 వేలమంది టీచర్ల తొలగింపు

### క్యాష్ ఫర్ జాబ్ కేసులో హైకోర్టు ఆదేశం

**కోల్‌కతా, మే 13:** ఉపాధ్యాయుల నియామకాల్లో కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో గతంలో నియమితులైన 36వేలమంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. నియామక ప్రక్రియలో విధివిధానాలు పాటించనందున ఆ నియామకాలు చెల్లవని ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ ఆదేశాలు జారీ చేశారు.'పశ్చిమబెంగాల్‌లో 2016లో నియమితులైన 36వేలమంది ఎలాంటి శిక్షణ తీసుకోకుండా నియమితులయ్యారు. కాబట్టి ఈ నియామకాలు చెల్లవు' అని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. 17 పేజీల తీర్పును వెల్లడించారు. ఖాళీ ఏర్పడిన పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. తొలగించిన ఉపాధ్యాయులు 4నెలలపాటుపని చేయొచ్చని.. అయితే, ≫2

ఐసిస్ ఉగ్రవాదం నుంచి ప్రపంచ దేశాలు బయటపడుతున్న తరుణంలో భారత్‌లో హెచ్‌యుటి పేరిట మరో ఉగ్రవాదసంస్థ పుట్టుకువచ్చింది. పొరుగుదేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హెచ్‌యుటి బలంగానే వుండగా ఇప్పుడు భారత్‌లోనూ బలపడేందుకు ఈ సంస్థ వ్యూహాలు రచించసాగింది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌తోపాటు హైదరాబాద్‌ను ముందుగా ఈ సంస్థ టార్గెట్ చేసినట్లుగా తేలింది. ఈసంస్థపై కొంతకాలంగా నిఘా వుంచిన కేంద్ర నిఘావర్గాలు మధ్యప్రదేశ్, తెలంగాణా పోలీసులను హెచ్చరించడంతో గత మంగళవారం నాడు ఈ సంస్థకు చెందిన 16 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. మరుసటి రోజు మరొకడు దొరికిపోయాడు. మొత్తం 17 మంది పట్టుబడగా ఇందులో హైదరాబాద్‌లోఆరుగురు వున్నారు.వీరిలో ముగ్గురు ఉగ్రవాదులుహిందూ మతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. పట్టుబడ్డ వారిని మధ్యప్రదేశ్‌కు తరలించి విచారణచేయసాగారు. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం అతను నగరంలోని ఓ వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్‌ఓడీగా వున్నారు. ఇతగాడి అసలు పేరు సౌరబ్ రాజ్ వైద్య.ఇతనితో పాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ అతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు,పాతబస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మతం మార్చుకునిముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసులు విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు? కేవలం ఉగ్రవాద సంస్థలో చేరేందుకే వీరు మతం మారారా? మరేదైనా కారణాలున్నాయా? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతోపాటుతెలంగాణ కౌంటర్ ఇంటెలి జెన్స్ పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులుసైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండురాష్ట్రాల పోలీసులతోమాట్లాడి వివరాలను సేకరించారు.కాగాహైదరాబాద్‌లో పట్టుబడ్డఆరుగురు ఉగ్రవాదులతోపాటు ఇంకా ఎవరైనావున్నారా?అనేకోణంలోవిచారణసాగుతోంది.

# ఆగని ఉగ్రమూకల ఆగడాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

సర్వమత సమభావానికి చిహ్నంగా వున్న హైదరాబాద్ మహా నగరంలో ఉగ్రమూక కదలికలు, ఆగడాలు ఆగడం లేదు. దేశంలో ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా దాని మూలాలు ఇక్కడే రట్టవుతుండడం హైదరాబాద్‌కువున్న పేరు ప్రతిష్టలను మంటగలుపుతున్నాయి.1992 డిసెంబర్‌లో యుపిలోని బాబరీ మసీదు విధ్వంసం తరువాత జంట నగరాలలో వెలుగు చూసిన ఉగ్రవాద అనంతర కాలంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలనుంచి తాజాగా యూరప్‌లోని కొన్ని దేశాలు, మధ్య ఆసియా దేశాలతోపాటు దాయాది దేశం పాకిస్తాన్, భారత్‌కు మిత్రదేశంగా వున్న బంగ్లాదేశ్‌లోనూ బలంగావున్న హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ దేశంలో వేళ్లూనుకునేందుకు చేసిన కుట్ర భగ్నమవడం సంచలనం రేపింది. ఈ క్రమంలో 17 మంది ఉగ్రవాదులను పట్టుబడగా ఇందులో 11మంది మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఆరుగురు హైదరాబాద్‌లో దొరికిపోయారు. హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురుజన్మతా హిందువులు అయినా మత మార్పిడితో ముస్లింలుగా మారి ఉగ్రవాదులుగా రూపాంతరం చెందడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ భారత్‌లో రావడం కొత్తగానే వున్నా ఇది కొన్నేళ్ల క్రితం ప్రపంచ దేశాలను వణికించిన ఐసిస్ తరహాలో తానుకూడా రెచ్చిపోవాలనుకునే సంస్థగా చెప్పుకుంటోంది. నిన్నటివరకు జంట నగరాలలో పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలే హింసకు పాల్పడగా ఆ తరువాత ఐసిస్‌కూడా ఇందులో చేరి కుట్రలకు తెరలేపింది.దీంతో ఉగ్రవాద అనేకరూపాలు సంతరించుకుని31ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే ఒక ఆత్మాహుతి ఘటనతోపాటు నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు జరుగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదితో కలిపి 63మంది చనిపోయారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నాయకులతోపాటు కొందరు పోలీసు అధికారులు కూడా హత్యకు గురయ్యారు. ఇదంతా ఒక ఎత్తు కాగా మక్కా మసీదులో జరిగిన బాంబు దాడిలో ఏడుగురు, అనంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో 11మంది మరణించడం మరో సంచలన ఘటనగా చెప్పాలి. ఈ పేలుడుకు మొదట పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు కారణంగా భావించినా ఆ తరువాత మరో సంస్థగా తేలడంతో ఈ సంస్థకు చెందిన వారిని అరెస్టు చేశారు. మొదట్లో హైదరాబాద్ వరకే పరిమితమైన ఉగ్రవాద కార్యకలాపాలు ఆ తరువాత తెలంగాణలోని పలు ప్రాంతాలకు విస్తరించడంతో ఆయా ప్రాంతాలలో కూడా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోతోంది.ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తరహాలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక



విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు.హైదరాబాద్ మహా నగరం నాలుగు వందల శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నగరంగా అంతర్జాతీయ గుర్తింపు వున్నా ఇక్కడ తరచూ వెలుగు చూస్తున్న ఉగ్రమూక కదలికలు అన్నివర్గాల వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయి.1992లో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు నగరంలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవని చెప్పాలి. అంతకు ముందు నగరంలో మత కలహాలు జరిగిన ఘటనలు వున్నా ఇవన్నీ రాజకీయ నేపథ్యంలోనే జరిగిన గమనార్హం.అయితే 1992 తరువాత నగరంలో ఉగ్రవాద కదలికలు మొదలయ్యాయి. 1992లో మొదట అబిడ్స్, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌పై బాంబు దాడులు జరగగా ఆ తరువాత బిజెపి నాయకులు వరుసగా హత్యకు గురయ్యారు. దీని తరువాత ఈహత్యలకు కారకులైన ఉగ్రవాదులు తిరుమల్‌గిరిలో పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దీనితరువాత ఉగ్రవాద కార్యకలాపాలు మరింత పెరిగాయి.ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డే పాతబస్తీలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలవడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్రేరేపిత జెకెఎల్ఎఫ్ సంస్థ నగరంలో రంగప్రవేశం చేసింది.ఈ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు బోలీచౌకిలోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తో పాటు గన్‌మెన్ వెంకటేశ్వర్‌రావు ఉగ్రవాదులకాల్పుల్లో చనిపోయారు. దీని తరువాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో లాయక్‌అహ్మద్ అనే ఉగ్రవాది హతమయ్యాడు. అనంతరం మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతనికి జీవితఖైదు పడేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు.అయితే జీవితఖైదు శిక్ష పూర్తిచేసుకుని విడుదలైన ముజీబ్ మరోమారు ఉగ్రవాదిగా మారి పట్టుబడడం సంచలనం రేపింది.దీని తరువాత నగరంలో పాకిస్తాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబా, హుజీలతో పాటు మరికొన్ని ఉగ్రవాదసంస్థలు హైదరాబాద్‌ను అనేకమార్లు టార్గెట్‌చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదసంస్థలు నగరంలో రెండుచోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి ఇద్దరిని బలిగొన్నారు.దీని తరువాత 2006లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన డాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతి దాడిచేయడంతో సత్యనారాయణ అనే హోంగార్డుతోపాటు ఉగ్రవాదిడాలిన్ కూడా చనిపోయాడు. ఈ ఘటన తరువాత సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయాన్ని పేల్చడానికి కుట్రపన్నడం, ఇదే సమయంలో నగరంలోని పలుచోట్ల పైపుబాంబులు పేల్చేం దుకు కుట్ర చేయడం. వీటిని పోలీసులు భగ్నం చేయడంతోపాటు పలువురు ఉగ్రవాదులను అరెస్టుచేశారు. ఈ క్రమంలోనే నగరంలోనిమలక్‌పేట్‌కు చెందిన బిలాల్‌అనే ఉగ్రవాది తన సోదరులతో కలిసి నగరంలో బాంబులుపేల్చడానికి కుట్రపన్నగా దీనిని కూడాపోలీసులు భగ్నంచేయగా అనంతరం బిలాల్ పాకిస్థాన్‌కు పారిపోయాడు. అనంతర కాలంలో బిలా ల్ పాక్‌లో పోలీసుకాల్పుల్లో హతమయ్యాడు. ఇక ఇదంతా ఒక ఎత్తుకాగా 2007 మే నెలలో మక్కామసీదులో జరిగిన బాంబుపేలుడులో ఏడుగురు,అనంతరం చెలరేగిన అల్లర్లను నివారించేందుకు జరిగిన పోలీసుకాల్పుల్లో మరో 11మంది మరణించడం దేశవ్యాప్తంగా కలకలంరేపింది. దీని తరువాత అదే ఏడాది ఆగస్టునెలలో లుంబినీపార్క్, గోకుల్ ఛాట్‌లో జరిగిన జంటపేలుళ్లలో 42మంది బలికాగా వంద మందికి పైగా క్షతగాత్రులయ్యారు. మక్కామసీదు బాంబు పేలుడు, పోలీసు కాల్పులకు ప్రతీకారంగానే ఈ జంట పేలుళ్లకు పాల్పడినట్లు పాక్ ప్రేరేపిత ఇండియన్ ముజాహిదీన్ సంస్థ ఉగ్రవాదుల లేఖ వదలడం సంచలనంరేపింది.ఇదే సమయంలో మలక్‌పేట్‌లో పేలకుండా వున్న మరోబాంబును పోలీసులునిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రకు కారకుడైన కర్ణాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోగా మిగతావారిలో పదిమంది పట్టుబడ్డారు. ఈ కేసుపై ఆర్లేక్రితం ఎన్ఐఏ ప్రత్యేకకోర్టు తీర్పును వెలువరించి నిందితులకు ఉరిశిక్షను విధించింది. దీని తరువాత 2013 ఫిబ్రవరి 21వతేదీన దిల్‌సుఖ్‌నగర్‌లో సంభవించిన జంటబాంబు పేలుళ్లు మరోసారి దేశవ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18మంది మరణించగా 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజహిదీన్ సంస్థ కారణంగా తేలింది.దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్లకు ముందు 2002 నవంబర్ నెలలో దిల్‌సుక్‌నగర్‌లోని సాయిబాబాదేవా లయం వద్దజరిగిన బాంబుపేలుడులో ఇద్దరు మరణించగా మరోపదిమంది గాయపడ్డారు.ఉగ్రవాదులు భక్తులు ఎక్కువగా వుండే సమయంలో పేలేవిధంగా టైమర్‌ను అమర్చగా ఆశ్చర్యకరంగా భక్తులందరు వెళ్లిపోయిన తరువాత ఈ బాంబు పేలి పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకవేళ ఇది భక్తులుఎక్కువగావున్న సమయంలో పేలివుంటే మృతులసంఖ్య భారీగా వుండేదనడంలో ఎలాంటి సందేహంలేదు.సిమి ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేయగా దీనికి ప్రతీకారంగా సిమి కార్యకర్తలు అప్పటి బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడిచేశారు.సిమి కార్యకర్తలుపక్కాగా వ్యవహరించి ఆదివారం నాడు అప్పటిపోలీసు కమిషనర్ ఆర్పిసింగ్ మీడియా సమావేశం నిర్వహించే సమయంలోదాడికిపాల్పడి కమిషనరేట్‌లో బీభత్సం సృష్టించారు.అయితే పోలీసులు ఎదురు దాడిచేసి వారిని అరెస్టుచేయడంతో పెద్ద ముప్పుతప్పింది. ●

---

మహారాష్ట్ర

# గడిచిన గండం!

**ఎ.వి.వి ప్రసాద్**

సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు తర్వాత ఒక సందేహం కలుగుతుంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బలపడ్డాడా? లేక బలహీనపడ్డాడా? అని. షిండేసహా 16మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందనీ, ఆ వెంటనే ప్రభుత్వం పతనమవుతుంది గనుకవెంటనే కొత్త సంకీర్ణంతో, కొత్తప్రభుత్వం ఏర్పడుతుందనీ చాలా మంది భావించారు. ముఖ్యంగా ఎన్సీపి అగ్రనేత అయిన అజిత్‌పవార్ తాను మరికొందరు ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో సంకీర్ణంగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా వ్యూహం రూపొందించారు. అయితే గత గురువారం (11,మే) సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టింది గాని, దిగిపొమ్మని షిండేకు చెప్పలేదు. ఉద్ధవ్‌థాకరేను తిరిగి ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం లేదని స్పష్టంగా చెప్పింది. ఈ రెండు కోణాల నుంచి చూస్తే షిండే ప్రస్తుతానికి గండంగడిచి గట్టెక్కినట్లే. సభ్యుల అనర్హత విషయంలో తాము జోక్యంచేసుకొనబోమనీ, ఆ వ్యవహారాన్ని పరిష్కరించవలసింది స్పీకరేనని స్పష్టంచేయడం వల్ల ఈ విషయం కూడా ఇప్పట్లో తేలవచ్చు. తేలకనూపోవచ్చు. అంటే ఆ కోణం నుంచి కూడా షిండే ప్రస్తుతానికి బయటపడినట్లే భావించాలి. పదవి ఊడిపోయి ఒడ్డున పడతాడనుకొన్న షిండే నిక్షేపంగా అదే ముఖ్యమంత్రి పదవిలో మరి కొంతకాలం కొనసాగనున్నాడని కూడా ఈ తీర్పు తర్వాత స్పష్టమైంది. రాజకీయ నాయకులకు ఓ గంట గడువిస్తే చాలు. ఎన్ని వ్యూహాలైనా అల్లగలుగుతారు. ఎంతైనా బలపడగలుగుతారు. ఇప్పుడు షిండేకు చాలా వ్యవధే దొరికింది.అందువల్ల శివసేన కథ ముందు ముందు మరి కొన్ని మలుపులు కూడా తిరుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ థాకరే 2022 జూన్ 29న రాజీనామా చేయడంతో ఆ పదవి ఖాళీ అయింది.దానితో షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అత్యధిక ఎమ్మెల్యేల మద్దతుతో బిజెపి ముందుకు వచ్చింది. ఆ పార్టీలో అగ్రనేత అయిన దేవేంద్ర ఫడ్నవిస్ గతంలో ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉన్నది గనుక ఆయనే తిరిగి సిఎం అవుతారని షిండేకు డిప్యూటీ సిఎం ఇస్తారనీ అంచనాలువెలువడ్డాయి. అయితే వాటిని తారుమారు చేస్తూ బిజెపి అధిష్ఠానం నిర్ణయం తీసుకొంది. శివసేనలో చీలికతెచ్చి, ఉద్ధవ్ నాయకత్వంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి అధికారంలోకి రావడానికి కారణమయ్యారనే 'అభిమానం'తో ముఖ్యమంత్రి పదవిని షిండేకే ఇచ్చి ఫడ్నవిస్‌ను వెనుక నిలబెట్టారు. అదొక వ్యూహం. మొత్తానికి ప్రభుత్వం మారింది, కొత్త



ఏక్‌నాథ్ షిండే

నాయకత్వం వచ్చింది గాని, దానిలో షిండేవర్గం 'అనర్హత' చట్రంలో ఇరుక్కుంది. ఉద్ధవ్ శివసేన సహజంగానే సుప్రీం కోర్టును ఆశ్రయించడం, దానిపై వాదోపవాదాలు జరిగిన తర్వాత ఎట్టకేలకు కోర్టు తీర్పు వెల్లడించడం జరిగాయి కానీ, ఎక్కడిగొంగళి అక్కడేఉంది.తీర్పు ముందు ఏ పరిస్థితి ఉన్నదో, తీర్పు తర్వాత కూడా అదే పరిస్థితి ఉంది. గవర్నర్ కోశ్యారి నిర్ణయాలను సుప్రీంకోర్టు తప్పుపట్టడం మామూలే. 2022 జూన్ 21న చేసిన తీర్మానంలో ఎమ్మెల్యేలెవరూ ఎంవిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొన్నట్లుగా బహిరంగ ప్రకటన ఏదీ చేయలేదు. శివసేన పార్టీలో అంతర్గతంగా ఒక సంక్షోభం తలెత్తిందనే విషయం అప్పటికే అందరికి తెలిసిందే. అయినా, సాంకేతికంగా అటువంటి ప్రకటనలేవీ నాయకత్వం నుంచి వెలువడలేదు. అటువంటప్పుడు విశ్వాస పరీక్షకు ఎలా ఆదేశాలిస్తారని సుప్రీంకోర్టు గవర్నర్‌ను ప్రశ్నించింది. కానీ ఆ క్షణానికి గవర్నర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించి నిర్ణయం తీసుకొని ఉండవచ్చు దాని వెనుక రాజకీయ శక్తుల ప్రభావం పడినాపడవచ్చు. గవర్నర్ల నిర్ణయాల మీద వారి పార్టీ అధిష్ఠానం ఆలోచనల ప్రభావం ఉండదని చెప్పలేం కదా! నిజానికి ఉండకూడదు. కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఎన్నో జరిగిపోతున్నాయి. అలాగే అదికూడా జరిగి ఉంటుంది. షిండే వర్గానికి చెందిన భరత్ గోగ్వాలేను విప్‌గా స్పీకర్‌నియమించడం కూడా చట్టవిరుద్ధమే. అయినా నియమించేశారు.దానినికూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. థాకరే విశ్వాస పరీక్షను ఎదుర్కొనకుండానే రాజీనామా చేయడం వల్ల యథాతథస్థితిని పునరుద్ధరించలేమని సుప్రీంకోర్టు చెప్పింది. సాంకేతికంగా అది వాస్తవమే.దానివల్ల షిండేకు బలం చేకూరినట్లయింది. అసెంబ్లీలో ముందుగా అసలైన శివసేన ఏదో తేలుస్తాననీ,అన్నివర్గాల వాదనలు విన్న తర్వాతే అనర్హత విషయంపై నిర్ణయం తీసుకొంటాననీ ప్రస్తుతస్పీకర్ రాహుల్ నర్వేకర్‌అంటున్నారు.మంచిదే. కానీ ఇప్పట్లో తేలుతుందా? సుప్రీంకోర్టులోనే తేలని విషయం స్పీకర్ కోర్టులో ఎప్పటికి తేలుతుంది? అనే అనుమానం సహజంగానే కలుగుతుంది. అటు ఉద్ధవ్ వర్గం,ఇటు షిండేవర్గాల వాదనలు మళ్లీ మొదటినుంచి వినాలంటే అందుకు ఎంతైనా వ్యవధి అవసరమవుతుంది.అంటే అప్పటిదాకా షిండే పదవికి ఢోకా లేనట్లే అనుకోవాలి. ఇక చాలా అవకాశం దొరికింది గనుక మంత్రి మండలిని విస్తరించడం వంటివి చేసి షిండే మరింత బలపడే సూచనలున్నాయి. గత ఆగస్టులో 18 మంది కేబినెట్ మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పదవులు ఎరవేస్తే ఉద్ధవ్ శిబిరం నుంచి మరికొందరు రావచ్చుకూడా. మరో 20, 25 మంత్రి పదవులు ఇచ్చే అవకాశంఉంది.గనుక వలసలు మరింతగా పెరుగుతాయి. ఇలా పదవి ఊడుతుందనుకున్న షిండే మరింత బలపడే సూచనలే ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధిష్ఠానం తన వ్యూహం మార్చుకుంటే తప్ప షిండే పదవికి ముప్పులేనట్లే భావించాలి. సుప్రీం తీర్పు చాలా వాస్తవాలు చెప్పినా పరిస్థితిలో మార్పు వచ్చే ఆదేశాలేవీ ఇవ్వకపోవడం గమనించవలసిన అంశం. ఉద్ధవ్ ప్రస్తుతానికి ఏవో ప్రకటనలు చేయడం మినహా నిశ్శబ్దంగా ఉండవలసిందే. ●

---

పాకిస్థాన్

# ఇమ్రాన్ పార్టీలో 'డర్టీహ్యారీ' ప్రకంపనలు!

**గన్ని మోహన్**

దాయాది దేశంలో నెల కొన్న రాజకీయ అస్థిరత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో మరింతపెరిగిపోయింది. దేశంమొత్తం ఇపుడు అరెస్టులు,అల్లర్లు, ఘర్షణలు, ఉద్రిక్తతలతో అట్టుడికిపోతోంది.ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అక్రమమని రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేసినా ఇపుడుదేశంలో చల్లారని మంటలు రాజకీయ అనిశ్చితిని మరింత పెంచేసాయి.తనను హత్య చేసేందుకు పాకిస్థాన్ మిలిటరీ మేజర్ కుట్రలు పన్నారని, రెండు పర్యాయాలు తనపై హత్యాయత్నం జరిగిందంటూ సాక్షాత్తూ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ సంస్థ చీఫ్‌పైనే పాక్‌మాజీ ప్రధాని విమర్శలు ఎక్కు పెట్టారు.పాకిస్థాన్ గూఢాచర్య సంస్థ ఐఎస్ఐ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఫైసల్ నసీర్‌పైనే ఇమ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసారన్నది నిర్వివాదాంశం. ఇటీవలి కాలంలో ఇమ్రాన్ తరచూ 'డర్టీహ్యారీ' పదం ఎక్కువ వినియోగించారు. ఈ పదానికి విస్తృతఅర్థం కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి డర్టీహ్యారీ అనేది ఒక హాలీవుడ్ సినిమా క్లింట్ ఈస్ట్‌వుడ్ ఈసినిమాలో ప్రధానపాత్ర పోషించాడు. ఇన్‌స్పెక్టర్ హెరాల్డ్ ఫ్రాన్సిస్ పాలన్ అనేపేరుతో అత్యంత కఠినవైఖరితో నడిచే అధికారిగా క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. నేరస్తులను పట్టుకోవడం కోసం వృత్తిపరమై, చట్టపరమైన పరిమితులు కూడా దాటేసేపాత్రలో క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. ఈడర్టీ హ్యారీ పదం అమెరికాలో విస్తృత ప్రాచుర్యం పొందింది. ఒక ఐకాన్‌గా మారిపోయింది. కర్కశంగా, అత్యంత కఠినంగా వ్యవహరించే పోలీస్ అధికారులను డర్టీహ్యారీ అని పిలవడం ఇపుడు పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం ఐఎస్ఐ మేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌ను ఇమ్రాన్ డర్టీ హ్యారీపేరుతో సంబోధిస్తున్నారు. తనను హత్యచేసేందుకు డర్టీహ్యారీని ప్రయోగించారని ఒక ర్యాలీలో సైతం ఆరోపించారు. అంతేకాకుండా జైలులోనే తన హత్యకు కుట్రలు చేసారని వీటన్నింటిలోనూ డర్టీ హ్యారీ పాత్ర ఉందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తం ఫైసల్‌నసీర్‌పైనే పెట్టారు.తనపార్టీకి చెందిన జర్నలిస్టు అర్షద్ షరీఫ్‌ను కూడా మేజర్‌జనరల్ నసీర్ హత్యచేయించారని, విదేశాల్లో తలదాచుకున్న తన మద్దతుదారుడిని విషవలయాన్ని ప్రయోగించి మట్టుబెట్టారని ఇమ్రాన్ ఆరోపించారు.అరెస్టు అయ్యేముందు కూడా తన కారులో కూర్చుని ఒక విడియోను రికార్డు చేసి మరీ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుచేసారు. తనను ఈ డర్టీహ్యారీ అతని మిత్రబృందం హత్య చేసేందుకు కుట్రలుచేసారని, నాజీవితం డర్టీహ్యారీ చేతుల్లో అంతంకావడమే అల్లా కోరికఅయితే అందుకు సిద్ధంగానే ఉన్నానని, మీరుకూడా సిద్ధంగా ఉన్నారా



ఫైసల్‌నసీర్

అంటూ ప్రజలనుద్దేశించి ప్రశ్నిస్తున్న విడియోను ప్రచారంలోకి వదిలారు. రానున్న రోజుల్లో పాకిస్థాన్ శ్రీలంక కంటే దారుణ పరిస్థితులు ఎదుర్కొనేప్రమాదం పొంచి ఉందంటూ ఇమ్రాన్ హెచ్చరికలు చేసారు. ప్రస్తుతం గూఢాచర్యసంస్థకు ఫైసల్ నసీర్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు.అంతేకాకుండా కౌంటర్ ఇంటెలిజెన్స్, కౌంటర్ ఆపరేషన్స్ కూడా ఆయనే పర్యవేక్షిస్తారు. వివిధ అత్యున్నత అవార్డులను సైతం పొందిన వ్యక్తి. పాక్‌లో అత్యున్నత పురస్కారాలు తంగా ఇ బసాలత్, హిలాల్ ఇ షుజాత్ వంటివాటిని అందుకున్న మేజర్ జనరల్‌గా నసీర్‌కు పేరుంది. మిలిటరీ సర్కిళ్లలో సూపర్‌స్పైగా ఆయనకు పేరుంది. ఐఎస్ఐ రాజకీయ విభాగం,దేశభద్రత విభాగాలుపర్యవేక్షిస్తారు. ప్రముఖ రచయిత చరిత్రకారుడు షమ్మా ఖాలిద్ కుమారుడే ఈ ఫైసల్‌నసీర్.ఇపుడు ఫైసల్‌పైనే ఇమ్రాన్ తనవిమర్శలు ఎక్కుపెట్టారు. గత ఏడాది నవంబరునుంచి రెండు పర్యాయాలు తన హత్యకు కుట్రలుచేసారని, తృటిలో తప్పించుకున్నానన్నారు. అలాగే అరెస్టుచేసిన తర్వాత జైలులో తనకు ఎలాంటి వసతులు కల్పించలేదని, కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని, గుండెపోటును ప్రేరేపించే ఉత్పత్తులు ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయారు.అల్ ఖదీర్‌ట్రస్ట్ అవినీతికేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆవ రణలోనే ఇమ్రాన్‌ను అరెస్టుచేసి నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాకుండా మాజీ ప్రధానిపై మొత్తం 121కేసులు విచారణ పెండింగ్‌లో ఉన్నాయి.వీటన్నింటిని విచారిస్తే ఇమ్రాన్ ఇక భవిష్యత్తు జీవితం మొత్తం కారాగారవాసమే అవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈలోపు తనపై హత్యకు కుట్రలు జరిగాయని వాటికి ప్రధాన బాధ్యత ప్రణాళిక అంతా కూడా 'డర్టీహ్యారీ' పనేనని ఇమ్రాన్ ఆరోపించారు.పాక్‌సైన్యంపై ఇటీవలి కాలంలో ఇలాంటి ఆరోపణలు ఎక్కువయ్యాయని, శృతిమించడం మంచి పరిణామంకాదని మొట్టమొదటిసారి సైన్యం, ఐఎస్ఐ తరపున ప్రకటన విడుదలైంది.గతంలో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియంనవాజ్, పిపిపినేతలు,చాలా మంది సైన్యంపై బహిరంగఆరోపణలు చేసారు.ఇపుడు ఇమ్రాన్‌సైతం అందుకు తక్కువేమీ తినకుండా నేరుగా ఐఎస్ఐ చీఫ్‌పైనే తనఆరోపణలు ఎక్కుపెట్టారు. విమర్శల్లో ఎంతనిజం ఉందన్నది పక్కనపెడితే గతఏడాది నవంబరు 22వ తేదీ కరాచిర్యాలీలో ఆయనపై దాడులు జరిగాయి. ఈదాడిలో స్వల్పగాయాలతో బయటపడిన ఇమ్రాన్ ఆ తర్వాతకూడా తనపై మరోసారి కుట్రలు జరిగాయని చెపుతూ వస్తున్నారు.ఇదంతా ఒకప్పుడు తానుప్రధానిగా ఉన్న కాలంలోకూడా పనిచేసిన సైనికగూఢాచర్యం అధికారిపైనే కావడం గమనార్హం. గతంలోకూడా ఇమ్రాన్ తన సన్నిహితుల హత్యోదాంతాల్లో ఈ సైనకాధికారి పేరునే ఉదహరించారు. సరిహద్దుల్లో చొరబాట్లను ప్రేరేపించడం, ఉగ్రకుట్రలకు ప్రణాళికలు వేయడం వంటివి ఈ ఫైసల్ నసీర్‌కు వెన్నతో పెట్టినవిద్య.అవి ఆయన దినచర్యలో భాగంగానే మారిపోయాయి ఇపుడు ఈ ఆరోపణలు సంగతి అటుంచితే ఇమ్రాన్ పుణ్యమాని పాకిస్థాన్‌లో కూడా ఒక డర్టీహ్యారీ ఉన్నట్లు ఆయన విసురుతున్న విమర్శలవల్ల బాహ్యప్రపంచానికి తెలిసింది. ●

---

# అవనిలో వెలసిన ప్రత్యక్ష దైవం 'అమ్మ'



సుంకవల్లి సత్తిరాజు

నేటి సమాజంలో కనిపెంచిన వారినికాటికి పంపే కాఠిన్యం ప్రబలమైపోయింది. ఎక్కడ చూసినా తల్లి దండ్రులను అత్యంత ఘోరంగా అనాథాశ్రమాల్లో వదిలేస్తున్నారు. కొంతమంది ఆ పుణ్యానికి కూడా నోచుకోవడం లేదు. భిక్షమెత్తుకుని బతుకుతూ ఎండకు ఎండి, వానకు తడిచి అనాథల్లా ఎక్కడో ప్రాణం వదిలేస్తున్నారు. కర్మకాండలకు కూడా నోచుకోలేక, శవాలను కుక్కలు,నక్కలు పీక్కుతినే అత్యంత దారుణమైన అమానుషత్వం నేటి ఆధునిక వ్యవస్థలో నెలకొంది. మనకు చదువులు నేర్పిన సంస్కారం ఎక్కడకుపోతున్నది. మనిషి గమ్యం ఎటువైపు పయనిస్తున్నది.మనుషులకు జంతువులకుతేడా ఏమిటి? అనే ప్రశ్న తీవ్రంగా వేధిస్తున్నది?ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారికి భవిష్యత్తులో తమకూ ఇదే దుర్గతి ప్రాపిస్తుందన్న జ్ఞానం కరవైనది. మన భవిష్యత్తుకోసం జీవితమంతా వెచ్చించిన వారికి జరుగుతున్న ఈ దురన్యాయం సమాజానికి శాపం. పేగు బంధం కడువిచిత్రమైనది.ఈ బంధం కారణంగానే ఎంతో మంది తమ జీవితాలను తమ బిడ్డల కోసం ధారవోసి, చివరి దశలో చూసే దిక్కులేక ఆవేదనతో క్రుంగికృశించిపోయి, మానసికంగా నలిగిపోయి మరణించిన వారెందరో నేటి సమాజంలో జరుగుతున్న అమానుషత్వానికి బలైపోతున్న వారి చరిత్రకు సాక్ష్యంగా చరిత్రలో మిగిలిపోతున్నారు. అమ్మ స్థానం అడుగంటిపోతున్నది. విలువకట్టలేని అమ్మస్థానానికి విలువనివ్వని కృతఘ్నుల లోకంలో విలువలు అధఃపాతాళంలోకి జారిపోతున్నాయి. అమ్మ అవనిలో వెలసిన దైవం. కనిపెంచిన దైవం అమ్మ కనిపించని దైవం కంటే మిన్న. నాస్తి మాతృ సమం దైవం' అన్నమాట అక్షరసత్యం. అవనికి అందం అమ్మ. 'బొమ్మలాంటి మనల్ని మనిషిగా మార్చిన అమ్మను తృణీకరించి తూలనాడడం తగునా?అమ్మలేనిదే మానవ జన్మశూన్యం. నవమాసాలు మోయడమే కాదు,నడకనేర్పి, నడత నేర్పి, అలనా పాలనా చూసి,లాలించి, గోరు ముద్దులు తినిపించి మన బతుకుకొక అర్థంచెప్పి, బతుకు తెరువుకు మార్గం చూపించి మరబొమ్మలాంటి మనల్ని మనిషిగా తీర్చిదిద్దే మహిమాన్విత శక్తి కేవలం అమ్మకే సొంతం. బాల్యంలో తప్పటడుగులను సరిచేసిన అమ్మ తనబిడ్డ యవ్వనదశలో వేసే తప్పటడుగులను సరిదిద్దలేదు కదా! అడ్డాలనాడే బిడ్డలు గాని గడ్డాలొచ్చాక బిడ్డలు కారు కదా! పెంచి, పెద్దవారిని చేసి, విద్యాధికులను చేసి, తన బిడ్డ గొప్పవాడైతే చూడాలని తపించే తల్లిని నడిరోడ్డుపాలు చేసి,నగుబాటు చేయడం తగునా? పెరిగి పెద్దయ్యాక, సమాజంలో మనకంటూ ఒకస్థానం కల్పించిన అమ్మ తమ స్తోమతకు సరితూగదని త్యజించడం అత్యంత అమానవీయం. తృణమోపణమో చెల్లించిఅమ్మను వదిలించుకోవాలని చూసే ప్రబుద్ధులు మానవత్వానికే మాయని మచ్చ. వార్ధక్యంలో వృద్ధాశ్రమాలకు అంకితమిచ్చి తామూ మనుషులమేనంటూ ఏడాదికోసారి మాతృదినోత్సవం అంటూ హడావిడి చేస్తే చేసిన పాపంపోతుందా? వైతరణి వదిలి పెడుతుందా? తల్లిని హింసించి బతికినవారంతా హీన్మాతులు. మాతృహృదయ ఘోష మానవాళికి శాపం.మాతృమూర్తిని వేధించకూడదు. మానవత్వంతో మెలగాలి. మాతృదినోత్సవం ఒక పాశ్చాత్య సంస్కృతి. ఇది అనాదిగా వస్తున్న మన మానవీయ విలువలను ధ్వంసం చేసే ఆధునిక ప్రక్రియ. బతికుండగానే 'అమ్మ'ను అప్యాయతతో బతికించుకోవాలి.బతికుండగానే మానసికంగా చంపేసి, చనిపోయాక గొప్పలకోసం శిలావిగ్రహాలు పెట్టి అమ్మను కృత్రిమంగా ఆరాధిస్తూ అమ్మ ఆత్మను చంపేయడం అనాగరికం. తల్లిదండ్రుల మీద మమకారం లేని వారినిపుట్టలోని చెదలతో పోల్చిన వేమన శతకపద్యం నేటియువతకు శిరోధార్యం.పొలంలోని కలుపుమొక్కలు పంటకు నష్టం.పెద్దలకు విలువ నీయని యువతరం ధరిత్రికే భారం. సమాజంలో మానవత్వం నశించింది. కుటుంబ వ్యవస్థలో దానవత్వం ప్రబలింది.అడుగడుగునా అమానవీయ కోణం ఆవిష్కరించబడింది.ఇలాంటి పరిణామాల ఫలితమే మనుషుల మనుసులు శిలాసదృశంలా ఘనీభవించడానికి మూలకారణం. కుటుంబవ్యవస్థలో మమకారాలు నశించాయి. రక్తసంబంధాలు గాడి తప్పాయి. పెద్దల పట్ల గౌరవం సన్నగిల్లింది. మనలో మానవత్వపు ఛాయలు మటుమాయమైన ఫలితమే వృద్ధాశ్రమాల ఆవిర్భావానికి మూలకారణం. మానవీయ విలువలు నేర్పని చదు



వులు నిరర్థకం. విదేశీ వ్యామోహంలో పరిపక్వత లేని ప్రేమల మాయామోహంలో పడి తల్లిదండ్రులను, పెద్దలను అగౌరవపరిచే ప్రబుద్ధులు తయారైనారు. తమకోసం అహర్నిశలూ శ్రమించిన పెద్దలను పూచిక పుల్లల్లా తీసిపారేసే నైజం ప్రబలింది.విదేశీ సంస్కృతిని అలవరుచుకుని, మాతృదినోత్సవం, పితృదినోత్సవం అనే పేర్లతో సంవత్సరానికొకసారి మొక్కుబడిగా వారిని పరామర్శించడం అనాగరిక పోకడలకు నిదర్శనం. అవసానదశలో అవయవాలు పనిచేయక, దిక్కూమొక్కూ లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో దారితెన్నూ దొరకని నైరాశ్యంలో అనాథలై ఆత్మహత్యల పాలవుతున్న అభాగ్యులకు వృద్ధాశ్రమాలే దిక్కవడం కడు శోచనీయం. వృద్ధాశ్రమాలు తిండి పెట్టగలవేమో కానీ తమ సొంత ఇంట్లో ఉన్న సంతృప్తి వృద్ధాశ్రమాల్లో లభిస్తుందా? తమకోసం సర్వం త్యాగం చేసి, చివరకు మెడబట్టి గెంటించుకునే దుస్థితి హృదయ శల్యమే కదా! ఇకనైనా మనం మేల్కొని రేపు మన గతి కూడా ఇంతేనన్న స్పృహతో మెలగవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి యువతరమే రేపటి వృద్ధతరమన్న కనీస పరిణితి నెలకొనాలి. విద్యార్థిదశలోనే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులను అవసాన దశలో ఎలా సంరక్షించాలో పాఠ్యాంశాలలో చేర్చాలి,నేర్పాలి. మాతృదినోత్సవాల పేరిట జరిగే సభలు, సమావేశాలు,మాతృవేదనకు పరిష్కారమార్గాలు కావు.బిడ్డల భవిష్యత్తు కోసం తపించి, శ్రమించిన తొలి గురువు జన్మప్రదాత అమ్మ. అలాంటి మాతృమూర్తికి ముదిమి వయసులో జరుగుతున్న పరాభవాలు, ఈసడింపులు, నీతిబాహ్యమైనవి. మనిషిని మనిషిగా గౌరవించని అవివేకం వ్రేళ్లూనుకోవడం దురదృష్టకరం. మనిషి మరణించినా మనిషి ఆశయాలు సజీవంగా బతకాలి. బతుకుతూ మరణించడం కంటే మరణించి జీవించడం మేలు. భావితరాలకు వెలుగునిచ్చే అనుభవ పాఠాలు పెద్దల వద్దనున్న నిగూఢమైన అస్తిపాస్తులు.భావితరాలకు ప్రతినిధులైన నేటి విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దే విద్యాధనం ఉపాధ్యాయుల చెంతఉంది. మనం చెప్పే విషయాలేవీ విద్యార్థుల చెవికెక్కకపోవచ్చు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుల్లా మనవంతు ప్రయత్నంచేయాలి. మన ప్రయత్నంకాలక్రమంలో సుమధుర ఫలాలనివ్వడం తథ్యం.ఆనాడే మాతృదినోత్సవాల పేరిట జరుగుతున్న మనసులేని మనుషులు జరిపే కృత్రిమమైన ప్రచార ఆర్భాటాలకు స్వస్తివాక్యం చెప్పగలం. గతించిన అమ్మను కలలో స్మరించడం కాదు ఇలలో పూజించాలి. చిన్నప్పటి నుంచి పిల్లలను గారాబంగా పెంచుతూ, ప్రయోజకులను చేయాలనే తపనతో విరిసీ విరయని ప్రాయంలో విద్యాలయాలకు బంధీ చేస్తున్నాం. చదువుల పేరుతో వారిని నిజమైన మానసిక ఎదుగుదలకు దూరంచేస్తున్నాం. ఉన్నత చదువులను చదివించి డబ్బు సంపాదనవైపు వారిదృష్టిని మళ్లిస్తున్నాం. ఉన్నత చదువులు చదివినా ఉన్నతంగా ఎదగని వారు పెద్దలను ఎలా గౌరవిస్తారు? తమ పిల్లలు గొప్పగొప్ప ఉద్యోగాలు చేయా లని తపన తప్ప వేరేలక్ష్యం తల్లిదండ్రులకు ఉండడం లేదు. ఇంట్లో అందరితో కలిసి అప్యాయతలతో గడపవలసిన బాల్యాన్ని చదు వుల పేరుతో బలిచేస్తున్నాం. అమ్మచేతిలో గోరుముద్దలు తిని పెరగాల్సిన పసిప్రాయాన్ని హాస్టళ్లకు అంకితం చేస్తున్నాం. చిన్న తనంలో నేర్పని మంచిచెడుల విచక్షణా జ్ఞానం పెద్ద వయ సులో అలవడునా? చదువుల్లో, సమాజంలో లేని విలువలు యువతలో అలవడునా? పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర సమానమే అయిన ప్పటికీ అమ్మ ప్రేమలోనే బిడ్డలమానసిక ఎదుగుదల సాధ్యపడు తుంది. మాతృప్రేమ వెలకట్టలేనిది.ఈ ప్రపంచంలో కృతఘ్నతకు మించినపాపం లేదు. ఎన్నో త్యాగాలు చేసి, కొవ్వొ త్తిలా జీవితాన్ని కరిగించి, అన్నీ సమకూర్చి, తమ కొక స్థాయిని సమకూర్చి పెట్టిన వారిని మరచిపోయి కృతజ్ఞత మరచి, కృతఘ్నులుగా మారడం అత్యంత శోచనీయం. ఇలాంటి ఘోరాలు ఇక ముందు జరగకూ డదంటే మన విద్యావ్యవస్థను విలువలతో నింపాలి. తమ బిడ్డల కోసం ఎన్నో త్యాగాలు చేసి సృష్టికి అందం సమకూర్చిన 'అమ్మ'ను దేవతగా పూజించాలనే నర్మగర్భిత సందేశంతో అంతర్జాతీయ మాతృదినోత్సవం జరగడం ఒక ప్రత్యేక తను సంతరించుకుంది. గ్రీస్ దేశంలో రియా అనే దేవతను మదర్ ఆఫ్ గాడ్స్‌గా పిలుస్తారు. ఆమెను పూజించే క్రమంలో గ్రీస్ దేశంలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవం జరిగింది. తర్వాత కాలంలో జూలియా వర్డ్‌హోవే, మేరీ జెర్విస్‌లు తల్లి ప్రాధాన్యత చాటి చెప్పేందుకు విభిన్న పద్ధతుల్లో మాతృదినోత్సవాలను జరపడం జరిగింది. గ్రీస్ దేశంలో ప్రారంభమై అమెరికా లాంటి దేశాలకుపాకి కాలక్రమంలో ప్రపంచ మంతటికి విస్తరించిన మాతృదినోత్సవ వేడుకలు అంతర్జాతీయ శోభను సంతరించుకు న్నాయి. ప్రతి యేటా మే రెండో ఆదివారం జరిగే అంతర్జాతీయ మాతృ దినోత్సవం కేవలం ప్రచారానికి పరిమితం కారాదు. ●

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను

# జైల్లోనే హత్య చేసేలా కుట్ర!

**ఇస్లామాబాద్, మే 13:** మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ను జైల్లోనే గుట్టుగా మట్టుబెట్టేందుకు కుట్రలు జరిగాయని ఆయన తరఫు న్యాయవాదులు సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ఖాన్ అరెస్టు అక్రమమని, వెంటనే విడుదల చేయాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఇమ్రాన్‌తో న్యాయవాదులు భేటీ అయ్యారు. జైల్లో నిద్రపోనివ్వలేదని, మరుగు వసతి, మంచం లేని ఒక గదిలో ఉంచారని ఇమ్రాన్ తమకు తెలిపినట్లు వారు చెప్పారు. మూత్రవిసర్జనకు కూడా అనుమతించడం లేదని, చిత్రహింసలు పెట్టి నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే పదార్థాలు, ఇంజెక్షనున్న ఇచ్చారని ఇమ్రాన్ వాపోయినట్లు న్యాయవాదులు తెలిపారు. అరెస్టు అనంతరం ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకెళ్లి ఆహారమైనా ఇవ్వలేదని ఆరోపించారు.



అల్ ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపి, రెండువారాల రక్షణాత్మక బెయిల్ మంజూరు చేసింది. ఖాన్ ఈ నెల 9న అరెస్టవ్వ అరెస్టు అయిన తర్వాత దాఖలైన ఏ కేసులోనూ ఆయన్ని ఈ నెల 17 వరకు అరెస్టు చేయవద్దని, కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఇదే కోర్టులో మరో ధర్మాసనం ఇంకో పిటిషన్‌పై ఆదేశించింది. ఒక హత్య కేసులో ఖాన్‌కు ఇచ్చిన మెయిల్‌ను ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు మూడో ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఒకేరోజు వేర్వేరు కేసుల్లో ఇమ్రాన్‌ను తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. సుప్రీంకోర్టు రక్షణలో ఖాన్‌ను ఉంచి, తదుపరి విచారణ కోసం హైకోర్టులో హాజరుపరచారలని, అక్కడి ఆదేశాలకు కట్టుబడి ఉండాలని పాక్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించడంతో భారీ భద్రత మధ్య ఆయన్ని పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఖాన్ అనుకూల న్యాయవాది ఒకరు నినాదాలు చేయడంతో ఇద్దరు న్యాయమూర్తులు కొద్దిసేపు కోర్టురూం నుంచి బయటకు వెళ్లిపోయారు. తమ క్లయింట్‌పై ఉన్న అన్ని కేసులను ఒకచోటకు చేర్చి, వాటిలోని వివరాలేమిటో తెలిపేలా ఆదేశించాలని ఖాన్ న్యాయవాదులు కోరారు. విచారణ ముగిశాక పిటిఐ అధినేత విలేకరులతో తనను అరెస్టు చేసి జైలుకు తీసుకువెళ్లాకే వారెంటు చూపించారని, ఇది ఆటవిక న్యాయమని అన్నారు. కోర్టు వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. బెయిల్ మంజూరైన తర్వాత కూడా రాత్రి పొద్దుపోయేవరకు కోర్టులోనే ఇమ్రాన్ ఉన్నారు. తనను బలవంతంగా అక్కడ ఉంచారని, మళ్లీ ఏదో చేయాలనే దురుద్దేశం దాని వెనుక ఉందని వీడియో సందేశం వెలువరించారు. చివరకు పోలీసు ఉన్నతాధికారి వాహనంలో తన భద్రత సిబ్బందితో కలిసి అక్కడినుంచి వెళ్లారు. పాకిస్థాన్‌లో న్యాయం చచ్చిపోయిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్య చేశారు. ఇమ్రాన్‌కు బెయిల్ ఇవ్వడం ద్వారా పాక్ సుప్రీం కోర్టు ద్వంద్వ ప్రమాణాలను చాటుకుందని కేబినెట్ సమావేశంలో విమర్శించారు.

## ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 68.74 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, మే 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.74 లక్షల మంది చనిపోయారు. మరో 39,005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06 కోట్లకుపైగా ఉంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.91 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6306 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మో 8,16,388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాలపరంగాచూస్తే ఇప్పటివరకూ 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,750 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,189 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1220, మృతులు 11

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,79,402

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1220 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,79,402కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,31,137మంది కోలుకోగా 18, 009 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,767చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,217కి చేరగా, 80,18,643మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,879కి చేరింది.అందులో 68,26,393మంది కోలుకున్నారు. 71,893 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,679కి చేరింది. అందులో 40,46,970మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

## కుమారస్వామి తనయుడి పరాజయం

### - తల్లి త్యాగం వృథా

**బళ్లారి, మే 13 :** కర్నాటక ఎన్నికల్లో ఈసారి ఓటర్లు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఇచ్చేందుకు వీలుగా ఓటర్లు ఏకతాటిపై నిలిచారు. మరో సారి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న ప్రయత్నించిన బిజెపి చుక్కలు చూపించగా, తక్కువ సీట్లు సాధించినా కింగ్‌మేకర్‌గా మారాలని, కలిసివస్తే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని కలలు కన్న జెడిఎస్‌కు షాక్ ఇచ్చారు. కుమారస్వామి కుమారుడు నిఃల్ కుమారస్వామికి పట్టం కట్టాలని అతని తల్లి అనిత కుమారస్వామి చేసిన త్యాగం కూడా వృథాగా మారింది. గత ఎన్నికల్లో జెడిఎస్ అధినేత కుమారస్వామి తక్కువ సీట్లు సాధించినా, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపీలకు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చక్రం తిప్పారు. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని భావించారు. అయితే అనూహ్య పరాజయాన్ని మూటకటుకున్నారు. ఎన్నికల్లో కుమారస్వామి విజయం సాధించినా అతని తనయుడు నిఃల్ మాత్రం పరాజయం పాలయ్యాడు. ఈ ఎన్నికల్లో నిఃల్ రామనగర నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానానికి అతని తల్లి అనిత కుమారస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి తన తనయుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న కోరికతో తన స్థానాన్ని త్యాగం చేసి కుమారుడికి బిఫారం అందించారు. నిఃల్‌పై కాంగ్రెస్ నుంచి ఇక్బాల్ హుస్సేన్, బిజెపి నుంచి గౌతమ్ గౌడ పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ ఈ స్థానం నుంచి గెలుపొందారు. అయితే నిఃల్ గతంలో లోక్‌సభ ఎన్నికల్లో మాండ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అప్పట్లో ఆయనపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుమలత విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కుమారస్వామి చన్నపట్నం, రామనగర స్థానాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు.

దీనితో రామనగర నియోజకవర్గానికి రాజీనామా చేసి తన భార్య అనితను అభ్యర్థిగా బరిలో దింపి గెలిపించు కున్నారు. ప్రస్తుతం ఈస్థానం కుమారుడు నిఃల్‌కు ఇవ్వగా ఆయన విజయం సాధించలేకపోయారు.

## రాహుల్ యాత్ర చేసిన 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు



**బెంగళూరు, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపులో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కీలక పాత్ర పోషించింది. రాహుల్ పర్యటించిన జిల్లాల్లో పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 51 నియోజకవర్గాల్లో రాహుల్ యాత్ర చేయగా 36 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర చామరాజనగర్ జిల్లా నుంచి కర్ణాటకలోకి ప్రవేశించింది. తర్వాత మైసూర్, మాండ్య, తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, రాయచూరు జిల్లాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ ఏడు జిల్లాల్లో మొత్తం 51 నియోజకవర్గాలు ఉన్నాయి. చామరాజనగర్‌లోని 4 నియోజకవర్గాల్లో 3, మైసూర్‌లోని 11 నియోజకవర్గాల్లో 8, మాండ్యలోని 7 నియోజకవర్గాల్లో 5, తుమకూరులోని 11 సీట్లలో 6, చిత్రదుర్గలోని 6 నియోజకవర్గాల్లో 5, బళ్లారిలో 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. రాయచూర్‌లోని ఏడింటిలో కాంగ్రెస్ 4 గెలుచుకుంది.

# ఒకేఒక్క రోజు ప్రచారం : లక్ష పైచిలుకు మెజారిటీ

### - సత్తా చాటిన డికె శివకుమార్




**బళ్లారి, మే 13 :** డికె శివకుమార్ పేరు కర్నాటక రాజకీయాల్లో అత్యంత ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. రాష్ట్రంలోని పార్టీ అభ్యర్థుల లోనే అత్యంత ధనవంతుడైన శివ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, కాంగ్రెస్‌కు చిక్కులు వచ్చినా ఆదుకోవడానికి శివకుమార్ ముందుంటారు. ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డికె క్యాంపు రాజకీయాలు నిర్వహించడంలో ఆయనకు ఎవ్వరూ సాటిరారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సుమారు ఏడాది ముందు నుంచే డికె రాజకీయ ఎత్తుగడల్లో, వ్యూహాల్లో బిజీబిజీగా కాలం గడిపారు. రాష్ట్రం మొత్తం పర్యటిస్తూ ఎన్నికల్లో విజయం కోసం అహర్నిషలూ శ్రమించారు. అయితే ఆయన తన స్వంత నియోజకవర్గమైన కనకపురలో మాత్రం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం లేకుండా పోయింది. అనేక మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి విజయం కోసం ఆయా నియోజకవర్గాల్లో కాళ్లకు బలపం కట్టుకుని మరీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో ఆయన నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు సమయం సరిపోలేదు. దీనితో కేవలం ఒకే ఒక్క రోజు కనకపురలో పర్యటించి ఓటర్లను, నేతలను కలిసారు. తాను రాష్ట్ర పార్టీ బాధ్యతలు చూస్తున్నందున మరోసారి కలవడానికి కాని, అన్ని ప్రాంతాలు పర్యటించడానికి గాని అవకాశం కలగడం లేదని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన ప్రచారం చేయకపోయినా ఓటర్లు ఆయనకు అండగా నిలిచారు. రాష్ట్రంలో పార్టీ తరపున కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న డికెను ఓడించాలని ముందు నుంచీ బిజెపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చింది. కనకపుర బిజెపి అభ్యర్థిగా అశోక్ పోటీ చేశారు.

ఆయన నియోజకవర్గంలోనే ఉండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయినా ఫలితం దక్కలేదు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో డికె తన సత్తా చాటుతూ వచ్చారు. ఏకంగా లక్షకుపై ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తన నియోజకవర్గంలో తనకు ఏమేరకు పట్టు ఉందో నిరూపించారు.



## పంజాబ్, యూపి, ఒడిశాలో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు

**న్యూఢిల్లీ, మే 13:** ఇటీవల పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు కొద్దిసేపటి కిందట వెలువడ్డాయి. పంజాబ్‌లోని జలంధర్ పార్లమెంట్ నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికలోన్ల ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సుశీల్ కుమార్ రింకూ విజయం సాధించారు. కాంగ్రెస్ ఎంపి సంతోష్ సింగ్ మరణంతో జలంధర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిపారు. ఒడిశాలోని జార్సుగూడ అసెంబ్లీ నియోకవర్గం ఉప ఎన్నికల్లో బిజెడి విజయం సాధించింది. బిజెడి అభ్యర్థి దీపాలీ దాస్ గెలిచారు. ఇక్కడ సిట్టింగ్ స్థానాన్ని బిజూ జనతాదళ్ నిలబెట్టుకుంది. ఇక, ఉత్తరప్రదేశ్‌లో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక నిర్వహించగా రెండు చోట్ల అప్నాదళ్‌నే విజయం వరించింది. యుపిలో సువార్, ఛన్బే అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిపారు. సువార్‌లో అహ్మద్ అన్సారీ నెగ్గారు. సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత అజామ్‌ఖాన్ తనయుడు అబ్దుల్లా అజామ్ ఖాన్‌కు కోర్టు 15 ఏళ్ల నాటి కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో సువార్‌లో ఉప ఎన్నిక నిర్వహించారు. ఛన్బే నియోజకవర్గంలో రింకీ కోలే గెలిచారు. యుపిలో అప్నాదళ్ అధికార బబిజెపికి భాగస్వామిగా ఉంది.

## నియోజకవర్గంలో అడుగుపెట్టకపోయినా గెలుపు వరించింది

### - ధార్వాడ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి అదృష్టం

**బళ్లారి, మే 13 :** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే నెలల తరబడి ప్రచారం చేయడమే కాకుండా పోలింగ్‌కు ముందు రేయింబవళ్లు చమటోడ్చినా గెలుపు అవకాశాలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం నామినేషన్ వేయడానికి కూడా వెళ్లకుండా, ప్రచారం చేయకుండా కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏకంగా 18 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. కర్నాటకలోని ధార్వాడ రూరల్ నియోజకవర్గంలో వినయ్ కులకర్ణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి మంత్రిగాను ఆయన అక్కడి ప్రజలకు సేవలందించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కులకర్ణికి అనేక సమస్యలు చుట్టుముట్టాయి. ఒక హత్యకేసులో ఆరోపణలు ఉండటంతో కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆయన కనీసం నామినేషన్ వేసే సమయంలో కూడా ప్రత్యక్షంగా హాజరు కావడానికి వీలులేకుండా పోయింది. ఆయన తరపున బంధువులు, కార్యకర్తలు హాజరై నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ధార్వాడ జిల్లా కలెక్టర్ యోగీష్ గౌడ హత్య కేసులో ఆరోపణలు ఆయనను ధార్వాడ జిల్లాలోకి ప్రవేశించకూడదని కోర్టు నిషేధాజ్ఞలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీనితో ఆయన ప్రత్యక్షంగా ఓటర్లను కలిసే అవకాశం కోల్పోయారు. ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కి ఈ అంశం సానుకూలంగా మారడంతో ఆయన పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకునే అవకాశం కలిగింది. దేశాయ్‌ని గెలిపించాలని బిజెపీ అగ్రనేతలు ఈ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. సిఎం బసవరాజ్ బొమ్మై, నటుడు సుదీప్, బిజెపి పారర్లమెంటరీ బోర్డు సభ్యుడు, సీనియర్ నేత యడియూరప్ప, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే బవసగౌడ పాటిల్ వంటి నేతలు పర్యటించారు. దీనితో కులకర్ణి విజయావకాశాలపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కోర్టు ఉత్తర్వుల కారణంగా కులకర్ణి జిల్లాలోకి అడుగుపెట్టే అవకాశం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థిగా బరిలో ఉన్న కులకర్ణి సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేరవయ్యేందుకు ప్రయత్నించారు. వీడియోలు, ఆడియోల ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. కోర్టు ఉత్తర్వుల కారణంగా తాను ప్రత్యక్షంగా మీ ముందుకు రాలేకపోతున్నానని విన్నవించుకుంచుకున్నారు. దీనితో ఆయన పట్ల ఓటర్లు సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున కులకర్ణి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. అయితే అనూహ్యంగా విజయం కులకర్ణికి వరించింది. ప్రత్యర్థిపై భారీ విజయాన్ని సాధించారు. బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కు 70 వేల 546 ఓట్లు రాగా, కులకర్ణికి ఏకంగా 88 వేల 660 ఓట్లు పోలయ్యాయి. దీనితో సుమారు 18 వేల 114 ఓట్ల మెజారిటీతో కులకర్ని విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.



## గాజాలో మళ్లీ మొదలైన దాడులు

**గాజాసిటీ, మే 13:** ఇజ్రాయెల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఘర్షణలు ఆగడంలేదు. శుక్రవారం పాలస్తీనా మిలిటెంట్లు జెరూసలేంపైకి రాకెట్లు ప్రయోగించారు. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గాజాస్ట్రిప్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఇందులో ఇద్దరు పాలస్తీనావాసులు చని పోయారని స్థానిక అధికారులు తెలిపారు. ఒక అపార్ట్‌మెంట్‌లోని ఏడో అంతస్థు మంటల్లో చిక్కుకుందని పేర్కొన్నారు. గాజాస్ట్రిప్‌లోని ఇజ్రాయెల్ బలగాలకూ..ఇస్లామిక్ జిహాదీలకు మధ్య మంగళవారం ఘర్షణలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. శుక్రవారం గాజా నుంచి జెరూసలేం దిశగా జిహాదీలు రాకెట్లను ప్రయోగించిన ఘటనలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా వెల్లడి కాలేదు. ఒక రాకెట్ ఇజ్రాయెల్ ఆధీనంలోని బాత్ అయిన్ సెటిల్‌మెంట్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో పడింది.

## ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు అప్పాజీ


**దావణగేరే, మే 13:** కాంగ్రెస్ కురువృద్ధుడు 92 ఏళ్ల శివశంకరప్పఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలిచారు. 92ఏళ్లవ్యక్తికి టికెట్ ఇస్తే గెలిచి ఆయనేంచేస్తాడని పార్టీలోనే ఆయనకు టికెట్ ఇచ్చినపుడు గుసగుసలు వినిపించాయి. అయితే టికెట్‌సాధించి దావణగేరే దక్షిణ నియోజకవర్గంనుంచి సుమారు 28 వేల ఓట్ల మెజారిటతో గెలుపొంది చరిత్ర సృష్టించారు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకరప్ప.తనకు టికెట్ ఇవ్వడంపై వ్యాఖ్యలుచేసిన వారికి ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నేను రేసుగుర్రాన్ని అని అందుకే కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చిందని,భారీ మెజార్టీతోగెలుస్తానని చెప్పారు. మాటల్లోనే కాదు చేతల్లోనూ చూపించారు. సుమారు 28 వేల ఓట్లమఎజార్టీతో ఆయన గెలుపొందారు. కర్ణాటక ఎన్నికల చరిత్రలోనే కురువృద్ధునిగా బరిలోకి దిగిన శంకరప్ప(అప్పాజీ)మరోసారి గెలిచి తన సత్తాచూపించారు.



శివశంకరప్పకు 84,298 ఓట్లురాగా ఆయన సమీప బిజెపి అభ్యర్థి అజయ్‌కుమార్‌కు 56,410 ఓట్లు వచ్చాయి. శామనూరు శివశంకరప్ప 1994లో రాజకీయాల్లోకివచ్చారు. అదే ఏడాది దావణగెరె నియోజకవర్గంనుంచి తొలిసారి గెలిచారు. 1999లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచైసిన ఆయన 2004లో మరోసారి దావణగేరేనుంచి పోటీచేసి గెలిచారు. 2008నుంచి దావణగెరె దక్షిణ నియోజకవర్గంనుంచి పోటీలో ఉన్నారు. 2న013,2018, 2023లో వరుసగా గెలిచి మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. ఈ ఎన్నికల్లో శివశంకరప్పకు పోటీగా అజయ్‌కుమార్‌ను బిజెపి నిలిపింది. నియోజకవర్గంలోమెజార్టీ ఓటర్లు ముస్లింలతో అజయ్‌కు మంచి సంబంధాలున్నాయి. బిజెపి విజయం ఖాయం అనుకున్నారు. కానీ నియోజకవర్గ ఓటర్లు అప్పాజీ అని పిలుచుకునే శివశంకరప్పకే మళ్లీ పట్టంకట్టారు.

## సిద్ధరామయ్యవైపే అధిష్ఠానం మొగ్గు?

**బెంగళూర్, మే 13:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టనుండగా..ముఖ్యమంత్రి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. సిఎం పదవి



కోసం మాజీముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్ మధ్య పోటీ నెలకొన్నదన్న వార్తల నేపథ్యంలో ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యవైపే మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్యను ప్రజాదరణ ఉన్న నేతగా ఆ రాష్ట్రంలోని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వెనకబడిన కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా సిఎం పదవికి సిద్ధరామయ్యనే ఎంపిక చేయాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. 2024 లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి ఓబీసి వర్గాల్లో ఆదరణను పెంచుకునేందుకు సిద్ధరామయ్యనే ఎంపిక చేస్తారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, కర్నాటకలో పార్టీని విజయతీరాలకు చేర్చడంలో డికె శివకుమార్ కీలక పాత్ర పోషించారన్న టాక్ కూడా ఉంది. ట్రబుల్ షూటర్‌గా కూడా కాంగ్రెస్ శ్రేణుల్లో డికెకు పేరుంది. పార్టీకి నిధులు సమకూర్చడంలోనూ డికెదే కీలక పాత్రగా చెబుతున్నారు. అంతేగాక కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి దాడులను ఎదుర్కొని నిలిచిన నేతగా కూడా డికె పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో సానుభూతి ఉంది. దాంతో, సిఎం పదవికి ఎవరిని నిర్ణయిస్తారనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితేనన్నది గమనార్హం.

## టైటిల్ 42 ఎత్తివేత.. అమెరికా సరిహద్దుల్లో జనం జాతర

**వాషింగ్టన్, మే13:** అమెరికాలో ఆశ్రయం కోరేవారిపై టైటిల్ 42 పేరుతో ఇప్పటివరకు కొనసాగిన ఆంక్షలు ముగిశాయి. దీని స్థానంలో కొత్త శరణార్థి విధానాన్ని అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతో పాటు ఇతర దేశాల నుంచి అమెరికాకు శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతోపాటు ఇతర దేశాల నుంచి



అమెరికా శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలో కొవిడ్ 19 విజృంభణ సమయంలో శరణార్థులపై టైటిల్ 42 పేరుతో అమెరికా విధించిన ఆంక్షల గడువు మే 11తో ముగిసింది. దీని స్థానంలో బైడెన్ ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావడంతో అమెరికా సరిహద్దుకు భారీ సంఖ్యలో వలసదారులు తరలివస్తున్నారు. కరోనావేళ అత్యవసర ఆరోగ్య పరిస్థితిలో అమెరికా ప్రభుత్వం టైటిల్ 24 నిబంధనను తీసుకొచ్చింది. 2020 మార్చి నెలలో ట్రంప్ ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం ప్రకారం అమెరికా మెక్సికో సరిహద్దుకు వచ్చే వలసదారులను తిరిగి వెనక్కి పంపించడంతోపాటు శరణుకోరడాన్ని తిరస్కరించవచ్చు. ఇది అమల్లోకి వచ్చినప్పటి నుంచి సుమారు 28 లక్షల మంది వలసదారులను తిరస్కరించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే శరణార్థులను నిలువరించినప్పటికీ చట్టపరమైన చర్యలు లేకపోవడం వచ్చినవారే మళ్లీ మళ్లీ వచ్చేందుకు కారణమయింది. జోబైడెన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైటిల్ 42ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. కొవిడ్ ఆంక్షలు సైతం సడలించిన నేపథ్యంలో దీని స్థానంలో కొత్త నియమాలు తీసుకువస్తామని ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు మాత్రం పాత విధానాన్నే కొనసాగించాలని కోరాయి. అయినప్పటికీ బైడెన్ ప్రభుత్వం కొత్త విధానానికే కట్టుబడడంతో టైటిల్ 42 గడువు మే 11తో ముగిసింది. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా అమెరికాకు వచ్చి శరణుకోరవచ్చు. ఇలా వచ్చేవారంతా ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి వచ్చేవారిని అమెరికా, మెక్సికో సరిహద్దులో పరీక్షిస్తారు. జాతి, మతం తదితర కారణాలతో స్వదేశంలో వేధింపుల భయం ఉందని చెప్పి ఆశ్రయం కోరేవారిని సరిహద్దులోనే ఇంటర్వ్యూ చేసి వారి అర్హతను తేల్చుతారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా సరిహద్దు దాటి ప్రవేశిస్తే మాత్రం అయిదేళ్లపాటు తిరిగి రానివ్వరు. అలా వచ్చినవవారు క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గతంలో వలసదారులు అక్రమంగా ప్రవేశించి శరణు కోరితే పరిశీలించి అనుమతి ఇచ్చేవారు.

## మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు తప్పని ఓటమి

## పార్టీ మారినా ఆదరించని ఓటర్లు

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేస్తే ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు మాత్రం ఓటమి ఎదురయింది. హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన షెట్టార్‌బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినకాయ్‌చేతిలో 30 వేల ఓట్లతో ఓటమి చవిచూసారు. ఎన్నికలకు ముందు బిజెపి ఆయనకుటికెట్‌నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోచేరి హుబ్బలిస్థానంనుంచి పోటీచేసారు.



ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన షెట్టార్ సిఎంగా కూడా పనిచేసారు. ఎన్నికల సమయంలో ముందునుంచి షెట్టార్‌పేరు నలుగురతూనే వచ్చింది. ఎఐసిసి అద్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ షెట్టార్‌కాంగ్రెస్‌లోకి రావడం పార్టీకి మరింత శక్తినిచ్చిందని, భారీ మెజార్టీ సాధించి తీరుతామని క్రటించారు. అయితే బిజెపి మాత్రం షెట్టార్‌కు ఓటమి తప్పదని ముందునుంచీ చెపుతూనే వచ్చింది. మాజీ సిఎం యెడియూరప్ప మాట్లాడుతూ షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని పేర్కొన్నారు. మేం ఆయనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి కేంద్ర మంత్రిగాచ ూడాలనుకున్నామని, అమిత్‌షా కూడా షెట్టార్‌తో మాట్లాడారన్నారు. అయితే జగదీశ్ పార్టీని వీడి తప్పుచేసారని ప్రతి నిమిషం ఆయనకు చిత్తశుద్ధితో మద్దతిచ్చామని యెడియూరప్ప చెప్పారు.

# భారతదేశానికి తెలంగాణ మోడల్ కావాలి




**లండన్‌లో జరిగిన ఐడియాస్ ఫర్ ఇండియా సదస్సులో తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై వివరణ**

**ఇపిజి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్ మే 13, ప్రభాతవార్త:** వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో ఐదు విప్లవాలను సాధించడంతోనే అనతికాలంలోనే తెలంగాణ ప్రగతి సాధ్యమైందని పురపాలక, ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. తెలంగాణ మోడల్‌ను అనుసరిస్తే ఇండియాకు తిరుగు ఉండదన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇంగ్లాడులో పర్యటిస్తున్న మంత్రి కెటిఆర్, లండన్‌లో జరిగిన ఐడియాస్ ఫర్ ఇండియా సదస్సులో పాల్గొని తొమ్మిదేళ్ల తెలంగాణ విజయగాథను ఉద్వేగభరితంగా వివరించారు. ఉపాధి కల్పన, ఔత్సాహిక పారిశ్రామిక రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తయారుచేసినప్పుడే మనదేశ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. భారతదేశానికి అనే సహజ అనుకూలతలు ఉన్నాయన్నారు. దేశంలో సమృద్ధిగా సహజవనరులు, ఖనిజాలతోపాటు తగినంత కరెంటను ఉత్పత్తి చేయడానికి అవసరమైన వనరులు ఉన్నాయి. దేశంలో ఉన్న నదులు, సదస్సులు, నీటి వనరులతో వ్యవసాయ భూములకు కావాల్సినంత సాగు నీరు ఇవ్వడంతోపాటు ప్రజలందరికి తాగునీరు, పారిశ్రామిక రంగానికి నీళ్ల సరఫరా చేయవచ్చు. వీటన్నింటికంటే ముఖ్యంగా సాటిలేని మానవ వనరులు మనదేశంలో ఉన్నాయన్నారు.

మానవజాతి చరిత్రలో ఇప్పటివరకు ఏ దేశంలో లభించని గొప్ప అవకాశం మన దేశానికి మాత్రమే దొరికిందన్నారు. దేశ జనాభాలో 67శాతం మంది పనిచేసే వయస్సు వారే అన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే సరైన ప్రణాళికలు, సమర్థవంతమైన కార్యాచరణను అమలుచేస్తే 30 సంవత్సరాల్లో చైనా సాధించిన ప్రగతిని 20 సంవత్సరాల్లో ఇండియా సాధిస్తుందన్నారు. అయితే దానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీలకు హైదరాబాద్ నిలయం అన్నారు. వినూత్న ఆవిష్కరణలకు కేంద్రం అన్నారు. మేమే ప్రపంచంలోనే అతి పెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్‌తోపాటు భారతదేశపు అతిపెద్ద నమూన కేంద్ర టి వర్క్స్, భారతదేశపు మొట్టమొదటి మహిళా పారిశ్రామికవేత్త ఇంక్యుబేటర్ వీ హబ్, గ్రామీణ ఆవిష్కర్తలకు సహాయం చేయడానికి టిఎస్ఐసి, యువతకు దిశానిర్దేశం చేసే అతిపెద్ద శిక్షణా కేంద్రం టాస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నప్పటికీ పర్యావరణం పట్ల ఉన్న నిబద్ధతను మాత్రం కోల్పోలేదు. మానవచరిత్రలో అతిపెద్ద హరిత కార్యక్రమాలలో ఒకటైన హరితహారం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 24 బిలియన్ మొక్కలు నాటామని అన్నారు. ఒక రాష్ట్రంగా, మేము భారతదేశంలో అత్యధిక గ్రీవ్‌కవర్ వృద్ధిని ఏడు శాతం సాధించామన్నారు. తెలంగాణ మోడల్‌కు సమయం వచ్చిందని ఫ్రెంచ్ రచయిత విక్టర్ హ్యూగో కోటేషన్ ప్రస్తావించారు. తెలంగాణ మాదిరిగానే భారతదేశంలోని వ్యవస్థాగత సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. నూతనోత్సహంతో కూడిన భవిష్యత్తుపై సృష్టిస్తూ, నాలుగో పారిశ్రామిక విప్లవంతో భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతూనే రైతు, యువతపై దృష్టి సారించలన్నారు. సరైన ప్రణాళిక, అంకితభావంతో పనిచేస్తే వచ్చే 20 సంవత్సరాల్లో భారతదేశం తలసరి ఆదాయాన్ని ఆరు నుంచి ఎనిమిది రెట్లు పెంచవచ్చునన్నారు. ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా ఇండియా అవతరించేరోజు ఎంతో దూరంలో లేదన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

## దేశంలో బిజెపి శకం ముగిసినట్టే

### సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క

**కొందుర్గు, మే 13, ప్రభాతవార్త:** దేశంలో భారతీయ జనతా పార్టీ శకం ముగిసిందని వచ్చే ఎన్నికల్లో విజయాలు కాంగ్రెస్ పరంగానే ఉంటాయని తెలంగాణలో కూడ కాంగ్రెస్ విజయం సాధిస్తుందని సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ 58వ రోజులో భాగంగా మండలంలోని రేగడి చిల్కమర్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కర్ణాటకలో మొదలైన విజయయాత్ర తెలంగాణ ఛత్తీస్‌గడ్, రాజస్థాన్, నుండి ఢిల్లీ చేరుకుని ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని అన్నారు. కర్ణాటక ప్రజలు ఇచ్చిన తీర్పు అద్భుతమన్నారు. బిజెపికు గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నర్సింహా, జితేందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మల్లేష్‌గౌడ్, నాయినోనిపల్లి చంద్రశేఖర్, రాంచద్రయ్య, రాయికంటి రామస్వామి, బోరిగ నరేందర్, రవి, గోవర్ధన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరాలని జెపిఎస్‌లకు డెడ్‌లైన్‌లు అప్రజాస్వామికం

### వారి న్యాయబద్ధ డిమాండ్లను పరిష్కరించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే విధుల్లోకి చేరాలని డెడ్‌లైన్ విధించడం అప్రజాస్వామికమని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత నెల 28 నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తు న్నారని .. వారి సమస్యలను పరిష్కరించకపోగా.. శనివారం మధ్యాహ్నం 12 గంటల లోపు విధుల్లో చేరకపోతే వారిని తొలగించి.. వారిస్థానంలో కొత్తవారిని నియమించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం దారుణమన్నారు. సమ్మె చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. దానిని కాలరాయడం నిరంకుశత్వమన్నారు.

ప్రభుత్వం వెంటనే జేపీఎస్‌లను చర్చలకు పిలిచి సమస్య పరిష్కారానికి పూనుకోవాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8వేలకుపైగా జేపీఎస్‌లు, 1000 మంది వరకు ఓపీఎస్‌లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారి ప్రొబేషనరీ పీరియడ్ 2023 ఏప్రిల్ 11తో ముగిసిందని గుర్తు చేశారు. ప్రొబేషనరీ పూర్తయినప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడంతో వారు సమ్మెకు దిగారని తమ్మినేని గుర్తు చేశారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రోత్సాహానికే 'సిఎం కప్-2023'

- లోగో, మస్కట్‌లను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్




సిఎం కప్ లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, శాట్స్ ఓఎస్‌డి లక్ష్మీ, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్‌యాదవ్

**హైదరాబాద్ మే 13, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎంకప్ 2023ను నిర్వహిస్తున్నామని క్రీడలశాఖమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం బేగంపేట్ టూరిజంప్లాజాలో జరిగిన కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్‌తో కలిసి సిఎంకప్ 2023 లోగో, మస్కట్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సిఎంకప్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈక్రీడలను గ్రామం, మండలం, జిల్లా ,రాష్ట్ర స్థాయిల్లో జరగనున్నాయని ఈపోటీల నిర్వాహణకు సిఎం కెసిఆర్ 3కోట్ల 60లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15నుంచి 17వరకు మండలస్థాయిలో , 22నుంచి 24వరకు జిల్లా స్థాయిలో ,28 నుంచి 31దరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపోటీలను విజయవంతం చేయడానికి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాల అసోసియేషన్ల ,తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఉన్నతాధికారులు ఔకీలకభూమిక పోషించాలని మంత్రి ఆదేశించారు. నిర్వహణలో నిర్లక్ష్యం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపోటీల్లో 18 క్రీడాంశాలు ఉండగా అందులో 15క్రీడలు ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన క్రీడలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో శాట్స్ ఓఎస్‌డి డాక్టర్ కే.లక్ష్మీ, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్‌యాదవ్, జాతీయ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌రావు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు,కోచ్‌లు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి సినీ నిర్మాత బండ్ల గణేష్

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ మరోసారి రాజకీయాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. కుటుంబ బాధ్యతల కారణంగా రాజకీయల నుండి తప్పుకుంటున్నట్లు గత ఏడాది అక్టోబరు నెలలో ప్రకటించారు. వివిధ సందర్భాల్లో రాజకీయాల్లోకి వచ్చే ప్రసక్తి లేదని చెప్పిన గణేశ్ మరోసారి రాజకీయ రంగ ప్రవేశం చేసుందుకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఈ మేరకు రాజకీయాల్లోకి రానున్నట్లు ట్విట్టర్‌లో వరసగా పోస్టులు పెడుతూ పేర్కొన్నారు. ముందుగా తన రాజకీయ భవిష్యత్‌పై త్వరలో ఒక నిర్ణయం తీసు కుంటామని ట్వీట్ చేశారు. తదుపరి కాసేపటికే నీతి, నిజాయితీగా, నిబద్ధతగా, ధైర్యం, పౌరుషంగా, పొగరుగా రాజకీయాలు చేస్తానని పొలిటికల్ ఎంట్రీపై స్పష్టత ఇచ్చారు. రాజకీయాలంటే నిజాయితీ, రాజకీయాలంటూ నీతి, రాజకీయాలంటే కష్టం, రాజకీయాలంటే పౌరుషం, రాజకీయాలంటే శ్రమ, రాజకీయాలంటే పోరాటం ఇవన్నీ ఉంటేనే రాజకీయాల్లోకి చేరాలని, అందుకే వస్తున్నా నంటూ మరో ట్విట్‌లో పేర్కొన్నారు. అయితే ఏ పార్టీలో చేరతానే విషయం మాత్రం వెల్లడించ లేదు.

## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ విత్తనాలు పట్టుపడ్డాయి. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలోని బూర్గడలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. రెబ్బన మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన దుర్గం రవి ఆసిఫా బాద్‌లోని వివిధ గ్రామాల్లో అమ్మకానికి గ్లైసిల్ బీటీ-3 పేరుతో నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తుండగా వాటిని పట్టుకున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -28

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 28 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,031పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4234మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,59,798మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,756 మంది కోలుకోగా (99.49శాతం) శనివారం 31 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 164కు చేరింది. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 12 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

### ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో

## తెలంగాణ కానిస్టేబుల్‌కు రెండు పతకాలు



దక్షిణ కొరియాలో జరి గిన ఆసియా పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో రెండు పతకాలు సాధించిన వనపర్తి జిల్లా కానిస్టేబుల్ గోపాల్ నాయక్.

**హైదరాబాద్ మే 13, ప్రభాత వార్త:** దక్షిణ కొరియాలోని జియోల్ బక్‌లో జరిగిన ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ రెండు అంశాలలో పాల్గొని రెండు పతకాలు సాధించాడు. డిస్కస్ త్రో విభాగంలో బంగారు పతక ం సాధించిన గోపాల్ నాయక్, షాట్ ఫుట్‌లో రజత పతకం అందుకున్నాడు. 79 దేశాలు ఈ పోటీలో పాల్గొనగా ఇందులో భారత్ తరపున గోపాల్ నాయక్ సహా మరికొందరు పాల్గొన్నారు. కాగా ఆఫ్రో ఆసియా, పసిఫిక్ ప్రపంచ క్రీడల్లో భారత్ తరపున పాల్గొని రెండు పతకాలు సాధించిన కానిస్టేబుల్‌ను వనపర్తి జిల్లా పోలీసు అధి కారులతో పాటు డిజిపి కార్యాలయ అధికారులు అభినందించారు. కాగా గోపాల్ నాయక్ ఆదివారం నాడు హైదరాబాద్ రానున్నాడు.

## ఎడ్‌సెట్‌కు 31,725 మంది దరఖాస్తు

**18న మూడు సెషన్స్‌లో పరీక్ష నిర్వహణ**

**ఎపి, టిఎస్‌లో 51 కేంద్రాల్లో పరీక్ష**

**ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ**

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023 పరీక్షను ఈ నెల 18న నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌కు 31,725 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వారి కోసం తెలంగాణలో 49 పరీక్షా కేంద్రాలను.. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, విజయవాడలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షను ఈ నెల 18న మూడు సెషన్స్‌లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో 10,565 మంది పరీక్షకు హాజరు కానున్నారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు నిర్వహిస్తారు. సెకండ్ సెషన్‌కు 10,584 మంది హాజరవుతారు. ఇక మూడో సెషన్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారు. 3వ సెషన్‌కు 10,576 మంది హాజరు కానున్నట్టు కన్వీనర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతించనున్నట్టు తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోనికి అనుమతించబోమని స్పష్టంచేశారు. అభ్యర్థులు కొవిడ్-19 నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. విద్యార్థులు మాస్క్‌ధరించి రావాలన్నారు.

### కర్ణాటకలో బిజెపికి వ్యతిరేకంగా

## నిర్ణయాత్మక తీర్పు

### దుష్ట, అవినీతిపాలనకు చరమగీతం: సిపిఎం పొలిట్‌బ్యూరో

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటక ప్రజలు అధికార బీజేపీకి వ్యతిరేకంగా నిర్ణయాత్మక తీర్పును ఇచ్చారని సీపీఐఎం పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. కర్ణాటక ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని సీపీఎం పొలిట్‌బ్యూరో శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కర్ణాటకలోని బీజేపీ దుష్ట, అవినీతి పాలనకు చరమగీతం పాడారని పేర్కొంది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని సీపీఎం తెలిపింది. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీకి సీపీఎం పొలిట్ బ్యూరో శుభాకాంక్షలు తెలిపింది. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన తీర్పునిచ్చిన కర్ణాటక ప్రజలకు సీపీఎం పొలిట్‌బ్యూరో అభినందనలు తెలిపింది.

## కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణపై ప్రభావం చూపవు

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుని కాంగ్రెస్ పార్టీకి మంత్రి అభినందనలు తెలిపారు. ది కేరళ స్టోరీ కర్ణాటక ఓటర్లపై ప్రభావం చూపిం చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అదే మాది రిగా కర్ణాటక ఫలితాలు తెలంగాణపై ఎలాంటి ప్రభావాన్ని చూపించ బోవన్నారు. నీచమైన, విభజన రాజకీయాలను తిరస్కరించిన కర్ణాటక ప్రజలకు నా కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పన విషయంలో హైదరాబాద్, బెంగళూరు నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. అది దేశానికి మంచి చేసేలా ఉండాలి. కర్ణాటక కొత్త ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు.

## 31న సిఎం కెసిఆర్‌చే బ్రాహ్మణ పరిషత్ భవనం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** ప్రార్థనా మందిరాల్లోనే శాంతి నెలకొని ఉంటుందని, దేవాలయాలు సర్వజనులకు సాంత్వన చేకూర్చే కమ్యూనిటీ సెంటర్లు అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పునరుద్ఘాటించారు. పూజారులు, పండితోత్తములు అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ తమ వాక్కులు దీవెనలతో సర్వజనహితం కోరుకుంటూ శాంతియుత సమాజం కోసం పాటుపడుతున్నారని సిఎం కొనియాడారు. హైదరాబాద్ నడిబొడ్డున గోపనపల్లిలో నిర్మించిన 'బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సదన్' అని భావితరాలకు శాంతిని భక్తిభావనలు పంచే ఆధ్యాత్మిక కేంద్రంగా, అన్ని వర్గాలకు అందుబాటులో వుండే కమ్యూనిటీ సెంటర్‌గా కొనసాగుతుందని సిఎం ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని 31న ప్రారంభించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన కార్యాచరణపై సచివాలయంలో శుక్రవారం సిఎం అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. పరిషత్ భవన ప్రారంభోత్సవం సందర్భంగా చండీయాగం, సుదర్శన యాగాలను నిర్వహించాలని బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కెవి రమణాచారికి సిఎం సూచించారు. ప్రారంభోత్సవానికి అన్నిరాష్ట్రాల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి అర్చకులను, ద్వాదశ జ్యోతిర్లింగాలుసహా దేశవ్యాప్తంగా ఉన్న కంచి కామకోటి తదితర పీఠాధిపతు లను, ప్రముఖ హిందూమత పెద్దలను, అన్ని రాష్ట్రాల బ్రాహ్మణ సంఘాల పెద్దలను, దేశవ్యాప్త బ్రాహ్మణ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వారి ప్రయాణానికి, బసకు ఏర్పాట్లు చూసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు.

కార్యక్రమానికి కావాల్సిన నిధులను విడుదల చేయాల్సిందిగా ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావును సిఎం ఆదేశించారు. బ్రాహ్మణ పరిషత్ భవన్ రాష్ట్రంలో దైవభక్తిని పెంపొందించే దిశగా ఆధ్యాత్మిక గ్రంధాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు వంటి సాహిత్యంతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. భక్తి, ఆధ్యాత్మిక భావజాల వ్యాప్తికి సంబంధించిన సమస్త సమాచార కేంద్రంగా, రిసోర్స్ సెంటర్‌గా బ్రాహ్మణ పరిషత్ భవనం కొనసాగాలని సిఎం అన్నారు.

## రైతులకు నెలాఖరున పిఎం కిసాన్ నిధులు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించిన పెట్టుబడి సాయాన్ని ఈ నెలాఖరు తర్వాత రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలియవచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ పథకం నిధులు ఇప్పటికే 13 విడతలుగా విడుదల చేయడం జరిగింది. ఈసారి 14వ విడత రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పథకం కింద రైతులకు ఏడాదిలో మూడు విడతల్లో 6 వేల రూపాయలు అందుతాయి.

సాధారణంగా ఆర్థిక సంవత్సరం మొదటి విడత ఏప్రిల్ నుండి జూల్ నెల మధ్య, రెండవది అగస్టు నుండి నవంబర్, మూడవ విడత డిసెంబరు నుండి మార్చి నెల మధ్య విడతకు 2,000 రూపాయల చొప్పున రైతులకు కేంద్రం పెట్టుబడి సాయాన్ని విడుదల చేస్తోంది. ఈ పథకం నిమిత్తం కేంద్రం ఏటా 75 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తోంది.

## మళ్లీ పెరుగుతున్న మిర్చి ధరలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులగా తెలంగాణలో తగ్గిన మిర్చి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. తేజ రకం మిర్చితోపాటు, ఏసీ మిర్చికి సైతం డిమాండ్ పెరుగుతోంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తేజ రకం సాధారణ మిర్చి క్వింటాలు 24 వేల రూపాయలు రేటు పలికింది. అలాగే కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన ఏసీ మిర్చిని 25,100 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా గత ఏడాది మిర్చి పంటకు ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది తెలంగాణలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేశారు. ధరలు ఊహించిన దాని కంటే అధికంగా ఉన్నప్పటికీ మిర్చి పంటకు మళ్లీ తెగుళ్ల వ్యాపించి దారుణంగా దెబ్బతీశాయి. దీంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎకరానికి సరాసరిన 30 క్వింటాళ్ల దిగుబడి లభించే మిర్చి ఈసారి సగం దిగుబడి తగ్గిపోయింది. అయినా మార్కె ట్‌లో మంచి గిరాకీ ఉండడంతో మొదట్లో క్వింటాలుకు 25 వేల రూపాయల వరకూ ధర లభించింది. దీంతో ఖర్చులన్నీ పోను ఎంతో కొంత మిగులుతుందని ఆశపడ్డ రైతులను దళారులు, వ్యాపారులు గండి కొడుతున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కోతకు వచ్చిన మిర్చికి క్వింటాలు 25 వేల రూపాయలు చెల్లించిన వ్యాపారులు తదుపరి సిండికేట్ అయి క్వింటాలకు 8 వేల రూపాయల చొప్పున ధర తగ్గించి వేశారు. మళ్లీ ఇప్పుడు మిర్చి ధరల్లో పెరుగుదల చోటు చేసుకో వడంతో రైతులు ఒకింత ఊపిరిపీల్చుకుంటున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

- రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే
- ఫలితాలపై నేతల హర్షం

**హైదరాబాద్ మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. కర్ణాటక ఫలి తాల నేపథ్యంలో ఆయన శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ కర్ణాటకలో కుమారస్వామికి మద్దతు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ప్రయత్నించిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజారిటీతో గెలుపొందిందన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ప్రభావితం చేస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలం గాణలో అధికారంలోకి వస్తుందన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ప్రభావితం చేస్తాయన్నారు. కర్ణాటక బిజెపికి చెంపపెట్టులా ఫలితాలు వచ్చాయన్నారు. కర్ణాటక మాదిరిగా తెలంగాణలో కూడా అసమర్ధత, అవినీతి నడుస్తుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ నేతలు ఇగోలను పక్కకు పెట్టాలన్నారు. మాణిక్‌రావుఠాక్రేతో మాట్లాడుకుని గ్యాప్ లేకుండా చూసుకోవా లన్నారు. 2024లో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని, తెలంగాణ ప్రజలు కాం గ్రెస్ పార్టీని నమ్ముతున్నారన్నారు. 2024లో 1980 చరిత్ర రిపీట్ అవుతుం దన్నారు. ప్రజలు కాంగ్రెస్ ఏం చేసింది, ఏం చేయబోతుందనేది గమనిస్తున్నారన్నారు. మాజీమంత్రి జానారెడ్డి మాట్లాడుతూ నియంతృత్వానికి, అహం కారానికి తీర్పు ఇచ్చారన్నారు. కర్ణాటక నేతల మధ్య గ్యాప్ ఉన్నా అందరూ కలిసి కట్టుగా పనిచేశారన్నారు. ఇలానే తెలంగాణలో కూడా పనిచేయాలి. కర్ణాటక మాదిరి తెలంగాణలో పంథాను కొనసాగించాలన్నారు. అన్నివర్గాల వాళ్ల మత తత్వానికి వ్యతిరేకంగా బిజెపి, బిఆర్ఎస్‌ని కూడా ఓడించాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు.

## కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశానికే మార్గదర్శకం

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రాముడు, హనుమంతుడు బీజేపీ రూపంలోనున్న చెదును కర్ణాటకలో క్షీణించిదని అన్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికల ఫలితాలు దక్షిణ భారతదేశానికే కాకుండా యావత్ భారత దేశానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. అత్యున్నత పదవిలో ఉండి మతాల పేరుతో ఓట్లు సంపాదించాలని దుర్బుద్ధితో దిగజారి మాట్లాడిన ప్రధానికి ఈ ఫలితాలు చెంప పెట్టులాంటిదని కూనంనేని అన్నారు. మతం పేరుతో ప్రజల ఆకలి తీరదని.. బీజేపీకి దేవుడి మీద నిజమైన ప్రేమ కాదని.. ఓట్ల కోసమే మతాన్ని వాడుకుంటుందన్నారు. దానిని ప్రజలు గుర్తించారన్నారు. కర్ణాటకలో ఎక్కడాలేని విధంగా అవినీతి విలయతాండవం చేసినా ప్రధాని కానీ, బీజేపీ ప్రభుత్వం కానీ ఎలాంటి చర్యలుతీసుకోలేదని ప్రధానిని సాంబశివరావు విమర్శించారు. తాను తిననని.. ఇతరులను తిన నివ్వనని చెప్పిన ప్రధాని నినాదం ప్రశ్నార్థకంగా మారిందని అవినీతిపరులను బీజేపీలో చేర్చుకున్నారని విమర్శించారు. మహిళలను లైంగికంగా వేధింపులకు గురిచేసిన ఎంపీలను కాపాడుతున్నారని కూనంనేని మండిపడ్డారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిందని.. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న బలమైన పార్టీలు దేశంలో గెలుస్తాయని చెప్పారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ స్వంతంగా 9 రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉందని గుర్తు చేశారు. ప్రతిపక్ష ముక్త్, కాంగ్రెస్ ముక్త్ భారత్ కావాలని రెచ్చిపోయే ఉపన్యాసాలు ఇచ్చారు.. ఇప్పుడు కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు బీజేపీకి చెంప పెట్టులాంటిదన్నారు. మతోన్మాదం, దురహంకార పూరితమైన మాటలు భారతదేశ సంస్కృతికి తగవని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇదేవిధమైన తీర్పు ప్రజలు చెబుతారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.

**కర్ణాటకలో బీజేపీ ఓడిపోలేదు.. ప్రధాని నైతికంగా ఓడిపోయినట్లే: నారాయణ**

కర్ణాటకలో బీజేపీ ఓటమి అనేది ప్రధానిని నైతికంగా ఓడించింది సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. దక్షిణాదికి ద్వారంగా ఉండే కర్ణాటకలో బీజేపీ ఓటమి ద్వారా బీజేపీకి దక్షిణ భారతదేశం ద్వారం మూతపడినట్లు అయిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక అనేక మంది ప్రధానులు ఎన్నికల ప్రచారం చేశారని.. కాని కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోడి సుదీర్ఘకాలం అక్కడే ఉండి కులాలు, మతాలను రెచ్చగట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. రాజ్యాంగలోని లౌకికవాదానికి కట్టుబడి ఉండాల్సిన ప్రధాని ఓట్ల కోసం కక్కుర్తిపడి భజరంగ్ జై అనమన్నారని నారాయణ విమర్శించారు. రాహుల్ పాల్పడిన కక్ష సాధింపు చర్యలు సానుభూతి కూడా కాంగ్రెస్ కలిసి వచ్చిందని అలాగే పెరిగిన గ్యాస్, పెట్రోల్‌ధరలపై వ్యతిరేకతకూడా బీజేపీని ఓడించిందన్నారు. కర్ణాటకలో బీజేపీ ఓటమి దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతుందని నారాయణ అన్నారు.

## సమ్మె విరమించిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** తెలంగాణ వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపిఎస్) సమ్మె విరమించారు. స్వచ్ఛందంగా సమ్మె విరమిస్తున్నట్లు జేపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ వెల్లడించారు. సమస్యలు పరిష్కరిస్తామంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన భరోసాతోనే సమ్మె విరమిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ 16 రోజులుగా వారంతా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. జూనియర్‌పంచాయతీ కార్యదర్శు(జెపిఎస్)లను ప్రభుత్వం బెదిరించినా సమ్మెను యధావిధిగా శనివారంరాత్రి వరకు కొనసాగించారు. శనివారం మధ్యాహ్నం 12గంటలలోగా విధుల్లోకి చేరకుంటే కొత్త వారిని తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.అయినా 16వ రోజు కూడా యధావిధిగా ధర్నలు కొనసాగాయి. ప్రభుత్వంతీరుతో నర్సంపేటలో సోని అనే పంచాయతీ కార్యదర్శి ప్రాణాలు తీసుకుందని కార్యదర్శులు ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న సోనికి ఎక్కడికక్కడే నివాళులు అర్పించారు. అధికారుల ఒత్తిడి భరిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహించలేమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం తమ సమస్యను పట్టించుకోవాలని కోరారు. భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. తమలో చాలా మంది పెద్ద చదువులు చదివినా ప్రభుత్వం ఉద్యోగం అనే ధీమాతో చేరామన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేయడంలేదని, మాకు ఉద్యోగ భద్రత లేదని ఈ విషయాన్ని తెలియజేసేందుకే శాంతియుతంగా సమ్మె చేస్తున్నామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు.

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

## బెయిల్ లభించినా నిందితుల విడుదల వాయిదా

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో బెయిల్ లభించిన ఐదుగురు నిందితుల విడుదల వాయిదా పడింది. ఈ కేసులో అరెస్టయిన రేణుకా రాథోడ్, రమేష్, ప్రశాంత్‌లు గురు, శుక్రవారాల్లో విడుదలవడం తెలిసిందే. వీరితో పాటు అరెస్టయిన నీలేష్ నాయక్, కేతావత్ శ్రీనివాస్, రాజేందర్ నాయక్‌తో పాటు మరో ఇద్దరికి నాంపల్లి కోర్టు శుక్రవారం నాడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. అయితే బెయిలు లభించిన నిందితులు దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయలేక పోయారు. కాగా 13వ తేదీన రెండవ శనివారం రావడం, మరుసటి రోజున ఆదివారం కావడంతో బెయిలు ప్రక్రియను కోర్టులు చేబట్టవు. దీంతో ఈ ప్రక్రియ సోమవారంనాడు జరిగే వీలుంది. సోమవారం నాడు ఈ ప్రక్రియ పూర్తయితే అదేరోజు సాయంత్రం నిందితులు విడుదలయ్యే వీలుంది.

## జగిత్యాలలో కాంగ్రెస్ సంబురాలు

బాణాసంచా పేల్చి,స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



శనివారం స్వీట్లు పంచుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో వెలుబడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరిపారు.కరీంనగర్ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు టపాసులు కాల్చి,మిఠాయి పంపిణీ చేశారు.స్వయంగా జీవన్‌రెడ్డి టపాసులు కాల్చారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మతం పేరిట రాజకీయం చేసిన బిజెపిని కర్ణాటక ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు.కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోవడమే కాకుండా మతం పేరుతో గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ మిషన్ భగీరథ పేరిట అవినీతికి పాల్పడిందని రాబోయే రోజుల్లో కర్ణాటకలో బిజెపికి పట్టినగతే కెసిఆర్‌కు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, పిసిసి సభ్యులు గిరినాగభూషణం,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు బండ శంకర్,మన్సూర్,బండ భాస్కర్‌రెడ్డి, గుంటి జగదీశ్వర్,ధర రమేష్‌బాబు,గాజుల రాజేంధర్,బింగి రవి,చిట్ల అంజన్న,గుండా మధు,నేహాల్,విజయ్,రాజేష్,చిట్ల లత,పూర్ణచందర్‌రెడ్డి,చందా రాధాకిషన్,గంగాధర్,బెత్తెపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లినాధ సూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సిఎం కెసిఆర్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** సమైక్య పాలనలో విస్మరించబడిన తెలంగాణ ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని పునరుజ్జీవింపచేసుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. కాలగర్భంలో విస్మరించబడిన మల్లినాధసూరి వంటి నాటి ప్రముఖ భాషా కవి పండిత మహనీయుల ఘన చరిత్రలను వెలికి తీయాలని సిఎం నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మల్లినాథుని జన్మస్థలం,మెదక్ జిల్లా కొల్చారంలో... కోలాచల మల్లినాథ సూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన చర్యల కోసం కార్యాచరణ ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సిఎం కెసిఆర్ సమావేశం నుంచి ఫోన్ ద్వారా ఆదేశించారు.

# రూటు మార్చిన డ్రగ్స్ స్మగ్లర్లు

**విమానాశ్రయాలలో నిఘా పెరగడంతో ఓడ రేవుల ద్వారా స్మగ్లింగ్**
**కిలోల నుంచి టన్నుల వరకు పెరిగిన మాదకద్రవ్యాల రవాణా**
**అరేబియా సముద్రంలో 2500 కిలోల మెథాపెటమైన్ జప్తు:**
**పాకిస్తాన్ వాసి అరెస్టు**

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల స్మగర్లు రూటు మార్చారు. ఇప్పటి వరకు విమానాల ద్వారా ఆఫ్రికా దేశాలకు చెందిన కొందరి ద్వారా కిలోల కొద్ది ఖరీదైన హెరాయిన్‌తో పాటు మరికొన్ని రకాల మాదకద్రవ్యాలను స్మగ్లింగ్ చేసే డ్రగ్స్ స్మగ్లర్స్ ఇందులో పెద్దగా గిట్టుబాటు కాక పోవడంతో దేశ వ్యాప్తంగా వున్న ఓడ రేవులను స్థావరాలుగా మార్చుకుంటూ దర్జాగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ నుంచి పశ్చిమ తీరాన గల గుజరాత్‌తో పాటు మహారాష్ట్ర సముద్ర తీరాల్లో గల ఓడరేవులను స్మగ్లర్లు ఇందుకు రక్షిత స్థావరాలుగా మార్చుకుంటున్నారు. తాజాగా గుజరాత్, మహారాష్ట్ర మధ్యన గల అరేబియా సముద్రంలో పాకిస్తాన్ నుంచి భారత్‌కు వస్తున్న 2500 కిలోల మెథాపెటమైన్‌ను నేవితో పాటు ఎన్‌సిబి అధికారులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. పట్టుబడ్డ మాదకద్రవ్యం విలువ 12 వేల కోట్ల రూపాయలు వుంటుందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ఇంతగా డ్రగ్స్ పట్టుబడడం ఇదే తొలి సారిగా వారంటున్నారు. అంతర్యుద్ధం, పేదరికంతో అల్లాడుతూ ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలుగా మారిన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లో మాదకద్రవ్యాల సాగు ఓవైపు పెరుగుతుండగా మరో వైపు భారత్ గుండా పశ్చిమ, తూర్పు ఆసియా దేశాలకు వీటి స్మగ్లింగ్ జోరుగా సాగుతోంది. ఓపియం పంట ఎక్కువగా పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, తూర్పు దేశాలలోనే ఎక్కువగా సాగవుతుంటుంది. ఇక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు బలంగా లేక పోవడం వల్ల డ్రగ్స్ మాఫియా ఆడింది ఆట పాడింది పాటగా వుంటోంది. ఈ క్రమంలో ల క్షలాది ఎకరాల్లో నాణ్యమైన ఓపియం పంటను రైతులు సాగుచేయసాగారు. ఉగ్రవాదులు తమకు కావాల్సిన నిధుల కోసం ఓపియం సాగును ఎంచుకున్నారు. కిలో ఓ పియం మొక్కల పువ్వుల నుంచి 300 గ్రాముల నాణ్యమైన నల్లమందు, 200 గ్రాముల హెరాయిన్ తయారవుతుంది. వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ వుండడం, కోట్లాది రూపాయలు వస్తుండడం డ్రగ్స్ మాఫియాకు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. ఈ క్రమంలోనే గడచిన కొంతకాలంగా పశ్చిమ తీరంలో గల ఓడరేవుల్లో టన్నుల కొద్ది హెరాయిన్ పట్టుబడుతోంది. పశ్చిమ తీరంలో గల ఓడరేవుల్లో ప్రతీనెల కనీసం ఐదారు టన్నులు అంతకు మించిన హెరాయిన్ పట్టుబడుతుందంటే ఓడ రేవులను స్మగ్లర్లు ఎంతగా వాడుకుంటున్నారో...? ఊహించుకోవచ్చు. పశ్చిమ తీరం నుంచి భారత్ గుండా పశ్చిమ దేశాలతో పాటు పలు ఆసియా దేశాలకు హెరాయిన్ భారీగా స్మగ్లింగ్ అవుతోంది. గడచిన ఏడాది కాలంలో పశ్చిమ తీరంలో గల ఓడరేవుల్లో వంద టన్నులకు పైగా హెరాయిన్ పట్టుబడిందని అంచనా. భారత్‌లో పట్టుబడుతున్న హెరాయిన్ ఇక్కడ వినియోగించడానికి కొంతమేర వుండడంతో పాటు మిగతా సరుకు పశ్చిమదేశాలు, ఆసియా దేశాలకు ఎగుమతికి ఉద్దేశించి నదని అధికారులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో 25 టన్నుల హెరాయిన్ పట్టుబడింది. విజయవాడకు చెందిన ఆషీ అనే కంపెనీకి ఈ సరుకు ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చింది. టాల్కం పౌడర్ పేరిట ఇది కంటైనర్లలో వచ్చింది. దీని విలువ తొమ్మిది వేల కోట్ల రూపాయలుగా నిర్ధారణ. ఈ హెరాయిన్ గుజరాత్ నుంచి ఢిల్లీకి వెళుతుందని డిఆర్ఐ తేల్చింది. ఆషీ కంపెని ఎండి సుధాకర్ చెన్నైలో వుండగా అరెస్టు చేశారు. గుజరాత్‌లోని ముంద్ర ఓడరేవులో ఇటీవల కాలంలో తరచూ భారీగా హెరాయిన్ పట్టుబడుతుండడం సంచలనం రేపుతోంది. ఎప్పుడు ఈ ఓడరేవులో హెరాయిన్ పట్టుబడినా దీని విలువ కనీసం రెండు వేల కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా వుండడం విశేషం. ఇక తాజాగా గుజరాత్, మహారాష్ట్ర మధ్యన గల అరేబియా సముద్రంలో పాకిస్తాన్ నుంచి భారత్‌కు వస్తున్న 2500 కిలోల మెథాపెటమై న్‌ను నేవితో పాటు ఎన్‌సిబి అధికారులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. పట్టుబడ్డ మాదకద్రవ్యం విలువ 12 వేల కోట్ల రూపాయలు వుంటుందని అధికారులు చెబుతున్నారు. తాజా ఘటన తరువాత దేశ వ్యాప్తంగా వున్న ఓడరేవుల్లో మాదకద్రవ్యాల మాఫియా పాగా ఏ మేరకు వుందనే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. సాధారణంగా పాకిస్తాన్ నుంచి భారత్‌కు హెరాయిన్ స్మగ్లింగ్ అవడం మామూలే అయినా దీనికి భిన్న ంగా 2500 కిలోల మెథాపెటమైన్ రవాణా అవడం సంచలనం రేపింది. ఈ తరహా మాదకద్రవ్యాల తయారీ మూతపడ్డ పారిశ్రామిక వాడల్లోనే తయా రవుతుండడం తెలిసిందే. భారత్‌లో ఈ తరహా రసాయన మాదకద్రవ్యాల తయారీ అనేకచోట్ల వుండగా ఇప్పుడు పాకిస్తాన్‌లోనూ ఇవి తయార వుతుండడం కొత్త కోణంగా అధికారులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ జయభేరి

≫ జనార్దన్‌రెడ్డి గెలుచుకున్న గంగావతి స్థానం కూడా ఉంది. బిజెపికి రాజీనామా చేసిన గాలి జనార్దన్‌రెడ్డి కల్యాణ రాజ్య ప్రగతిపక్ష పేరుతో కొత్త పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. మరో స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన సర్వోదయ కర్నాటక పక్ష అభ్యర్థి కూడా గెలుపొందారు. ఓటింగ్ సరళిని పరిశీలిస్తే అధికారం చేపట్టనున్న కాంగ్రెస్‌కు 42.98 శాతం, రెండోస్థానంలో ఉన్న బిజెపికి 35.91 శాతం, మూడోస్థానంలోని జెడిఎస్‌కు 13.33 శాతం ఓట్లు పోలయ్యాయి. హంగ్ ఏర్పడితే కింగ్ మేకర్ అవుతుందని భావించిన జెడిఎస్ 19 సీట్లకే పరిమితమైంది.కాంగ్రెస్ మ్యాజిక్ మార్క్(113)కన్నా అత్యధిక స్థానాలు(136) గెలుచుకోవడంతో ఒంటరిగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమమైంది. ఇక ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరిస్తుందన్నదే ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. బిజెపి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కొన్ని సంక్షేమ పథకాలే ఆ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టేందుకు కారణమయ్యాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

**హోరాహోరీ ప్రచారం:** అటుప్రధాని మోడీ, అమిత్‌షా, బిజెపి సీనియర్లు...ఇటు సోనియా, రాహుల్,ఖర్గే తదితర తలపండిన నేతలు పాల్గొన్నారు.

**హీటెక్కించిన బజరంగ్‌దళ్ అంశం:** దక్షిణాదిలో బిజెపి అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను నిలబెట్టుకునేందుకు బిజెపి నేతలు తమ సర్వశక్తుల్నీ వడ్డారనే చెప్పవచ్చు. ముందుగా కేంద్రమంత్రులు అమిత్‌షా, స్మృతి ఇరానీలాంటివారిని ప్రచారంలోకి దించిన బిజెపి చివరగా ప్రధాని మోడీతో రోడ్‌షోలు, భారీ బహిరంగ సభలతో విస్తృత ప్రచారం సాగించింది. ఇటు కాంగ్రెస్ కూడా ఈ ఎన్నికల్ని ప్రతిష్ఠాత్మకంగా భావించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తోపాటు ఆమె తనయుడు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను కూడా ప్రచారానికి దించింది. మరోవైపు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే రాహుల్ ఆ రాష్ట్రంలో భారత్‌జోడో యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. ఇరువైపులా ప్రచారంలో పాల్గొన్న అగ్రనేతలు చివరికి తీవ్ర విమర్శలు, ఆరోపణలతో కాక పుట్టించారు. కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ప్రకటించడం బిజెపి, సంఘ్‌పరివార్ శక్తులకు ఆగ్రహం తెప్పించింది. దాదాపు వారంపాటు బజరంగ్‌దళ్ అంశంపైనే బిజెపి ప్రచారం సాగిస్తూ కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టింది. మెజార్టీ వర్గం ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత పెంచే యత్నం చేసిందని చెప్పవచ్చు. చివరికి ప్రధాని మోడీ సైతం బజరంగ్‌దళ్ అంశాన్ని తన ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. పోలింగ్ రోజున జై బజరంగ్‌బలి అని నినదిస్తూ మీట నొక్కాలని ప్రధాని పిలుపునివ్వడాన్ని కాంగ్రెస్ తోపాటు ఇతర ప్రతిపక్షాలు కూడా తప్పు పట్టాయి. ఎవరేమన్నా.. బిజెపి మాత్రం కాంగ్రెస్‌పై విమర్శల దాడిని మరింత పెంచిందేతప్ప ఏమాత్రం తగ్గలేదు. నిషేధిత పిఎఫ్ఐ(ఇస్లామిక్ అతివాద సంస్థ) చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మ అని బిజెపి ఆరోపించింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అరాచక పాలన ఖాయమని అమిత్‌షా ఘాటు వ్యాఖ్యలు చేశారు. బజరంగదళ్‌ను భగవాన్ హనుమంతుడితో పోలుస్తూ బిజెపి చేపట్టిన సెంటిమెంట్ ప్రచారం కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి నెట్టిందనడం అతిశయోక్తికాదు. దాంతో, బజరంగదళ్‌ను నిషేధించే విషయంలో కాంగ్రెస్ కాస్త వెనక్కి తగ్గింది. కాంగ్రెస్ నేతలు హనుమాన్ ఆలయాల చుట్టూ తిరుగుతూ..తామూ ఆయన భక్తులమేనని చాటుకోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారం చేపడితే వాడవాడలా హనుమంతుడి ఆలయాలు నిర్మిస్తామని భరోసా ఇచ్చింది.

బిజెపి నేతలు హనుమాన్ చాలీసా పఠిస్తూ ఎన్నికల్ని సెంటిమెంట్లమయం చేశారు. ఈ నేపథ్యంలో మెజార్టీ ఓటర్లు తమవైపే మొగ్గు చూపుతారని అంచనా వేసిన బిజెపి నేతల ఆశలు చివరికి అడియాసలే అయ్యాయన్నది ఫలితాల్ని విశ్లేషిస్తే అర్థమవుతోంది.బజరంగదళ్‌కు గట్టి పట్టు ఉన్న చిక్కమగళూరు, కొడగు జిల్లాల్లో బిజెపి ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఒకప్పటి బజరంగ్‌దళ్ నేత, ప్రస్తుత బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సిటి రవి తన సిట్టింగ్ స్థానంలో ఓడిపోవడం అందుకు నిదర్శనం.

**ప్రభావం చూపిన రాహుల్ భారత్‌జోడో యాత్ర:** భారత్ జోడో యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్ర కర్నాటక ఎన్నికల్లో సానుకూల ఫలితాలనిచ్చినట్లుగా రాజకీయ విశ్లేషణల్లో స్పష్టమవుతోంది. రాహుల్ పాదయాత్ర కర్నాటకలోని 51 నియోజకవర్గాల్లో సాగగా వాటిలో 36 స్థానాల్ని కాంగ్రెస్ గెలుచుకుంది. అంటే యాత్ర సాగిన నియో జకవర్గాల్లోని 71 శాతం సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

**కర్నాటక ఎన్నికల ఫలితాలు**
**మొత్తం స్థానాలు 224**

| పార్టీ | సీట్లు | ఓటింగ్ శాతం |
|---|---|---|
| కాంగ్రెస్ | 136 | 42.98 |
| బిజెపి | 65 | 36 |
| జెడిఎస్ | 19 | 13.30 |

**కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాల ప్రభావం:** కర్ణాటక ప్రజలకు కొన్ని ముఖ్యమైన హామీలను కాంగ్రెస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చింది. గృహజ్యోతి పథకంకింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గృహ లక్ష్మి పథకం కింద కుటుంబ యజమానురాలికి నెలకు రూ.2000 ఆర్థికసాయం, అన్న భాగ్య పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి వ్యక్తికి నెలకు 10 కిలోల బియ్యం, యువనిధి పథకం కింద నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి, డిప్లమో పూర్తిచేసిన యువకులకు నెలకు రూ.1500, శక్తి పథకం కింద మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంలాంటివి కర్నాటక ప్రజల్ని ఆకర్షించినట్లుగా భావిస్తున్నారు.

# తెలంగాణలో కర్ణాటక ఫలితాల ప్రభావమెంత?

## క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నేతల మధ్య సయోధ్య కుదిరేనా?

**హైదరాబాద్ మే 13 ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతాయని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ రాష్ట్ర నేతలు ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ ఆర్భాటపు ప్రకటనలు సరే, క్షేత్రస్థాయిలో నేతల మధ్య సయోధ్య కుదిరేనా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కర్ణాటక ఫలితాలు తెలంగాణ మీద ఎంత మేర ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకంగామారింది. ఎన్నికల సమయంలో నేతలు శివకుమార్, సిద్దరామయ్య క్షేత్రస్థాయిలో ఎంతో శ్రమించడంతో పాటు పట్టువీడి, ఒకరికొకరు సహకరించుకున్నారు. కానీ తెలంగాణలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇద్దరు ఉంటే సయోధ్య కుదర్చడం అధిష్టానానికి సులువగా ఉంటుంది. కానీ ఇక్కడ జిల్లా జిల్లాకు ఒక స్వరూపం కనిపిస్తుంది. అంతేకాకుండా పిసిసి అధ్యక్షులు పట్టించుకున్న దాఖలాలు కనిపించవు. నువ్వు చెప్పితే ఎందుకు చేయాలని, తన దాని తనదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. నేతలు కలిసి కట్టుగా పనిచేస్తే అధికారంలోకి వచ్చేది ఖాయం అని అగ్రనేతలు పలు సార్లు సూచించారు. కానీ నేతల మధ్య సయోధ్యకుదరడం లేదు. ఎప్పుడు ఏ ఒక అంశాన్ని తెరపైకి తీసుకుని రావడం నేతల మధ్య గొడవలు పడటం పార్టీలో మామూలుగా మారింది. కలిసి ముందుకు వెళ్లకపోతే అధికారంలోకి వచ్చే మాట కాదు, కనీసం డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. క్షేత్రస్థాయిలో నేతలందరూ కలిసికట్టుగా ప్రచారాలు ప్రారంభిస్తే తప్ప ముందుకు పోయే పరిస్థితులు కనిపించడం లేదు. గత కొంత కాలంగా వర్గాలు కనిపిస్తున్నాయి. వలస వాదులు అంటూ గొడవలకు దిగుతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రెండుగా విడిపోయి కనిపిస్తున్నారు. రేవంత్ వర్గం ఒకటైతే, రేవంత్‌కు వ్యతిరేక వర్గం మరొకటి. ఇలా నేతల విడిపోయి కనిపిస్తూ గొడవలకు దిగుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు అత్యధికులు సీనియర్లున్న ఉన్నా వారి మధ్య సయోధ్య లేకపోతే ఇబ్బందులు తప్పవు. ఇక రాష్ట్రంలో వచ్చే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ తీసుకోకపోతే పార్టీ మనుగడ రాష్ట్రంలో కనమరుగు అయ్యే అవకాశం కనిపిస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, బిజెపితో పాటు ఎంఐఎం, టిడిపి సైతం సై అంటే సై అన్నట్లు ముందుకు పోతున్నాయి. కానీ కాంగ్రెస్‌లో నేతలు మాత్రం ముందుకు పోవడం లేదు.

గతంలో వరంగల్‌లో రాహుల్‌గాంధీ రైతులకు సంబంధించి డిక్లేరేషన్ ప్రకటించారు. ఇటీవల ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. అగ్రనేతలు ఇచ్చిన నేతల్లో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కార్యకర్తలకు భరోసా కల్పించడంలో విఫలం అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా ఉండి ముందుకు పోతే తప్ప కర్నాటక ఫలితం పునరావృతం అయ్యే అవకాశం ఉంది. నేతల మధ్య సయోధ్య కుదరకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ మనుగడ కష్టమే వాదన వినిపిస్తుందన్నారు.

## కాంగ్రెస్‌లో 'కర్ణాటక' జోష్

≫ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య సయోధ్యకు పార్టీ కృషి చేస్తోంది. సచిన్ పైలెట్ బహిరంగంగానే అశోక్ గహ్లోత్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. హైకమాండ్ ఆదేశాలు ధిక్కరించి మరీ, గహ్లోత్ నిర్ణయాలకు వ్యతిరేకంగా దీక్షలు చేస్తున్నారు. దీన్ని కూడా కర్ణాటక మాదిరిగానే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇక్కడ కూడా పార్టీని మరోసారి గెలిపించేందుకు కసరత్తులు చేస్తోంది.

**కలిసి వచ్చిన రాహుల్‌గాంధీ జోడో యాత్ర :** రాహుల్‌గాంధీ జోడో యాత్ర సైతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ప్రభావం చూపింది. పార్టీ శ్రేణుల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది. కర్ణాటకలో పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నాయని అంచనా వేసిన నాయకత్వం... అక్కడ జోడో యాత్ర 21 రోజులు సాగేలా ప్రణాళికలు రూపొందించింది. వివిధ రాష్ట్రాల గుండా రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర... కర్ణాటకలోనే ఎక్కువ రోజుల పాటు సాగింది. ఆ తర్వాత కేరళ, రాజస్తాన్ రాష్ట్రాల్లో చెరో 18రోజుల పాటు జరిగింది. దక్షిణ భారత రాష్ట్రాలైన... తమిళనాడు,ఆంధ్రప్రదేశ్‌లో కేవలం నాలుగు రోజుల పాటే ఈ యాత్ర సాగింది. 2022 సెప్టెంబర్ 7న ప్రారంభమైన రాహుల్‌గాంధీ జోడో యాత్ర... సెప్టెంబర్ 30న కర్ణాటకలోని చామరాజనగర జిల్లా గుండ్లుపేట ప్రాంతంలోకి ప్రవేశించింది. చామరాజనగర, మైసూరు, మాండ్య, తుమకూరు,చిత్రదుర్గ,బళ్లారి రాయచూరు మీదుగా... మొత్తం 500 కిలోమీటర్ల వరకు ఆ యాత్ర సాగింది. అయితే రాహుల్‌గాంధీ జోడో యాత్ర కాంగ్రెస్‌కు సంజీవని వంటిదని ఆ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. ఇది పార్టీని ఉత్తేజపరిచిందని వెల్లడించారు. జోడో యాత్ర పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య ఐక్యతను సంఘీభావాన్ని పెంచిందని తెలిపారు.

**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక ఫలితాల ప్రభావం**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు... 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికలపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశంలో బలంగా ఉన్న బిజెపిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు... ఈ గెలుపు దోహదపడనున్నది. పార్టీ శ్రేణుల్లో సైతం బిజెపిని ఓడించగలమన్న ధీమా సైతం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో కొద్ది నెలల్లో జరిగే నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది.

2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఆ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీల నాయకత్వంలో... రాజస్తాన్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. వీటిని మరింత ఉద్ధృతం చేసే అవకాశం కూడా ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న రాజస్తాన్,చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బిజెపియే దానికి ప్రధాన ప్రత్యర్థి, మధ్యప్రదేశ్‌లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్... అధికార బిజెపిని ఢీ కొట్టాల్సి ఉంది. తెలంగాణలో కెసిఆర్ సారథ్యంలోని అధికార బిఆర్ఎస్ పార్టీతో తలపడనుంది.

**కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరగడం**

రెండు దఫాలుగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం,చాలా రాష్ట్రాల్లో కనీస పోటీ ఇవ్వకపోవడం, మరికొన్ని రాష్ట్రాల్లో మెజారిటీ సీట్లు సాధించుకున్నా అధికారం చేజిక్కించుకోవడంలో విఫలం కావడం వంటి అంశాలతో... కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం కొరవడింది. కర్ణాటక గెలుపుతో ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరిగే అవకాశం ఉంది. భజరంగ్ దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీతో కన్నడ రాజకీయం కొత్త పుంతలు తొక్కింది. ప్రచారం మొత్తం అంజనేయ స్వామి చుట్టూ తిరిగింది. మోదీ సైతం మిగతా అంశాలను పక్కన ఎపెట్టి ప్రజల చేత భజరంగ్‌దళ్ నినాదాలు చేయించడటం,హనుమాన్ చాలీసా పఠనం చేయించడం వంటివి చేశారు. అంతకు ముందు కూడా హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ వంటి అంశాలను రాష్ట్రంలో బిజెపి లేవనెత్తింది. అయినా కూడా ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోవడం వల్ల... ఆ విధానాలను ఎంచుకునేందుకు బిజెపి వెనకడుగు వేయొచ్చు. ఇప్పుడు వచ్చిన ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీకి కొంత ఉపశమనం కలగవచ్చు.



## జగిత్యాలలో బంద్ విజయవంతం

జాబితాపూర్,ధర్మారం గ్రామాల్లో నిరసన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ఆర్టీసి బస్సులో జరిగిన ఇన్సిడెంట్‌పై పోలీసు ఉన్నతాధికారులు రూరల్ ఎస్సైగా ఉన్న అనిల్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్డర్ జారీ చేసిన విషయం తెలిసిందే.సస్పెండ్ అయిన ఎస్సైకి మద్దతుగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ హింధూధార్మిక సంస్థలు పలు వ్యాపార సంఘాలు శనివారంజగిత్యాల బంద్‌కు పిలుపునిచ్చాయి.విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్,హిందూ సంఘాల నాయకులు తెల్లవారు జామున ఆర్టీసి బస్సు డిపో వద్ద బైఠాయించారు.బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. మరి కొందరు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు.ఇదిలా ఉండగా జగిత్యాల రూరల్ గ్రామమైన జాబితాపూర్,ధర్మారం గ్రామాల ప్రజలు ఎస్సై అనిల్‌కుమార్ యాదవ్ సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ రోడ్డుపై ధర్నా చేపట్టారు.దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అయితే ఈ బంద్‌కు తనకు ఎలాంటి సంబంధం లేదని సస్పెండ్ అయిన ఎస్సై అనిల్ వీడియో ద్వారా ఇప్పటికే స్పష్టం చేశారు.జగిత్యాల పట్టణంలో బంద్ సంపూర్ణంగా కొనసాగింది.వ్యాపార సంస్థలు,బ్యాంకులు,పెట్రోల్ బ్యాంకులు, హోటళ్లు మూసివేశారు.దుకాణాలను వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జగిత్యాల డిఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నగరంలో ఆగని ఈ సిగరెట్ల అమ్మకాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** పోలీసులు ఓవైపు వరుసదాడులు చేస్తున్నా నగరంలో ప్రమాదకర ఈ సిగరెట్ల విక్రయాలు ఆగడం లేదు. తాజాగా దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఓ పాత నేరగాడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆరులక్షల రూపాయల ఈ సిటరెట్లను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మీడియాకు వెల్లడిం చారు. పాతబస్తీలోని శాలిబండ ప్రాంతానికి చెందిన సల్మాన్ పర్వీన్ (31) అనే వ్యక్తి ఓ చిరు వ్యాపారి. ఇతను చాలాకాలంగా నకిలీ సిగరెట్లను, నిషిద్ధ సిగరె ట్లను, ఈ సిగరెట్లను కొనడం, అమ్మడం వంటివి చేస్తున్నాడు. ముంబాయికి చెందిన ఇతను కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి ఇక్కడ స్థిరప డ్డాడు. కుటుంబ పోషణకోసం చిన్నపాటి వ్యాపారం చేసిన ఇతను అందులో లాభాలు లేకపోవడంతో ఈ సిగరెట్ల అమ్మకాలు చేయసాగాడు. ఈ సిగరెట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచాలా కాలంక్రితమే నిషేధించింది. ప్రమాదకరమైన నాసిరకం పొగా కుతో పాటు ప్రమాదకరమైన రసాయనాల మిశ్రమాలను వాడు తూ ఈ సిగరెట్లను కొందరు తయారు చేస్తారు. ధూమమానప్రియులకు ఈ సిగరెట్లను పీల్చడంవల్ల మత్తులో తేలినట్లుగావున్నా దీనివల్లవారి ఆరోగ్యం పాడవుతుం టుంది. అయితే ఈ సిగరెట్లకు బానిసలుగా మారిన వారు చాలా మంది వుండడంతో పర్వీన్‌తన వ్యాపారాన్ని సులభంగానే కొనసాగిస్తున్నాడు. ది స్మోక్ బార్ పేరిట బం జారాహిల్స్‌లో ఓ దుకాణాన్ని ఏర్పాటు చేసి అక్కడ వీటిని ఇతను అమ్ముతున్నాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం దాడిచేసినిందితుడు పర్వీన్‌ను పట్టుకోవడంతోపాటు పెద్ద మొత్తంలో పలురకాల బ్రాండ్ల పేరిట వున్న ఈ సిగరెట్లను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణనిమిత్తం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.

## అద్భుత విజయం సాధించిన కాంగ్రెస్‌కు అభినందనలు: స్టాలిన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అపూర్వ విజయం సాధించడం పట్ల బిజెపియేతర పార్టీల ప్రముఖులు అభినందనలు తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం పట్ల డిఎంకె చీఫ్,తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ హర్షం ప్రకటించారు. అద్భుత విజయం సాధించిన కాంగ్రెస్‌కు అభినందనలు తెలిపారు. సోదరుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటు,రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగపరచడం,హిందీ భాషను బలవంతంగా రుద్దడం,విచ్చలవిడి అవినీతి తదితర అంశాలు ఓటు వేసే సమయంలో కన్నడ ప్రజల మదిలో ప్రతిధ్వనించాయన్నారు. తమఓటు ద్వారా ప్రజలు బిజెపి ప్రతీకార రాజకీయా లకు తగిన గుణపాఠం చెప్పడం ద్వారా కన్నడిగులు తమ పౌరుషాన్ని చాటుకు న్నారని తెలిపారు. ద్రవిడ ప్రాంతం నుంచి బిజెపిని అధికారానికి దూరం చేయగలిగామని స్టాలిన్ పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ అందరం కలిసి గెలుపు కోసం సమిష్టిగా పనిచేద్దామంటూ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. దేశంలోప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగవిలువలను కాపాడుకుందామన్నారు.

**కర్ణాటక ప్రజల తీర్పునకు సెల్యూట్: మమత**

మార్పు దిశగా నిర్ణయాత్మక తీర్పు వెలువరించిన కర్ణాటక ప్రజలకు సెల్యూట్ అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టిఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. క్రూరమైననిరంకుశ రాజకీయాలు ఓడిపోయాయి, ప్రజలు బహుళత్వం,ప్రజాస్వామ్యం గెలవాలని కోరుకున్నప్పుడు...అధిపత్యం చెలాయించే ఏ శక్తి వారిని అణచివేయలేదు. ఇదే రేపటికి గుణపాఠం' అని పేర్కొన్నారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

శ్రీవారిసేవలో సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకట్వేరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలని, అంతా శుభాలు కలగాలని ప్రార్థిం చినట్లు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. శనివారం ఉదయం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జస్టిస్ రమణ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ ధ్వజ స్తంభానికి మొక్కిన అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం అన్నీమంచి శకునములే.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

# చాలా నిజాయితీగా తీసే మూవీ అన్పించింది: సంతోష్ శోభన్



ఈ చిత్రం ఎలా మొదలైందంటే.. నాకు అడ్వాన్స్ చెక్ 2018లో ఇచ్చింది ప్రియాంక దత్‌గారే.. పేపర్ బాయ్ తర్వాత అయిదేళ్ల గాప్‌తోసరైన కథ, సరైన టైమ్‌లోవచ్చింది అను కున్నాను..అలా ఈ సినిమా మొద లైంది..నేను కథ విన్నపుడు పలు పాత్రలున్నాయని తెలిపారు.. నందిని౽ెడ్డిగారు స్వప్న గారు నన్ను ఆడిషన్‌లో ఎంపిక చేశారు. ఆరోజు నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చారు.. నేను వారిని కలవటం అనేది చాలా సంతోషం గా ఫీలయ్యాను.. వెన్నెల కిశోర్‌తో ఇంతకుముందు చేశాను..కానీ మిగిలిన వారితోమొదటి సారి నటించా.. ఈ సినిమాలో కొన్ని మెమొరబుల్ సం ఘటనలు ఉన్నాయి.. ఈసినిమా లో నేను, షావుకారు జానకిగారు డార్లింగ్ అని పిలుచు కుంటాం.. ఇలాంటి పాత్ర చేసే అవకాశం యూత్‌లోనాకే వచ్చింది అనుకుం టున్నా.. తను చాలా ఫ్రెండ్లీగా ఉంటారు.. సీనియర్‌గా ఆమె నటనా నుభవాలను షేర్ చేసుకున్నారు. నందినిరెడ్డిగారితో పనిచేయటం ఎట్రాక్ట్.. అలా మొదలైంది సినిమా చూశాక చాలా కాలం తర్వాత బోనిఫైడ్ రామ్‌కామ్‌ను అద్భు తంగా తీశారని పించింది.. కథలో ప్రేక్షకులను లీనం చేశారు. ఈ సినిమాలో చాలా మ్యాజిక్ జరిగింది.. నాకు అవకాశం రావటం అదృ ష్టమే.. నా కెరీర్‌లో ఇలాంటి కథకానీ, ఇంత మంది నటీనటుల కాంబినేషన్ లో భాగమయ్యే అవకాశం రాదేమోనని అనుకుం టున్నా... నాకెరీర్‌ఓలనే బిగ్గెస్ట్ కథ,. వెండితెరపై చూడాల్సి న సినిమా ఇది.. ఆ ఫీలింగ్ సినిమాచేసేటపుడు అన్పించింది.. ఈసినిమా టైటిల్‌వినగానేచాలా నిజాయితీగా తీసేసినిమా అని అన్పించింది. ఇటీవలే ఈసినిమాను ఎలాంటి బీజియమ్ లేకుండా చూశాను.. బయటకు వచ్చాక చాలా తేలిగ్గా హాయిగా అన్పించింది.. అదే శుభశకునం నాకు.. యూరప్‌లో ఒక సీన్ ఉంటుంది.. నా ఫేవరేట్ హీరో ప్రభాస్ కటౌట్ ని పెట్టటం ఆ సీన్ ఫన్‌గా ఉంటుంది. సినిమాలో చూస్తే మీరు ఎంజాయ్ చేస్తారు.. ఈచిత్రంలో రుషి అనే పాత్ర చేశాను.. ఏక్‌మినీ కథలో బరువుమోసే పాత్ర చేశాను.. ఇందులోనవ్వుతూ, నవ్విస్తూ ఉండే పాత్ర పోషించాను.. నేను ఇలా చేయగలనా.. అని అన్పిస్తుంది.. చాలా మందికి.. కాగా హీరోయిన్ మాళవిక ..ఆమెకళ్లలోనే అభినయించగల నటి., చాలా తక్కువ మందికి ఆ ప్రతిభ ఉంటుంది.. ఈ విషయంలో ఆమెను చూసి ఒక్కోసారి జెలస గా ఫీలవుతా.. మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ విషయానికొస్తే మాది మూడు స్టేజ్‌ల్లో కథ నడుస్తుంది.. ప్రతిచోటా మా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగుంటుంది.. యూవీ క్రియేషన్స్‌తో కొత్త సినిమాచేస్తున్నా... ఆ తర్వాత కొత్త బ్యానర్‌లో చేయబోతున్నా.. త్వరలో ఆ వివరాలు వెల్లడిస్తా.

# బోయపాటి-రాపో ఫస్ట్ థండర్ రిలీజ్ డేట్



బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ ప్రాజెక్టు ప్రస్తుతం హైదరా బాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. అన్ని కమర్షి యల్ అంశాలతో కూడిన యాక్షన్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈచిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని జీ స్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్ థండర్‌ను రామ్ పుట్టినరోజు మే 15న విడుదల చేస్తున్నట్టు ప్రకటిం చారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రామ్ డాషింగ్, డైన మిక్‌గా కన్పిస్తున్నారు. స్టైలిష్ హెయిర్‌డో, మందపాటి గడ్డం రగ్గడ్ నెస్‌ను తీసుకొచ్చింది.. డెనిమ్ షర్ట్, జీన్స్ ధరించిన రామ్ తన చేతిలో బేస్‌బాల్ బ్యాట్‌తో ఇంటెన్స్ లుక్‌లోకన్పిస్తున్నారు. బ్యాగ్రౌండ్లఓ పెద్దఎద్దును చూడవచ్చు.. ఈ సినిమాలో మాసీవ్ క్యారెక్టర్‌లో నటించేందుకు రామ్ బీస్ట్‌లుక్‌లో కన్పించారు.. శ్రీలీల ఈ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌లోరామ్‌కు జోడీగా నటి స్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకగా అక్టోబర్ 20న హిందీతోపాటుఅన్ని దక్షిణాది భారత భాషల్లో విడుదలకానుంది.

# విద్యార్థుల ఆత్మహత్యలపై దర్శకుడు పాపారావు స్పందన



సిబిఎస్ఇ ఇంటర్‌ఫలితాలు, శుక్రవారం నాడు విడుదలైన సంగతి తెలిసిందే. అదేసందర్భంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తక్కువ మార్కులు తెచ్చుకోవటంతో ఇటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వైనం విదితమే.. ఈ ఘటనలపై మ్యాజిక్ స్కూల్ మూవీ దర్శకుడు పాపరావు బియ్యాల స్పందించారు.. కాగా ఆయన ఐఎఎస్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఆయన మ్యాజిక్ స్కూల్‌చిత్రంతో దర్శకుడిగా మారారు.. ఇళయరాజా సంగీతం అందించారు. ఈచిత్రాన్ని తెరకెక్కించటంతో పాటు నిర్మించారు. పిల్లల్లో కళల పట్ల ఆసక్తి పెంపొం దించాల్సి న తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం అందకు భిన్నంగా వ్యవహరిస్తోంది.. విద్యార్థు లపై విద్యాపరమైన ఒత్తిడి పెంచేస్తోంది.. ఇదే వారిలోని ఎదుగుదలను అపేస్తోంది.. ఈ విషయాన్ని మ్యాజిక్‌స్కూల్ అనే మల్టీ లింగ్వువల్ చిత్రం ద్వారా ఎంటర్‌టైనింగ్‌గా వివరించారు.. డ్రామా టీచర్‌గా శర్మన్ జోషి, మ్యాజిక్ టీచర్‌గా నటించిన శ్రియాశరణ్, ఓ లొకేషన్‌లో తల్లిదండ్రులు, టీచర్స్ ద్వారా విద్యాపరమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న కొంత మందిపిల్లలతో కలిసి సౌండ్ ఆఫ్ మ్యాజిక్ అనే సంగీత నాటకాన్ని రూపొందించటానికి కష్టపడటమే మ్యాజిక్ స్కూల్ ప్రధాన కథాంశంగా ఉంది.. ఈసందర్భంగా పాపారావు మాట్లాడుతూ, చుట్టూ సమాజం కారణగా వారు నిర్ణయించుకున్న కొన్నిప్రమాణాల కారణంగా గొప్ప సామర్థ్యం ఉన్నకుర్రాడు తన ప్రాణాలను కోల్పోవటం మన దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్నే మా చిత్రం ద్వారా తెలియజేశా మన్నారు.. విద్యార్థుల శ్రేయస్సుఅభివృద్ధి ముఖ్యమని తెలియజేసేలా ఈచిత్రాన్ని రూపొదించినట్టు తెలిపారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లోవిడుదలై మ్యాజిక్ స్కూల్ విజయవంతంగా ప్రదర్శించబడుతోందన్నారు.



న్యూ ఫొటోషూట్ రకుల్‌ప్రీత్ సింగ్

# 'టక్కర్' నుంచి రొమాంటిక్ సాంగ్



చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో టక్కర్ అనే సినిమాతో రాబోతున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తు న్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఫాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 26న తెలుగు, తమిళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన టక్కర్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టు కుంది.. టీజర్‌లో సిద్ధార్థ్ సరికొత్త మేకోవర్ అయ్యారు.. ఈచిత్రంతో ఆయన రో విజయం అందుకోవటం ఖాయమనే అంచనా౽లున్నాయి. ఈచిత్రం నుంచి పెదవులు వీడి మౌనం.. అనే పాటను విడుదల చేశారు. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాధిస్తుందని ఎంతో నమ్మకంగా ఉన్నారు. ఈసినిమాలో అభిమన్యు సింగ్, యోగిబాబు, మునీశ్‌కాంత్, ఆర్జే విఘ్నేశ్ తదితరులు నటిస్తున్నారు.. నివాస్‌కె. ప్రసన్నసంగీతం అందిస్తున్నారు..

# 'బూట్ కట్ బాలరాజు' సాంగ్



బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లోశ్రీ కోనేటి దర్శకత్వంలో ఎండి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు.. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎండీ పాషా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచ్చిరం నుంచి రాజు నా బాల రాజు..అనే పాటను హీరో విజయ్ ఆంటోనీ విడుదలచేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు..

# 'అజాగ్రత్త' ప్రారంభం

పుష్ప సినిమాతో అల్లు అర్జున్‌కు నార్త్‌లో ఎంత పేరు వచ్చిందో తెలిసిందే. ఆ పాత్రకు డబ్బింగ్ చెప్పిన శ్రేయాస్ తల్పడేకు కూడ అంతే గుర్తింపు వచ్చింది.. బాలీవుడ్ పాపులర్ యాక్టర్ శ్రేయాస్ తల్పడే కామెడీ, సీరియస్ రోల్స్‌లో తన నటనతో అందరినీ మెప్పించారు.. అజాగ్రత్త సినిమాతో శ్రేయాస్ ఇపుడు తెలుగు ఇండస్ట్రీ లోకిఎంట్రీ ఇస్తున్నారు. ఈ టైటిళ్ చూస్తుంటే ఎంతో పవర్‌ఫుల్‌గా కన్పిస్తోంది. రాధిక కుమారస్వామి ఈ సిని మాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రానికి ఎం.శశిధర్ దర్శకత్వం వహిస్తున్నారు. రవిరాజ్ ఈ మూవీని నిర్మిస్తు న్నారు. ఈసినిమాను శనివారం టాలీవుడ్ ప్రముఖుల సమక్షంలోఘనంగా ప్రారంభించారు.. తొలి సన్నివేశానికి నిర్మాత ఎంఎం రత్నం క్లాప్ ఇచ్చారు.. నిర్మాత ఠాగూర్ మధు కెమెరా స్విచ్చాన్‌చేశారు.. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో వస్తున్న ఈ అజాగ్రత్త సినిమాలో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. రావు రమేష్, సునీల్, ఆదిత్య మీనన్ తదితరుల నటిస్తున్నారు. నిర్మాత రవిరాజ్ మాట్లాడుతూ, అన్ని భాషల్లో ఈసినిమాను నిర్మిస్తున్నా మని తెలిపారు. అందరూ ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శశిధర్‌మాట్లాడుతూ, ఇలాంటి మంచి ప్రొడక్షన్ కంపెనీ చాన్స్ లభించటం , రాధిక మేడం అవకాశం ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విలన్ పాత్రధారి శ్రవణ్, ఆదిత్య మీనన్, రాధిక కుమారస్వామి, శ్రేయాస్ తల్పడే తదితరులు మాట్లాడారు.



# ప్రతి యాక్షన్‌సీన్‌ను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు: నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పించారు.. ఈచిత్రం మే12న విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్‌లోయూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. నాగచైతన్య మాట్లాడుతూ, కస్టడీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. మేం




నమ్మి చేసిన అండర్ వాటర్ సీన్, పోలీసు స్టేషన్‌లోసింగిల్ షాట్‌ఫైట్ , ట్రైన్ ఫైట్, ఫ్లాష్‌బ్యాక్‌లో వచ్చే ఓ సీన్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. రొటీన్‌గా కాకుండా కొత్తగా చేయాలని ప్రయత్నం చేశానని అన్నారు. ఆదరిసుత్న్ను ప్రేక్షకులకు అభినందనలు అన్నారు. హీరోయిన్‌కృతిశెట్టి మాట్లాడుతూ, దర్శకుడు వెంకట్ ప్రభు గారు నన్నునమ్మి మంచిపాత్ర ఇచ్చారన్నారు. ఆపాత్రకు థియేటర్‌లో మంచి అప్లాజ్ వస్తోందన్నారు. నాగచైతన్యతో నటించటం ఆనందంగా ఉందన్నారు.. కార య్రక్రమంలో చిత్ర దర్శకుడు వెంకట్ ప్రభు, నిర్మాత శ్రీనివాస్ చిట్టూరి, ఆర్ట్ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# పంజా వైష్ణవ్ తేజ్ సరసన శ్రీలీల



బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మెగా చార్మింగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజ్‌తో ఓయాక్షన్ ఎంటర్‌టైనర్ ను నిర్మిస్తోంది.. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఈ చిత్రాన్ని భారీస్థాయిలో రూపొందిస్తు న్నారు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య. ఎక్కడా వెనుకాడకుండా ప్రేక్షకులకు థియేటర్లలో అద్భుత మైన అనుభూతిని అందిం చాలన్న ఉద్దేశ్యంతో అత్యున్నత స్థాయిలో నిర్మిస్తున్నారు.. శ్రీకాంత్ ఎస్,రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని ఆయన అదిరిపోయే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తు న్నారు..శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.. సినిమాకు కీలకమైన పవర్‌ఫుల్ పాత్రలో జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నట్టు ఇటీవల యూనిట్ అధికారంగా తెలిపింది.. ఇప్పటికే విడుదలైన ప్రచారచిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను పెంచే శాయి.. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ శ్రీలీల పాత్ర వివరాలను తాజాగా యూనిట్ తెలిపింది. ఇందులో ఆమె ఉల్లాసభరితంగా కొంటెగా ఉంటూ అందరి మనసులుదోచుకునే అందమైన చిత్ర పాత్రను పోషిస్తోంది.. తాను పోషిస్తున్న చిత్ర పాత్ర పట్ల శ్రీలీల ఎంతో ఉత్సా హంగా ఉన్నారు.. ఇప్పటిదాకా చిత్రీకరించిన ఆమె పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ అద్భుతంగా వచ్చాయని అనానరు. త్వరలోనే ప్రేక్షకుల అంచనాలను రెట్టింపుచేసేలా ఈమూవీ నుంచి అదిరిపోయే యాక్షన్ గ్లింప్స్ విడుదల కానుంది. పివిటి04 ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'మేమ్ ఫేమస్' టీజర్, సాంగ్స్

సరికొత్త కథలతో విభిన్నమైన చిత్రాలు నిర్మించే చాయ్ బిస్కెట్, లహరి ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం మేమ్‌ఫేమస్.. విడుదలైన టీజర్ మంచి ఆదరణ పొందింది.. ఈసినిమా ప్రమోషన్‌కు విజయ్ దేవరొండ, అనిల్ రావిపూడి , హరీశ్‌శంకర్, నాగచైతన్య వంటి ప్రముఖులు సపోర్ట్‌గా నిలిచి ఈసినిమాకు మరింత హైప్‌క్రియేట్ చేశారు. ఇందులో నటించిన 35 మంది



కొత్తవారితో పాటు, సినిమా కంటెంట్ విడుదలకు ముందే ఫేమస్ అయిపోయింది.. ఈసందర్భంగా శనివారం మేమ్ ఫేమస్ చిత్రం యూనిట్ ధావత్ అనే కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్‌ల్సలో నిర్వహించి టీజర్, రెండు పాటలను మీడియాకు ప్రదర్శించింది.. నిర్మాతల్లో ఒకరైన శరత్‌చంద్ర మాట్లాడారు.. కొత్తవారిని లాంచ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. గీతా ఆర్ట్స్ రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తోందన్నారు. నిర్మాతల్లో మరొకరు అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల26న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు. కార్యక్రమంలోలహరి ఫిలింస్ చంద్రు మనోహర్, రచయిత, దర్శకుడు సుమంత్ ప్రభాస్,సంగీత దర్శకుడు కల్యాణ్ నాయక్, కెమెరా మెన్ శ్యామ్, నటి సిరి రాశి మాట్లాడారు

# స్వచ్ఛమైన తెలంగాణ పల్లె కథ: తురుమ్‌ఖాన్‌లు



తెలుగు పరిశ్రమలోప్రస్తుతం తెలంగాణ మట్టి కథలను తెలంగాణ నేపథ్యంలో వస్తున్న పల్లెకథలను రెండు తెలుగు రాష్ట్రాల సినిమా ప్రేక్షకులు విశేషంగా ఆదరిస్తున్నారు.. ఇదే తరహా తెలంగాణ పల్లె కథలో వస్తున్న చిత్రం తురుమ్ ఖాన్‌లు.. స్టార్‌ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై ఎండి ఆసిఫ్ జానీ నిర్మాతగా వ్యవహారి స్తున్నారు. శివకల్యాణ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. ఈచిత్రం శంషాబాద్‌లో జరిగిన చివరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తిచేసుకుంది.. పల్లెటూరు రివెంజ్ కామెడీ జోనర్‌లో మొదటిసారి మహబూబ్‌నగర్ స్లాంగ్‌లో తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో దాదాపు 90శాతం కొత్త నటీనటులే కన్పిం చారు.. చిత్ర దర్శకుడు శివకల్యాణ్‌మాట్లాడారు.. 12 ఏళ్లుగా తెలుగులోఎన్నో సినిమాలకు అసి స్టెంట్ డైరెక్టర్‌గా , డైలాగ్ రైటర్‌గా పనిచేసిన నాకు దర్శకుడిగా మొదటి సినిమాఅన్నారు.. నన్ను నా కథను నమ్మిన నిర్మాత అసిఫ్ జానీకి ఎపుడూ కృతజ్ఞుడిగా ఉంటున్నానని అన్నారు. నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, బలమైన కథ, సహజమైన పాత్రల ఉన్న ఈచిత్రాన్ని క్వాలిటీగా ఊపొందించటానికి ఎక్కడా, ఏమాత్రం కాంప్రమైజ్ అవలేదని అన్నారు..

## మాతృదేవోభవ..

అమ్మ అనే పిలుపులో ఉన్న మాధుర్యం
తరతరాల మానవ చరిత్రకు మొదటి సోపానం
జన్మనిచ్చి తల్లి ఆశీస్సులు
కన్నబిడ్డలకు శ్రీరామ రక్షలు..
మొదటి పిలుపు మానవ సంబంధాలకు
అసమాన శక్తిని పెంచే అమృత ఫలం..
ఆప్యాతానురాలకు మూల మంత్రం
అమ్మ అనే పదమే..
అవనిపై అనురాగమూర్తి
సృష్టి ఉన్నంత వరకు మనకు స్ఫూర్తి
మన ఎదుగుదలకు నిరంతరాయంగా
తన శ్రమనే పెట్టుబడి పెట్టి తాను మాత్రం
పస్తులుంటూ మనకు తిండి పెట్టే
వాత్సల్యమూర్తి అమ్మ..
అమ్మ అనే పదం లేనిదే
ఈ సృష్టికి అర్థమే లేదు.
ఆమె అమృత క్షీరధారలు గ్రోలని
అశువులే లేవు..
తన ప్రేమను ఆస్వాదించని శిశువులు లేరు



అందుకే అమ్మంటే అమృతం
ఆమెను గౌరవించాలి అనునిత్యం..
ఆమె మాతృత్వాన్ని పూజించాలి.
ఆమె అనురాగాన్ని ఆస్వాదించాలి..
ధరణిపై మానవ చరిత్ర పుటల్లో
చెరగని తరగని సువర్ణ సంతకం అమ్మ..
ఆమె హృదయ కోవెలలో
విరిసిన పుష్పాలు మనమే
కంటతడి రానీయక కంటిపాపలా
కాపాడే బాధ్యత మనది
అదే తరతరాలకు ఆరసత్వ సువర్ణ నిధి..

**- రేపాక రఘునందన్**

# 'అమ్మే ఈ జగతికి మూలం'








**ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడలరు అమ్మ అనురాగం కన్నా తీయని రాగం/ అమ్మేగా తొలిపలుకు నేర్చుకున్న భాషకి/అమ్మేగా ఆది స్వరం కాలమనే పాటకి' అన్నారు ఓసివి మహాకవిగారు నిజమే కదండీ అమ్మ అనే పదం గురించ ఇఎంత వర్ణించినా ఇంకా ఏదో మిగిలే ఉంటుంది.**

ఇంకా గొప్పగా చెప్పాలంటే అమ్మ భాషకు అందని భావం. ఎన్ని జన్మలైనా తీర్చుకోలేని రుణం. కనిపించే దైవం అమ్మ. అందుకే అందమైన ప్రేమ అమ్మ. అలుపెరగని ఓర్పు అమ్మ, అంతులేని అనురాగం అమ్మ, అరుదైన కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అరుదైనా కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అలుపెరగని ఓర్పు అమ్మ, అంతులేని అనురాగం అమ్మ, అరుదైన కావ్యం అమ్మ, అద్భుతమైన స్నేహం అమ్మ, అరుదైన ప్రాణం అమ్మ. ఇంకా చెప్పాలి అంటే పదాలు తెలియని ప్రేమకు అమృత వాక్యం. ఓ అందమైన అనుభమైన అనుభూతి, ఓ అనుబంధం, ఓ అప్యాయత, ఓ ఆత్మీయత.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రపంచంలోనే అందమైన అద్భుతమైన పదాలన్ని అమ్మకే సొంతం.

మాతృదినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు వివిధ తేదీల్లో జరుపుకుంటారు. ఎక్కువగా మార్చిలో కానీ మే నెలలో కానీ జరుపుకుంటారు. మనదేశంలో మాత్రం మే నెల రెండవ ఆదివారం రోజున జరుపుకుంటాము. అమ్మకు నలభై దేశాలకు పైగా అనుసరిస్తున్నాయి. ఈ వేడుకలని కుటుంబ సభ్యులందరు కలిసి జరుపుకుంటూ అమ్మకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ పూజించుకునే గొప్ప సందర్భం. ఇలా జరుపుకునే పండుగలు ఎన్నో ఉన్నాయి. వాటిలో మాతృదినోత్సవానికి అగ్ర తాంబూలం ఇచ్చారనే చెప్పాలి. ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు మారతాయోకానీ అమ్మ ప్రేమ మాత్రం అజరామజరం. అమ్మ అన్నది ఒక కమ్మని మాట/ ఆది ఎన్నెన్నో తెలియని మమతల మూట.. తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకు/ ఆ తల్లి సేవ చేసుకున్న బ్రతికే బ్రతుకు/ అన్నారు ఓ సినీ మహాకవిగారు. నిజమే కదండి అమ్మ మాట కమ్మని మాట అని గుర్తుచేసుకొని తల్లికి సేవ చేసుకుంటూ తల్లిప్రేమని సొంతం చేసుకోవడానికి పైన చెప్పిన విధంగా మాతృమూర్తులకు ఓ రోజు కేటాయించి మాతృదినోత్సవాన్ని ఓ పండుగలాగా జరపుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం. అంటే ఆ రోజు మనమంతా మన తల్లులకి ప్రత్యేకమైన గుర్తింపుని ఇస్తున్నాము ఆమె అంబరాన్నంటే సంబరాలు చేయాలి. ఇది మన పిల్లలకు కూడా నేర్పిస్తే వాళ్ల కూడా మనకి మంచి గుర్తింపునిస్తారు. వాళ్ల పిల్లలు కూడా దీన్నే అనుసరిస్తారు. మనం మన స్నేహితులు, బంధువులు వీళ్ళలో ఎవరు కొంచెం ఎదిగినా మనలో గిల్టీ ఫీలింగ్ అనేది కొంచెమైనా కలుగుతుంది. అదే పిల్లలు ఎంత ఎత్తు ఎదిగినా తల్లి మనసు మాత్రం



ఆకాశమంత ఎత్తుకు ఉప్పొంగిపోతుంది. అటువంటి తల్లి రుణం ఎన్ని జన్మలైన తీర్చుకోలేము. కనీసం ఈ రోజైనా తల్లి రుణం కొంతలో కొంతైనా తీర్చుకోవడానికి వచ్చిన గొప్ప సదవకాశంగా భావించాలి. అమ్మ ఔన్నతాన్ని చాటుతూ మాతృమూర్తులందరికి పాదాభివందనం చేద్దాం.

నవ మాసాలు మోసి పెంచిన కన్న తల్లిని పిల్లలు ఎప్పుడూ ఆరాధిస్తూ 'మాతృదేవోభవ' అని గౌరవించాలి. ఈ సృష్టిలో అన్ని బంధాల్లోకెల్లా పేగు బంధం గొప్పది. అందుకే అహర్నిశలు బిడ్డల కోసం కష్టపడుతూ ప్రేమానురాగాలని రంగరించి మరీ మనకి అందించి పెంచి పెద్ద చేసే అమ్మ ఎన్ని కష్టాలెదురైనా బిడ్డల సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. పిల్లలు చేసే ప్రతి పని విజయవంతంగా, ఫలవంతంగా, శుభప్రదం కావాలని బిడ్డలు తమకంటే గొప్పగా ఎదగాలని, సద్గుణాలతో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటుంది అమ్మ మనసు. కంటిపాపలాంటి తన బిడ్డకు చిన్న గాయమైనా ఆ తల్లి మనసు విలవిల్లాడుతుంది. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక తనకు బదులుగా అమ్మని మనకు అందించాడు. దేవుడే లేడని మనిషన్నాడు/అమ్మే లేదనే మనషి అసలు ఉండదు/ అందుకే ఈ ప్రపంచ యావత్తు తల్లికిచ్చిన బంధం మరే బంధానికి ఇవ్వదు.

అందుకే అమ్మ లాలి పాట, అమ్మ ఒడి వెచ్చదనం.. అమ్మ ఇచ్చే ఓదార్పు, ప్రేమ, ఆనందం, అప్యాయత, అనురాగం, మమకారం కలిగించే సంతోషానికి ప్రపంచంలో మరేవీ సాటిరావు. పెదవి నుంచి పలికే మాటలన్నింటిలో తీయని పదం అమ్మ ఒక్కటి అంటూనే అమ్మ కదిలే దేవత అన్నారు పెద్దలు. నిజంగా అమృతం ఎలా ఉంటుందో తెలియదు కానీ అమ్మ ప్రేమ ముందు అది దిగదురుపేనని చెప్పాలి. కష్టమొస్తే శిశువైనా, పశుపక్షాదులైన తల్లి బడికే పరుగులు తీయాలి. అమ్మ అనే పదానికి అంతటి మహత్యం ఉంది. బ్రహ్మ దేవుడు సృష్టించిన వాటిల్లో కూడా అమ్మని మించిన అపురూపమైనదేదీ లేదు. నిజం చెప్పాలంటే బ్రహ్మదేవుడు అమ్మని సృష్టించలేదు. అమ్మే బ్రాహ్మని సృష్టించింది. బ్రహ్మ కూడా అమ్మ కడుపు నుండే పుట్టాడు. మన పెద్ద వాళ్లు సైతం మాతృదేవోభవ/ పితృదేవోభవ/ అంటూనే అమ్మకే పెద్ద పీట వేశారు. అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే/ అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/ అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అమ్మ అనురాగం ఇక నీది నాది అంటూ గొప్పగా చెబుతారు. అందుకే అమ్మ అనురాగం మన అందరిదీ అంటాను నేను. కానీ నేటి ఆధునిక యుగంలో కొందరు జన్మనిచ్చిన అమ్మని మర్చిపోతున్నారు. బాల్యం నుంచి నడక, నడత, జ్ఞానం నేర్పించిన అమ్మని భారంగా చూస్తున్నారు. పట్టెడన్నం పెట్టలేక నిర్దయగా వృద్ధాశ్రమాలకు తరలిస్తున్నారు. వద్దు అలా చేయొద్దు. వాళ్ళ వయసు వచ్చాక మన పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించండి. అమ్మని మన బిడ్డలా చూసుకుందాం. మనకందించిన ప్రేమలో కాస్త తనకి తిరిగి ఇచ్చినా చాలు తన కష్టాన్నంతా మర్చిపోతుంది. అంతకు రెట్టింపు ప్రేమను మనికి తిరిగి ఇస్తుంది. అందుకే మా మాతృదినోత్సవం రోజున మన మాతృ మూర్తిని సంతోషపెట్టి తనతో కాస్త సమయం గడుపుదాం. అప్పుడు మనందరికీ ప్రతిరోజు మాతృదినోత్సవమే. అమ్మ నీకు వందనం అభినందనం.

**- పింగళి భాగ్యలక్ష్మి.**

---

**పిల్లలు మన మాట వింటున్నట్టే ఉంటారు. కానీ వినరు. వాళ్ల చేయాలనుకున్నదే చేస్తారు. కారణం మనం వాళ్లకి చెప్పాల్సిన విధంగా చెప్పటం లేదు కాబట్టి..**

# ఇలా చెబితే వింటారు..



▸ పిల్లల ముందు పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వాలనుకోవద్దు. ఏం చెప్పినా సూటిగా, సుత్తి లేకుండా చెప్పండి. అదే వాళ్లకు అర్థమౌవుతుంది. మీరు సుదీర్ఘంగా చెప్పే మాటల్ని వాళ్ల ఏ మాత్రం బుర్ర కెక్కించుకోరు సరికదా.. 'అమ్మ ఏం చెప్పినా ఇంతే బోర్ అనుకుంటారు.

▸ 'చిన్నీ అది చెయ్యకు', 'బుజ్జీ ఇలా చెయ్యకు'.. ఇలా మాట్లాడటం మానేసేయండి. పిల్లలకు చెప్పేటప్పుడు 'ఇది చెయ్యి'.. 'ఇలా చెయ్యి'.. అలాంటి సానుకూల పదాలనే వాడాలి. అప్పుడే పిల్లలతో మీరు అనుకున్న పనులు చేయించ గలరు.

▸ గౌరవం ఇచ్చిపుచ్చు కోవడం అనేది పెద్దవాళ్ల విషయంలోనే కాదు. పిల్లల విషయంలోనూ వర్తిసు_ంది. మీరు చెప్పింది వాళ్ల వినాలని మీరు కోరుకున్నట్టే.. వాళ్ల కూడా తాము చెప్పేది అమ్మానాన్నలు వినాలనిఅనుకుంటారు. కాబట్టి వాళ్ల చెప్పేది మనసుపెట్టి వినండి.

▸ 'హోం వర్క్ చెయ్?' 'అన్నం తిను' ఇలా పిల్లలకి ఎప్పుడూ హుకుంలు జారీ చేయకండి. అదే మాటని ఇలా చెప్పి చూడంఇ. 'హోంవర్క్ ఇప్పుడు చేస్తావా?.. కాసేపున్నాక చేస్తావా? ఇలా రెండు ఆప్షన్‌లు ఇస్తే ఏదో ఒకటి ఎంచుకుంటారు. ఎండింట్లో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉన్నందుకూ, సొంతంగా నిర్ణయం తీసుకున్నందుకు సంతోషపడతారు. ❑

---

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

---

# వేసవిలో శక్తినిచ్చే జావ

వేసవి కాలంలో ఎక్కువగా అల సి పోతుంటాం. చిన్న పని చేసినా నీరసం వచ్చేస్తుం టుంది. అలాంటప్పుడు కాస్త జావ తాగితే చాలు. రోజంతా ఉత్సాహంగా పనిచేసుకోగలుగుతాం. ఇంకెందుకాలస్యం. రకరకాల జావలను మీరూ ప్రయత్నించండి మరి.

వేసవికాలంలో ఎక్కువగా అలసిపోతుంటాం. చిన్న పని చేసినా నీరసం వచ్చేస్తుంటుంది. అలాంటప్పుడు కాస్త జావ తాగితే చాలు. రోజంతా ఉత్సాహంగా పనిచేసుకోలుగుతాం. ఇంకెందుకాలస్యం రకరకాల జావలను మీరూ ప్రయత్నించండి మరి.



## రాగి జావ

**కావల్సినవి :** రాగిపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, బెల్లం-చిన్నముక్క, పాలు-అరకప్పు, యాలకులపొడి చిటికెడు,

**మజ్జిగజావ, కోసం :** రిగిపిండి రెండు టేబుల్‌స్పూన్లు, మజ్జిగ-కప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయ-ఒకటి, జీలకర్ర పొడి- చిటికెడు, కొత్తిమీర, కరివేపాకు తరుగు-కొద్దిగా, ఉప్పు-తగినంత.

**తయారీ :** రాగిపిండిని అరకప్పు, నీళ్లలో ఉండలు లేకుండా కలిపి పక్కన పెట్టుకోవాలి. మందపాటి గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి మరగనివ్వాలి. ఇప్పుడు ముందుగా కలిపి పెట్టుకున్న రాగిపిండి మిశ్రమాన్ని మరుగుతున్న నీళ్లలో కలిపి సన్నని మంట మీద ఉండలు కట్టకుండా ఐదు నుంచి ఎనిమిది నిమిషాలపాటు ఉడికించాలి. జావ తియ్యగా కావాలంటే కొద్దిగా బెల్లం, అరకప్పు పాలు, చిటికెడు యాలకుల పొడి వేసుకుని రెండు నిమిషాలపాటు ఉడికించాలి. మజ్జిగతో కావాలంటే.. జావ తయారైన తర్వాత పల్చటి మజ్జిగ, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, జీలకర్ర పొడి, కొత్తిమీర, కరివేపాకు తరుగు చేర్చాలి.

## బార్లీ జావ..



**కావాల్సినవి :** బార్లీగింజలు-పావుకప్పు, మజ్జిగ-కప్పు, దానిమ్మ గింజలు-గుప్పెడు, ఉప్పు తగినంత.

**తయారీ :** బార్లీ గింజలను కడిగి నీళ్లపోసి ఆరు నుంచి ఎనిమిది గంటలపాటు నానబెట్టాలి. ఇలా చేస్తే త్వరగా ఉడుకుతాయి. ఈ గింజలను కుక్కర్‌లో వేసి ఏడు నుంచి ఎనిమిది విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించాలి. పూర్తిగా చల్లారిన తర్వాత వడపోసి పటిక బెల్లం, నిమ్మరసం కలిపి తాగొచ్చు. పనల్చటి మజ్జిగ కలిపి దానిమ్మ గింజలు వేసుకుని కూడా తాగొచ్చు. మజ్జిగకు బదులుగా పుచ్చకాయ రసం ఫైనాపిల్ రసం కలిపి తాగినా చాలా రుచిగా ఉంటుంది.

## సత్తు జావ

**కావాల్సినవి :** సత్తుపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ఒక్కోటి చొప్పన, నిమ్మరసం-టేబుల్‌స్పూన్, నల్లఉప్పు-చిటికెడు

**తయారీ :** సత్తుపిండిని నూనె వేడిచేసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. రెండు గ్లాసుల నీటిలో సత్తుపిండిని కలిపి దీన్ని ఉల్లిపాయల్లో వేసి మిశ్రమం గట్టి పడేంత వరకు ఉడికించుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. చివరగా నిమ్మరసం పిండాలి. తియ్యటి సత్తుకోసం: రెండు గ్లాసుల నీళ్లలో సత్తుపిండి వేసి ఉడికించాలి. దీంట్లో పంచదార/ బెల్లం పొడి వేసిబాగా కలపాలి. దీన్ని పేదవారి ప్రొటీన్ అని కూడ అంటారు. ఎండలో పనిచేసే వారికి వడదెబ్బ నుంచి సత్తు రక్షణ లభిస్తుంది.



## సగ్గు బియ్యం...

**´¢lÌI$N :** సగ్గుబియ్యం-నాలుగు టేబుల్‌స్పూన్లు, పాలు-అరకప్పు, పంచదార-టేబుల్‌స్పూన్, ఉప్పు చిటికెడు.

**తయారీ :** సగ్గుబియ్యాన్ని రెండు, మూడు గంటలసేపు నానబెట్టుకోవాలి. నాలుగు కప్పుల నీళ్ల పోసి బాగా మెత్తబడేంతవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత పాలు, పంచదార, ఉప్పు కలపాలి. . ఇది ఎండాకాలంలో వచ్చే నీళ్ల విరేచనాలను అరికట్టడానికి బాగా



ఉపయోగపడుతుంది. అయితే పాలు కాకుండా పెరుగుగానీ మజ్జిగగానీ కలపాలి. ఉడికేటప్పుడే జీలకర్ర లేదా పొడి వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ❑

---

# దేవుడు ఏది చేసినా మన మంచికే..

'మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిగాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రతికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను' (ఆది 50:20). యోసేపును అతని అన్నలు ఎంతగానో హింసించారు. అంతేకాదు, అతడిని ఇష్మాయేలీయులకు 20తులముల వెండికి అమ్మివేశారు.



తర్వాత ఐగుప్తు దేశానికి చెందిన పోతీఫరునకు ఆ మిద్యానీయులు యోసేపును అమ్మి వేశారు. దీంతో యోసేపు తన తల్లిదండ్రులను, అన్నలను, తన స్వదేశాన్ని వదిలే ఐగుప్తులో జీవించాల్సి వచ్చింది. అయితే దేవుడు అతడికి తోడై ఉన్నాడు. నిజమే దేవుడు మనకు తోడై ఉంటే చాలు, ఎన్ని ఇబ్బందులు, బాధలు వచ్చినా ఆయనే మనపక్షాన పోరాడుతాడు. మనల్ని రక్షిస్తాడు. ఇదే జరిగింది యోసేపు విషయంలో. యోసేపు ద్వారా దేవుడు పోతీఫరును ఆశీర్వదించాడు. యోసేపు ద్వారా దేవుడు తనను దీవిస్తున్నాడని పోతీఫరు గ్రహించి, తన ఇంటి అంతటిపై అధికారాన్ని ఇచ్చాడు. అయినా యోసేపు అన్యాయంగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇందుకు యోసేపు చింతించి ఉండవచ్చు. అయితే రెండేళ్ల గడిచిన తర్వాత యోసేపును దేవుడు ఫరో రాజు తర్వాత రెండో అధికారిగా ఐగుప్తు దేశమంతటిపై నియమించాడు. ఐగుప్తు, దాని చుట్టుపక్కల దేశాలకు ఏడుసంవత్స రాలు తీవ్రమైన కరువు వచ్చింది. ప్రజలకు తినేందుకు ఆహారం లేదు. ఫరో రాజుకు అంతకు ముందే ఒక కల ద్వారా కరవు రాబోతుందని చెప్పాడు. ఈ కల భావాన్ని యోసేపు రాజుకు వివరించి చెప్పడం వల్ల, ఆ దేశస్తులు పండిన పంటను యోసేపు వద్దకు తీసుకొచ్చారు. యోసేపు ఆ పంటను పెద్దమొత్తంలో దాచిపెట్టాడు. కరవులో ఐగుప్తు దేశస్తులు చనిపోకుండా, ఆహారాన్ని భుజించగల్గారు. వీరు మాత్రమే కాదు యాకోబు సంతానం కూడా తినడం మాత్రమే కాదు, ఐగుప్తు దేశానికి వచ్చి, జీవించారు. ఇదే విషయాన్ని యోసేపు తన అన్నలకు వివరించి చెప్పాడు. అన్నలు యోసేపుకు అన్యాయం చేశారు. కానీ దేవుడే తన ప్రణాళిక ద్వారా యాకోబును, అతని సంతానాన్ని కాపాడేందుకు ముందుగా ఐగుప్తు దేశానికి యోసేపును పంపించాడు. అవును అన్నలు తనకు అన్యాయం చేశారని బహుశా యోసేపు బాధపడి ఉండవచ్చు. కానీ ఆ బాధనంతా దేవుడిపై వేశాడు. దేవుడి ప్రణాళికలు, ఉద్దేశాలు గొప్పవి. భవిష్యత్తులో మనకు ఏం జరుగుతుందో తెలియదు. కానీ దేవుడికి తెలుసు కాబట్టి, మనకు మేలు చేసేందుకే అని గుర్తించాలి. ప్రతికూల పరిస్థితుల్లో సైతం మనం దేవుడిపై విశ్వాసాన్ని ఉంచి, ముందుకు సాగిపోదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

---

# మీ ఉంగరాల జుట్టుకు..

**కొంత మంది అమ్మాయిల ముఖానికి అందాన్నిచ్చేవి ఉంగరాల జుట్టే అంటారు. అయితే శిరోజాలు రాలే సమస్య మొదలవడంతో తన జుట్టునెలా సంరక్షించు కోవాలో తెలియడంలేదామెకు. ఈ తరహా జట్టును కాపాడుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు సౌందర్య నిపుణులు.**

ఉంగరాల జుట్టును పరిరక్షించుకోవడం కాస్త కష్టమే. ఒత్తుగా ఉండటంతో ఈ జుట్టు ఎక్కువగా చిక్కుపడుతూ ఉంటుంది. పొడిగా మారిందంటే ఈ సమస్య పెరుగుతుంది. తలస్నానం చేసేటప్పుడు షాంపూ తక్కువగా వాడాలి. లేదంటే ఇందులోని సల్ఫేట్స్ శిరోజాలను పొడి బారేలా చేస్తాయి. సహజంగానే నొక్కుల జుట్టు ఉన్నవారికి పొడిగానే అనిపిస్తుంది. ఎక్కువ షాంపూ ఈ సమస్యను ఇంకా పెంచుతుంది. మాడుకు షాంపూ ఎక్కువగా



తగలకుండా శిరోజాలకు మాత్రమే వేయాలి. దువ్వెన లేదా బ్రష్‌తో కాకుండా చేతివేళ్లతోనే మృదువుగా రుద్దాలి. వేడినీటి స్నానం చేసినా, చివరిగా ఓ మగ్గు చన్నీటితో జుట్టును తడపాలి. ఇది జుట్టును బిగిసేలా కాకుండా మృదువుగా మారుస్తుంది. చివరిగా సీరం ఉపయోగిస్తే ఉంగారాల జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది. మృదువైన వస్త్రంతో తలను తుడిచి సహజంగా ఆరేలా చూడాలి.

**నూనెతో..** మాడుకు గోరువెచ్చని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనె మర్దనాతో ఈ విటమిన్, పాటీ యాసిడ్స్ రక్తప్రసరణను మెరుగుపరిచి కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే ఈ తరహా జుట్టు ఉన్నవారు మాడుకు మాత్రమే నూనె అంటేలా జాగ్రత్తపడాలి. లేదంటే నూనె జిడ్డు పోవడం కోసం ఎక్కువగా షాంపూ వాడాలి. దాంతో మళ్లీ పొడిబారే సమస్య ఎదురవుతుంది. ఆరకుండా.. తల స్నానం తర్వాత తడి జుట్టును దువ్వెనతో దువ్వకూడదు. చేతి వేళ్లతో చిక్కును వీలైనంత విడదీయాలి. లేదంటే జుట్టు దెబ్బతినే ప్రమాదం ఉంది. పూర్తిగా ఆరనివ్వకుండా, అలాగే తడి ఎక్కువగా లేకుండా పెద్ద దువ్వెనతో దువ్వితే చిక్కు పోతుంది. రకరకాల హెయిర్‌స్టైల్స్ కోసం బిగుతుగా బ్యాండ్స్‌ను ఉపయోగించినా శిరోజాలు రాలే సమస్య ఎదురవుతుంది. ప్రతి సారీ డ్రయర్ వాడితే శిరోజాలు పొడిబారి, చివర్లు చిట్లిపోతాయి. మృదుత్వాన్ని కోల్పోయి సహజ అందానికి దూరమవు తాయి. తరచూ ట్రిమ్ చేయించుకోవడమూ మంచిది కాదు. ఇది శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ❑

# లక్నో దెబ్బకు తేలిపోయిన సన్‌రైజర్స్!



## ఏడు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్ ఆశలకు గండిపడింది. ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ హిట్టర్ల దెబ్బకు సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ 182 పరుగులుచేయగా ఛేదనలో ప్రేరక్ మన్కడ్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్స్‌లు సాధించాడు.నికొలస్ పూరన్ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగడంతో లక్నోటీమ్ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులువుగాఛేదించేసింది. సీజన్‌లో 11వ మ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కి ఇది ఏడో ఓటమి కాగా మూడు మ్యాచ్‌లను మాత్రమే లీగ్‌దశలో హైదరాబాద్ ఆడుతుంది. ఈ మూడింట్లోగెలిచినా ప్లే ఆఫ్స్‌కు కష్టమే. మరోవైపు 12వ మ్యాచ్ ఆడిన లక్నోజట్టు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్ నాలుగులోకి దూసుకుపోయింది. 183 పరుగుల ఛేదనలో లక్నోటీమ్‌కి పేలవమైన ఆరంభం లభించింది ఓపెనర్ కైల్‌మేయర్స్ 14 బంతులాడి కేవలం రెండు పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ డికాక్‌కూడా 19 బంతుల్లో 29 పరుగులుచేసి వికెట్‌నష్టపోయాడు. మూడోనెంబరులో వచ్చన మన్కడ్‌చివరివరకూ క్రీజులో నిలిచి బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆతనికి మిడిల్ ఓవర్లలో మార్కస్ స్టొయినిస్ 40 పరుగులతో కొంత ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేసిన స్పిన్నర్ అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో రెండు సిక్సర్లుకొట్టి మూడో బంతికి స్టొయినిస్ ఔట్ అయిపోగా తర్వాతక్రీజులోకి వచ్చిన పూరన్ వరుసగా మూడు సిక్సర్లు బాదేసాడు. దాంతో ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి ఇక్కడే మ్యాచ్ లక్నోవైపు మారింది. అంతకుముందు హెన్రిచ్‌క్లాసెన్ 47 పరుగులు, అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ 36 పరుగులు చేశారు. అబ్దుల్‌సమద్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. లక్నోబౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, యుధ్వీర్, ఆవేశ్‌ఖాన్, యశ్‌ఠాకూర్, మిశ్రా తలో వికెట్‌తీసారు.



# ఉప్పల్‌లో కైల్‌మేయర్స్ వింత నోబాల్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కైల్‌మేయర్స్ వింత నోబాల్ విసిరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ రెండో ఓవర్‌ని కైల్‌మేయర్స్ వేసాడు. ఆ ఓవర్‌లోని ఐదో బంతిని ఓపెనర్ అభిషేక్‌శర్మ మిడ్‌వికెట్‌దిశగా హిట్‌చేసి సింగిల్ తీయగా ఆ బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. దాంతో కైల్ మేయర్స్ తానుచేసిన తప్పు ఏంటో అర్థంకాక అంపైర్‌వైపు చూసాడు. ఐదో బంతిని క్రీజులోపలే పాదం ఉంచి విసిరాడు. అలాగే బీమర్‌కూడా కాదు. మరి ఎందుకు నోబాల్ ఇచ్చాడని ప్రశ్నార్థకంగామేయర్స్ చూసాడు. అయితే రిప్లేలోకానీ అసలు విషయం ఆతనికి తెలియరాలేదు. కైల్‌మేయర్స్ బంతిని విసిరే క్రమంలో రిటర్న్ క్రీజుపై పాదం ఉంచాడు. వికెట్లకు అటూ ఇటూ ఉండే రిటర్న్ క్రీజుపై పాదం ఉంచి బౌలర్ బంతి విసరకూడదు. రూల్ 21.5.1 ప్రకారం అలా బౌలర్ రిటర్న్‌క్రీజులో పాదం ఉంచి బంతిని విసిరితే దాన్ని బ్యాక్‌ఫుట్‌నోబాల్‌గా అంపైర్లుప్రకటిస్తారు. అలాగే ఫ్రీ హిట్‌ఛాన్స్‌కూడా బ్యాటింగ్ టీమ్‌కి ఇస్తారు. ఈరోజు మ్యాచ్‌లో కైల్‌మేయర్స్ విసిరిన ఫ్రీహిట్ బంతికి అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ కనీసం ఒక్కపరుగుకూడా చేయలేకపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కైల్‌మేయర్స్ బౌలర్‌గా కూడా సత్తాచాటుతున్నాడు. పవర్‌ప్లేలోనేకాదు డెత్‌ఓవర్లలోనూ ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ లక్నో టీమ్‌కి సాయంచేస్తున్నాడు. అయితే పొదుపుగా బౌలింగ్‌చేస్తున్నా వికెట్లు తీయలేకపోతున్నాడు.

# ఆ సెంచరీ తర్వాత అతికష్టంగా నవ్వాను

## తన మనోగతం వెల్లడించిన కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ సాధించిన తర్వాత అతికష్టంగా నవ్వానని టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. ఈ సెంచరీకోసం తాను రెండేళ్లకుపైగా నిరీక్షిం చాల్సివచ్చిందని, ఎన్నో బాధలు ఎదుర్కొనాల్సి వచ్చిందని తెలిపాడు. 2019 బంగ్లాదేశ్‌పై టెస్ట్ సెంచరీ తర్వాత విరాట్ మూడేళ్ల పాటు ఒక్కసెంచరీ కూడా చేయలేక పోయాడు. అర్థసెంచరీలు సాధించినా వాటిని సెంచరీలుగా మార్చడంలో విఫలం అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ కూడా కోల్పోయిన కోహ్లీ జట్టులో చోటుకోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకున్నాడు. నెలరోజులపాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ గత ఏడాది టి20 ఫార్మాట్‌లోజరిగిన ఆసియాకప్ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్‌పై సెంచరీసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో కోహ్లీకి తొలి శతకం కూడా అదేకావడం విశేషం. ఇది విరాట్‌కోహ్లీకి 71వ అంతర్జాతీయ సెంచరీ. ఆ తర్వాత వన్డేల్లోకూడా వెంటవెంటనే సెంచరీలు చేసి పాత కోహ్లీని గుర్తుచేసాడు. ఒక టివిలో ప్రసారం అవుతున్న లెట్‌దేర్‌బి స్పోర్ట్ అనే కార్యక్రమంలో విరాట్‌కోహ్లీ ఆ సెంచరీని మళ్లీ గుర్తుచేసుకున్నాడు. 94 పరుగుల వద్ద ఉన్నపుడు ఒక్కటే అనుకున్నానని, ఎలాగైనా సెంచరీ సాధించాలని తర్వాత బంతిని సిక్స్‌గా మలిచానని, సెంచరీ పూర్తికాగానే అతికష్టంగా నవ్వానని, ఎందుకంటే దాదాపు రెండేళ్లకుపైగా దీనికోసం ఎదురుచూసానని ఇందుకేనా నేను బాధపడిందని అప్పుడు అనిపించిందని కోహ్లీ అన్నాడు. ప్రస్తుతం 75 సెంచరీలు, వన్డేల్లో 46, టెస్టులు 26, టి20ల్లో ఒకటితో ఉన్న కోహ్లీ సచిన్ వందసెంచరీల రికార్డును దాటలంటే ఇంకా 25 సెంచరీలు చేయాలి. వన్డేల్లో మరోనాలుగుచేస్తే సచిన్ 49 సెంచరీలరికార్డును లాగేస్తాడు. వన్డే ప్రపంచకప్, ఆసియాకప్‌లున్నందున సచిన్‌రికార్డుబ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని కోహ్లీ ఫాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# సైబర్‌క్రైమ్‌కు సచిన్ ఫిర్యాదు



**ముంబయి:** తన పేరును అక్రమంగా ఉపయోగిస్తూ దుర్వినియోగంచేస్తునన ఒక మెడికల్‌కంపెనీపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిర్యాదుచేసాడు. సచిన్ అనుమతిలేకుండా ఆతడి ఫోటోలతోపాటు వాయిస్‌ను కూడా ప్రమోషన్స్ కోసం ఈ మెడికల్‌కంపెనీ ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఈ మెడికల్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సచిన్ టెండూల్కర్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. సచిన్‌హెల్త్ డాట్‌ఇన్ పేరుతో డ్రగ్‌కంపెనీ వెబ్‌సైట్‌నేర్పాటుచేసింది. సచిన్‌ఫోటోను ఉపయోగిస్తూ తమ సంస్థకు చెందిన మెడికల్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు సమాచారం. సచిన్ వాయిస్‌ను డబ్బింగ్‌ద్వారా ఉపయోగిస్తూ ప్రమోషన్స్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. తనపేరును ఉపయోగించుకునేలా ఈ సంస్థకు సచిన్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిసింది. తన అనుమతిలేకుండా పేరుతో పాటు వాయిస్ ఫోటోగ్రాఫ్స్ వాడుతున్న మెడికల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటూ సచిన్ వెస్ట్ రీజియన్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేసాడు. సచిన్ వన్డేలకు 2012లోను, టెస్టులకు 2013లోను రిటైర్‌మెంట్‌ప్రకటించాడు. అయినా అతడికి ఉన్న ఇమేజ్‌మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కోబ్రాండ్ ప్రమోషన్‌కోసం సచిన్ ఏడునుంచి ఎనిమిదికోట్ల వరకూ తీసుకుంటున్నట్లు సమాచారం. కోహ్లీ,ధోనీ తర్వాత బ్రాండ్స్‌ద్వారా అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జిస్తున్న క్రికెటర్‌గా సచిన్‌నిలుస్తున్నాడు.

# ఎయిర్‌పోర్టులో చాహాల్ అల్లరి

**న్యూఢిల్లీ:** యుజ్వేంద్రచాహాల్ క్రికెట్ అభిమానులకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరంలేని పేరు. తన స్పిన్ మాయాజాలంతో టీమిండియాకు ఎన్నో మరుపురాని విజయాలు తెచ్చాడు. ఐపిఎల్ లీగ్‌లో అత్యధిక వికెట్లుతీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మైదానంలో తన బౌలింగ్‌తో ఆకట్టుకునే ఈస్పిన్నర్ తన చేష్టలతో అభిమానులను ఎంటర్‌టైన్‌చేస్తాడు. సోషల్‌మీడియాలో మంచి యాక్టివ్. ఈ ఐపిఎల్‌లోతన తోటిఆటగాడైన రూట్‌తోకలిసి డ్యాన్స్‌చేసిన విడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహాల్‌జోరూట్‌తో కలిసి మరో సరదారీల్‌చేసాడు. చూసేందుకు చిన్నగా కనిపించే చాహాల్ ఎయిర్‌పోర్టులో సూట్‌కేస్ ట్యాక్సీలో ప్రయాణించాడు. ఇదేంటి అని ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోరూట్ చాహాల్ కూర్చుని ఉన్న సూట్ కేసును తోసుకుంటూ వెళుతునానడు. దానిపై కూర్చుని చాహాల్‌చేసే చేష్టలుచూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లండన్‌లో ఆసియాకప్!

## పాక్ బోర్డు కొత్త ప్రతిపాదన



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఆతిథ్యంపై గడచిన కొన్నిరోజులుగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. షెడ్యూలు ప్రకారం ఈ మెగా టోర్నీ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉండగాభద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో అడుగుపెట్టేది లేదని చెప్పింది. దీనితో మరో ఆప్షన్ లేని పాక్ టీమిండియా ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికపై అంటే యుఎఇలో నిర్వహిస్తామని ప్రతిపాదిస్తూనే వన్డేప్రపంచకప్‌కోసం తాముకూడా భారత్‌లో పర్యటించమని మెలికపెట్టింది. తాము భారత్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే టీమిండియా సైతం పాక్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లు ఆడాలని ప్రకటించింది. ఈమధ్యలో ఎసిసి మిగతా సభ్యదేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్‌లు యుఎఇలో ఆసియాకప్ జరిగే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని, యుఎఇలో ఆడలేమని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో పిసిబి చీఫ్ నజమ్‌సేథి కొత్తప్రతిపాదన తెచ్చాడు. ఆతిథ్య హక్కులు తమవే కాబట్టి వేదికను ఎంచుకునే అధికారం తమకే ఉంటుందని చెపుతూ ఆసియాకప్ 2023ను పాక్, యుఎఇ, శ్రీలంకల్లో కాకుండా ఇంగ్లండ్‌లోనిర్వహిస్తే బాగుంటుందన్నాడు. పిసిబి బాస్‌కొత్తప్రతిపాదనపై ఇపుడు ఎసిసి సభ్యదేశాల స్పందన ఎలా ఉంటుందన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది.

# వాణిజ్యం

# మింట్ నుంచి నేరుగా స్వచ్ఛమైన వెండి, పసిడి

**న్యూఢిల్లీ, మే 13:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది తమ డబ్బును సురక్షితమైన స్వర్గంగా భావించే బంగారంలోకి మళ్లిస్తున్నారు. పైగా భారతీయులకు బంగారానికి మధ్య ఉన్న సంబంధం విడదీయలేనిది. ఈ క్రమంలో బంగారం, వెండి కొనుగోలును సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం మంచి అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఇప్పుడు నేరుగా భారత ప్రభుత్వ మింట్ నుంచి గోల్డ్, సిల్వర్ నాణేలను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రమంలో పసిడి ప్రియులు 2.5 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు నాణేల ధరలను కనుగొనవచ్చు.



ఎవరైనా స్వచ్ఛమైన బంగారం, వెండిని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు నేరుగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. దేశంలోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, నోయిడా, కోల్‌కత్తాలోని ఐదు ప్రదేశాల్లో మింట్ విక్రయ కేంద్రాలను సందర్శించి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అలాగే భారతీయ ప్రభుత్వ మింట్ అధికారిక డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఇండియా గవర్నమెంట్ డాట్‌ఇన్ నుంచి వినియోగదారులు బంగారం, వెండి నాణేలను కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు లేదా నగదు చెల్లింపు ఆప్షన్లను వినియోగించుకునేందుకు వెసులుబాటు ఉంది. భారతప్రభుత్వ మింట్‌లో ముద్రించి దేశంలో విక్రయించబడే నాణేలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ ప్రకారం నాణ్యత ధృవీకరణను పొందుతాయి. నాణేలు 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను కలిగి ఉంటాయి. బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా పనిచేస్తూ, పెట్టిన పెట్టుబడి మొత్తాన్ని స్థిరంగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండి వంటి లోహాలను చేర్చుకుంటుంటారు.

# వడ్డీరేట్లు పెంచిన బ్యాంకు ఆఫ్ బరోడా!

**న్యూఢిల్లీ, మే 13:** ప్రభుత్వ రంగ బ్యాంకు ఆఫ్ బరోడా తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయించింది. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్యాంకు ఆఫ్ బరోడాలో సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలపై కనిష్టంగా 3శాతం నుంచి గరిష్టంగా 7.05శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు 3.50శాతం నుంచి 7.55 శాతం వడ్డీ రాబడిని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివ రాల ప్రకారం, సాధారణ ఖాతా దారులకు 7-45రోజులకు 3శాతం, 46-180 రోజులకు 4.5శాతం, 181-210 రోజులకు 5.25శాతం, 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై 5.75శాతం, 1-2 యేళ్లకు 6.75శాతం, 2-3 యేళ్లకు 7.05శాతం, 3-10యేళ్లకు 6.50 శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాల వ్యవధులపై అదనంగా 0.50శాతం వడ్డీఆదాయం లభిస్తుంది. 399 రోజుల కాల వ్యవధి కలిగిన ప్రత్యేక డిపాజిట్ పథకం 'బరోడా తిరంగా ప్లస్'కు అధికంగా 7.25 శాతం వడ్డీ ఇవ్వనుంది.

# దిగుమతి పన్నులు ఎగ్గొట్టిన 24 పెద్ద సంస్థలు..

**న్యూఢిల్లీ, మే 13:** ఇండియన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీగా పన్ను ఎగవేతదారులను గుర్తించాయి. ఇందులో దాదాపు 24 పెద్ద దిగుమతిదారులు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ బడా దిగుమతిదారులు ప్రభుత్వానికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అంటే రూ.11వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టిని ఎగ్గొట్టినట్లు అధికారులు కనుగొన్నారు. పన్ను ఎగవేసిన వాటిలో ఉక్కు, ఫార్మాస్యూటికల్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లోని కొన్ని కంపెనీలు ఇందులో ఉన్నట్లు వెల్లడైంది. పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రూపొందించిన డేటా ఆధారంగా పన్ను మోసం బయటపడింది. మొత్తం 24 పెద్ద దిగుమతిదారులు రూ.11వేల కోట్ల మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, దీనికి సంబంధించిన 7 యూనిట్లకు నోటీసులు పంపారు. గత 20 రోజుల్లో ముంబై, కోల్‌కతా, చెన్నై అధికార పరిధిలోని దిగుమతిదారులకు ఈ నోటీసులు పంపబడ్డాయి. ఇతర ఇంపోర్టర్లకు కూడా నోటీసులు పంపే ప్రక్రియను ఏజెన్సీలు ప్రారంభించాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా పొందే సంస్థలను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్



సాంకేతికతను అధికారులు వినియోగిస్తున్నందున ఈ వ్యవహారం బయటకు వచ్చింది. అయితే డేటా స్వతంత్రంగా ధృవీకరించబడిన, ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా తనిఖీ చేయబడిన సందర్భాల్లో మాత్రమే నోటీసులు పంపబడ్డాయని అధికారి తెలిపారు. దిగుమతిదారులు, ఎగుమతిదారుల గురించి కొత్త సమాచారాన్ని సంగ్రహించడానికి పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్‌ని మరింత బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం ఇప్పుడు పరిశీ లిస్తోంది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లను గుర్తించడానికి ప్రభుత్వం మే 16 నుంచి రెండు నెలల పాటు ఇంటెన్సివ్ ప్రచారాన్ని ప్రారంభించబోతోంది.


# ఈ యేడాదిలో టాప్ 5 ఐపిఒలు..

**ముంబై, మే 13:** మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత రిస్క్ ఎక్కువగా ఉన్న అధికరిటర్న్లు వస్తుండడంతో, ఈక్విటీస్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఐపిఒలు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే ఇందుకు నిదర్శనం. 2023లో ఐపిఒకి రానున్న టాప్ 5 కంపెనీలు ఇవే. ఈ యేడాది మార్కెట్లోకి రానున్న ఐపిఒల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది టాటా టెక్నాలజీస్. ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సర్వీసెస్‌ను ఈ సంస్థ అందిస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 19యేళ్ల తర్వాత వస్తున్న ఐపిఒ ఇది కావడం విశేషం. దీనికి సంబంధించి సైజ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాపులర్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం మొబిక్విక్ ఈ యేడాది మార్కెట్లో అరంగేట్రం చేయనుంది. మొబైల్ రీఛార్జ్ దగ్గర నుంచి బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. 1,900 కోట్ల ఇష్యూ సైజ్‌తో రానుంది. సేకరించిన నిధులను కంపెనీ అభివృద్ధితో పాటు ప్రొడక్ట్ ఆఫర్‌లను విస్తరించడం సహా మార్కెట్ వాటాను పెంచుకోవడానికి వినియోగించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ నుంచి ఈ యేడాది ఐపిఒ విడుదల కానుంది. పోర్ట్ ల్యాండ్ పోజోలానా సిమెంట్ (పిపిసి), ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంట్ (పిఎస్‌పి) సహా పలు సిమెంట్ ప్రొడక్టులను ఈ కంపెనీ తయారు చేస్తోంది. రూ.1,550 కోట్లు సమీకరించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న ఫిన్‌కేర్ బ్యాంకు కూడా ఐపిఒకు సిద్ధమైంది. సేవింగ్ అకౌంట్స్, లోన్‌లు, మైక్రో ఫైనాన్స్ సర్వీసులు సహా పలు రకాల బ్యాంకింగ్ ప్రొడక్టులు, సర్వీసులు అందిస్తోంది. 625 కోట్ల నిధులు సమీకరించే యోచనలో సంస్థ ఉంది. న్యూట్రిషన్ ఇండస్ట్రీలో హెక్సాగాన్ న్యూట్రిషన్ అగ్రగామిగా ఎదిగింది. 600 కోట్లు సేకరించడమే లక్ష్యంగా ఐపిఒతో ముందుకు రానుంది. 2021 డిసెంబరులోనే ఇందుకోసం సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి డ్రాఫ్ట్‌ను ఫైల్ చేసింది.




# గోఫస్ట్ విమాన లీజుదారుల ఆందోళన..

**న్యూఢిల్లీ, మే 13:** గోఫస్ట్ విమాన సంస్థకు అనుకూలంగా ఎన్సీఎల్టీ తీర్పు ప్రకటించినప్పటికీ కష్టాలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడలేదు. ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వివాదాన్ని తీసుకెళ్లారు. దివాలా తీసిన విమాన సంస్థకు చెందిన విమాన అద్దెదారులు ఎస్‌ఎంబిసి ఏవియేషన్ కేపిటల్, ఎస్‌ఎఫ్‌వి ఎయిర్ క్రాఫ్ట్ హోల్డింగ్స్, జివై ఏవియేషన్ వంటి ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు తమ వాదనను వినిపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ లీజర్ ఎస్‌ఎంబిసి 26 ఫంక్షనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తు తేదీల కోసం బుకింగ్‌లను తీసుకున్నప్పటికీ, గో ఫస్ట్ స్వచ్ఛంద దివాలా దాఖలు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించింది. గోఫస్ట్ నుంచి తమకు రూ.700-800కోట్ల వరకు చెల్లించని బకాయిలు ఉన్నాయని ఎస్‌ఎంబిసి ఏవియేషన్ పేర్కొంది. లా ట్రిబ్యునల్ తమ పక్షాన వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించలేదని, మొత్తం పరిస్థితిని నిర్ధారించకుండానే దివాలా కోసం గోఫస్ట్ అభ్యర్థనను అంగీకరిం చిందని వెల్లడించింది. మారటోరియం కంటే ముందే తాము లీజులను రద్దు చేశామని, కానీ ట్రిబ్యునల్ ఆదేశం కారణంగా తాము విమానాలను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని విమాన అద్దెదారు వాదించారు. కేవలం లీజుకు తీసుకున్న విమానాన్ని నిర్వహించ డానికి, ఛార్జీలు చెల్లించడానికి గోఫస్ట్‌కి నెలకు 4.2 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని లీజింగ్ కంపెనీ ఎస్‌ఎంబిసి వాదించింది. ఈ క్రమంలో తమ స్వంతం కానీ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు గోఫస్ట్ ప్రయత్నిస్తోందని విమాన అద్దెదారులు వాదించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాత్కాలిక నిషేధం కారణంగా విమానాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేమని లీజర్‌లకు చెప్పినట్లు వాదించింది.




# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మే 13:** దేశీయంగా బంగారం ధరలు కాస్త తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. శని వారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగా రం ధర రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, అనంతపురంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650 గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,850గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,850గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునల్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,150గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ. 62,350గాఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.